మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 27.08.2026 | సంపుటి : 01 | సంచిక : 238 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 27.08.2026 | Volume : 01 | Issue :238 | Pages : 12 | Cost : 2/- |

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

### పెట్టుబడులను ఆకర్షించేలా
## ఇన్వెస్ట్ తెలంగాణ
**నిపుణులతో కమిటీల ఏర్పాటు**
**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**


2లో

## కెఎన్ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ
### - మంత్రి వాకిటి శ్రీహరికి సీఎం అభినందనలు



**హైదరాబాద్,ఆగస్టు 26 :** యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ప్రపంచంలోనే అత్యున్నత పని తీరు కలిగిన క్రీడలకు ప్రముఖ సంస్థల్లో ఒకటైన కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ (కెఎన్ఎస్ యూ) తో ఎంఓయూ కుదుర్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గతంలో తన దక్షిణ కొరియా పర్యటనలో కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అధ్యక్షులు మూన్ వోన్-జే తో సహా ఉన్నత ప్రతినిధి బృందాన్ని కలిశానని గుర్తు చేశారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, కెఎన్ ఎస్ యూమధ్య భాగస్వామ్యం కోసం తాము వివరంగా చర్చించినట్టు తెలిపారు. ఈ భాగస్వామ్యం ఇప్పుడు కేవలం ఒక ఎంఓయూ కంటే ఎక్కువ. ఇది తెలంగాణ క్రీడా ప్రతిభకు, అథ్లెట్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్,

మిగతా2లో...


2లో

## నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- వరదల్లో వందలాది మంది గల్లంతు
- అందులో 105 మంది భారతీయులున్నట్లు అంచనా
- టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది
- బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం

## ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు
**- భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ**
**- మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు**
**- సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి**



**హైదరాబాద్,ఆగస్టు 26 :** కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నా యి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల మిగతా2లో...

## ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్టు 26 :** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం నుంచి మిగతా2లో...

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు**
**ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణంమృతులంతా ఏపికి చెందిన వారిగా గుర్తింపు - ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్**
**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...**


2లో


2లో

## వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు
**- సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర**
**- అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జన్నార్**

## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

- కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి
- గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, ఆగస్టు 26 :** నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు

మిగతా2లో...




## అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం
**చెట్టును ఢీకొన్న కారు....ముగ్గురు దుర్మరణం**
**నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం**

**నిజామాబాద్, ఆగస్టు 26 :** అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు కుటుంబసభ్యులకు

## 22ఎను వెంటనే తొలగించాలి
**లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం**
**భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ**
**రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ**
**బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు**


2లో

గురువారం ,
ఆగస్టు 27, 2026

మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ



# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

**ఖాట్మండు ఆగస్టు 26 :** నేపాల్‌లో మెరుపు వరదలు భీభత్సం సృష్టించడంతో భారీగా ఆస్తి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటనలో కనీసం 95 మంది మృతి చెందినట్టు నిర్ధారణ కాగా, 400 మందికి పైగా గల్లంతయ్యారు. వీరిలో కనీసం 133 మంది భారతీయులున్నారు. అనేక భవనాలు, వాహనాలు, ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. బురదలో ఇంకా అనేక మంది కూరుకుపోయినట్టు అంచనా వేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, భూకంపం, ఆపై కొండచరియలు విరిగిపడటంతోనే భోటెకోశీ నది ప్రళయానికి కారణమని నేపాల్ విదేశాంగ శాఖ శిశిర్ ఖనాల్ వెల్లడించింది. ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో భూకంపం వచ్చిందని, దాంతో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయని చెప్పారు. నదీ ప్రవాహానికి కొండచరియలు అడ్డుపడటం ఆకస్మిక వరదలకు కారణమైనట్టు తెలుస్తోందని చెప్పారు. అధికారుల సమాచారం ప్రకారం, బుధవారం ఉదయం 9 గంటల సమయంలో టిబెట్ వైపు నుంచి వచ్చిన ఉద్ధృతి భోటేకోశి నదిలోకి చేరింది. దీంతో టిమురే, స్యాబ్రు బేస్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. గ్యిరాంగ్ సరిహద్దు క్రాసింగ్ సమీపంలోని టిబెట్ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా, మరికొందరు గల్లయంతయ్యారని చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్హువా వార్త సంస్థ తెలిపింది. నేపాల్–టిబెట్ సరిహద్దుకు చైనా వైపు ఏర్పాటు చేసిన భద్రతా కమెరాల్లో భారీగా రాళ్లు, నీటితో కూడిన వరద ప్రవాహం ఈ ప్రాంతాన్ని ముంచెత్తడానికి కొన్ని క్షణాల ముందు ప్రజలు పరుగులు తీస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. అనంతరం ఆ వరద భవానాలు, వాహనాలను ధ్వంసం చేసిన పలువురు ప్రాణాలను బలిగొంది. కొండ చరియలు విరిగిపడడానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియనప్పటికీ.. జర్మన్ రీసెర్ట్ సెంటర్ ఫర్ జియోసైన్స్ (జీఎఫ్‌జడ్) ఆసక్తికరమైన విషయం వెల్లడించింది. భద్రతా కెమెరాలో దృశ్యాలు కనిపించిన సమయానికి సుమారు ఏడు నిమిషాలకు ముందు 4.4 తీవ్రతో భూమి కంపించినట్టు జీఎఫ్‌జడ్ తెలిపింది. భూకంపం అనంతరం కొండచరియలు విరిగిపడటం, టిబెట్ నుంచి వచ్చిన ఉద్ధృతి భోటెకోశి నదిలోకి చేరడంతో నేపాల్‌లో భారీ విలయం సంభవించిందని చెబుతున్నారు. మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందనే ఆరోపణలు నేపాల్‌లో వినిపిస్తున్నాయి.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ వ్యాఖ్యలు చేసింది. ఎ–లాన్–బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను‘ అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. ’మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?’ అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ ,
జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

**హైదరాబాద్,ఆగస్టు 26 :** కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22–ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమిషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22–ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22–ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22–ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది.

కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూ ర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరా బాద్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసిపోయిందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

**హైదరాబాద్,ఆగస్టు 26 :** హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల ని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొ దట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా ’సోషల్ ఇంజినీరింగ్’ నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని కెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్‌లో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి‘ అని సీపీ సూచించారు.

# అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**సూర్యాపేట,ఆగస్టు 26 :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వార కుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాల య్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

# పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ

**హైదరాబాద్,ఆగస్టు 26 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026–ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌ను పెట్టుబడులను ఆకర్షించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. హైదరాబా ద్‌లోని మహా త్మా జోతిబా పూలే ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల, ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని భట్టి సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగా హన ఒప్పం దాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగిం చాలన్నారు. డిసెంబర్‌లో జరిగే సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్‌షో లు నిర్వహి ంచి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహిం చాలనీ, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను సయమపాలన ప్రకారం పూర్తి చేయాలని భట్టి స్పష్టం చేశారు.

# కెఎన్ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

(మొదటి పేజీ తరువాయి)

హై–పెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ లో ప్రపంచ ఉత్తమ విధానాలకు మధ్య ఒక వారధి అని ఆయన పేర్కొన్నారు.కెఎన్ఎస్ యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో 16 పతకాలను అందించారు. అలాంటి శ్రేష్టమైన సంస్కృతిని తెలంగాణకు తీసుకురావాలని తాము కోరుకున్నట్టు ఆయన తెలిపారు. అలాంటి కార్యక్రమాన్ని ముందుకు నడిపించి, మన యువ అథ్లెట్లు ప్రపంచ క్రీడా శ్రేష్టత నుంచి నేర్చుకునేందుకు కొత్త మార్గాలను తెరిచిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులకు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి అభినందనలు తెలిపారు. దీంతో మన గ్రామాలు, పట్టణాల నుండి ఒలింపిక్ పోడియం వరకు తెలంగాణ ఈ ప్రయాణానికి సిద్ధమవుతోందని చెప్పారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న తరుణంలో, తెలంగాణ సిద్ధంగా ఉండాలని నిశ్చయించుకుందని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలో, రెండు వారాల క్రితం పార్లమెంట్ సభ్యులతో కలిసి తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశానని మంత్రి పొంగులేటి తెలిపారు.

అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఆశ పెట్టుకుని పేద ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు చివరి బిల్లు కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

మార్చి 31వ తేదీ వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం జమ అవుతాయని ఆయన తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా నిధులు చెల్లిస్తామన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## బోగస్ కార్డులను అరికట్టడానికి. ( డిజిటల్ క్యూఆర్ కోడ్ ), స్మార్ట్ కార్డుల పంపిణీ

● కాంగ్రెస్ యూత్ మండల నాయకులు మాసం జనార్ధన్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 ఆగస్ట్ 2026** "ఇది వృధా ఖర్చు కాదు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి తెచ్చిన ఆధునిక విప్లవం. పాత కాలపు చిరిగిన కార్డుల స్థానంలో డిజిటల్, క్యూఆర్ కోడ్ (ఢ= జశీఎవ) కలిగిన స్మార్ట్ కార్డులు ఇవ్వడం ద్వారా బోగస్ రేషన్ బియ్యం అక్రమ రవాణాను పూర్తిగా అరికడుతున్నాం." "గతంలో జరిగిన అక్రమాలను అరికట్టి, అసలైన పేదలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశం. పారదర్శకత కోసం డిజిటలైజేషన్ చేస్తే ప్రతిపక్షానికి ఎందుకు అంత భయం?" రేషన్ కార్డుల్లో వివరాల నమోదులో ఏదైనా చిన్న చిన్న సాంకేతిక లోపాలు ఉంటే, వాటిని సరిచేయడానికి ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేక క్యాంపులు/మీసేవ ద్వారా నిరంతరం అవకాశమిస్తోంది." "ప్రభుత్వం ప్రతీ రూపాయికి లెక్కతోనే టెండర్ల ప్రక్రియను, నిధుల వినియోగాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తోంది. కేవలం రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయి.""కొనరావుపేటలో ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే. మా ప్రభుత్వం ప్రజల సొమ్మును ప్రజా సంక్షేమం కోసమే ఉపయోగిస్తోంది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి పారదర్శకంగా నిత్యావసరాలు అందించాలనేది మా సంకల్పం. గతంలో జరిగిన రేషన్ బియ్యం దారిమల్లింపులు, బోగస్ కార్డుల అక్రమాలకు చెక్ పెట్టడానికే ఈ ఆధునిక కార్డులను తెస్తున్నాం. సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుంటే, చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసర ఆరోపణల రాజకీయాలు చేయడం సరికాదు.

## కూకట్పల్లి ,బిఆర్ఎస్ నాయకుడు మొలుగు ఆనంద్ రావు ఓనం కేరళ పండగ శుభాకాంక్షలు...




**కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి)ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోలుగు ఆనంద్ రావు ఓనం పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ కేరళ పంటల పండుగ మీ జీవితంలో సుఖసంతోషాలు, అపారమైన ఐశ్వర్యాన్ని నింపాలని ఆశించారు. మోలుగు ఆనంద్ రావు మాట్లాడుతూ, ఈ ఓనం పర్వదినం మీ ఇంట సరికొత్త వెలుగులు నింపాలి అని కోరుకున్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు హ్యాపీ ఓనం మరియు మహాబలి చక్రవర్తి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. ఈ పండుగ మీ జీవితాన్ని పూల రంగవల్లికలలా రంగురంగులుగా మార్చాలని కోరుతూ శాంతి, సంతోషం, ఐక్యతతో కూడిన ఓనం శుభాకాంక్షలు తెలిపారు.

## మదర్ థెరిసా జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు.




**కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి) ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** స్కోప్జే: మదర్ థెరిసా జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. మదర్ థెరిసా నిరుపేదలు, అనాథలు, రోగుల సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగు ఆనంద్ రావు మదర్ థెరిసా సేవలను గుర్తుచేశారు. మదర్ థెరిసా 1910 ఆగస్టు 26న స్కోప్జే (ప్రస్తుత ఉత్తర మాసిడోనియా రాజధాని) లో జన్మించారు.

## మొలుగు ఆనంద్ రావు నేతృత్వంలో తోటలా ఊరేగింపు కార్యక్రమం..



**కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి) ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** కూకట్పల్లి: బిఆర్ఎస్ పార్టీ సభ్యులతో పాటు మొలుగు ఆనంద్ రావు తోటలా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల మధ్య సాంఘిక ఉత్సాహాన్ని పెంచడంలో విజయవంతమైంది.కూకట్పల్లి పాత గ్రామంలోని కుమారి సంగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర వహించారు. గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొనడంతో ఉత్సవ వాతావరణం నెలకొంది.

## నాలాలో గల్లంతైన బాలయ్య ఆచూకీ కోసం చర్యలు వేగవంతం చేయాలి

● పేదలకు ఒక న్యా యం.. ధనవంతులకు మరో న్యాయమా? : వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



**చందానగర్: (ప్రజావాణి) అగస్టు 26:** హాఫీజ్‌పేట్: జూలై 28న వర్షాల సమయంలో ప్రేమ్‌నగర్‌కు చెందిన 60 ఏళ్ల బాలయ్య నాలాలో పడి గల్లంతయ్యారని, ఇప్పటి వరకు ఆచూకీ లభించక పోవడం బాధాకరమని శేరిలింగంపల్లి టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు.బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన వాసిలి, గాలింపు చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు, ధనవంతులకు వేర్వేరు న్యాయాలు ఉండకూడదన్నారు.బాలయ్య పిల్లలకు మున్సిపల్ ఉద్యోగాలు, పద్మకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, రూ.50 లక్షల పరిహారం అందించాలని కోరారు. తనవంతు సహాయంగా పద్మకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు.గతం లో2019 ఆగస్టులో చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ రోడ్డులో శ్రీకాంత్‌రెడ్డి అనే 35 ఏళ్ల వ్యక్తి పీజేఆర్ ఎన్‌క్లేవ్ నాలాలో పడి మృతి చెందిన ఘటనను కూడా వాసిలి గుర్తు చేశారు. ఆ సమయంలో తన సొంత నిధుల నుంచి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని శ్రీకాంత్‌రెడ్డి కుటుంబానికి అందించినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరగలేదని అన్నారు.నాలాల చుట్టూ శాశ్వత రక్షణ కంచెలు ఏర్పాటు చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వాసిలి కోరారు.

# కోడెల సంరక్షణలో నిర్లక్ష్యానికి తావులేదు

● గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ గారు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 ఆగస్ట్ 2026** వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు స్పష్టం చేశారు.ఇటీవల గోశాలలో ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని, మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయడంతో పాటు చిన్న, పెద్ద కోడెలను వేర్వేరుగా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పరిశుభ్రత, పశుగ్రాసం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడలో ఆధునిక సౌకర్యాలతో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం సేకరించి, క్యాబినెట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి నూతన గోశాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు..భక్తుల విశ్వాసం, మనోభావాలను గౌరవిస్తూ రాజన్నకు సమర్పించే ప్రతి కోడెను బాధ్యతగా సంరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం KPHB డివిజన్ ఎన్.ఆర్.ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో22ఏ భూముల సమస్యపై...




**కూకట్పల్లి : (ప్రజావాణి )ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ మంత్రివర్యులు హరీశ్‌రావు , లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు.ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. భూసమస్యపై ప్రజల తరఫున ఉధృతమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూదందాకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ.. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ప్రజల కోసం కూకట్పల్లి ఎమ్మెల్యే తాను ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, పార్కులు, రహదారులు, ప్రజా రవాణా వంటి అనేక సదుపాయాలు కల్పించామని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ఉన్న భూములను నమ్ముకోవడంపైనే దృష్టి సారిస్తోందని విమర్శించారు.22ఏ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలని అంతే కానీ ప్రజలకు గుది బండగా మారకూడదు అని అన్నారు.అన్ని ఆధారాలతో ఉన్న ఈ భూములను ఎలా 22ఏ లో చేర్చుతారు.ఇదీ నిజంగా ప్రజలను ఇబ్బంది పెట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా అధికారులు కూడా ఇవన్నీ చూసి చూడనట్లు ఉండటం దారుణమైన విషయం అని ప్రభుత్వం ఈ నిర్ణయం మార్చుకునే వరకు ప్రజల పక్షాన పోరాడతా ము అని అన్నారు.

# మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా

● హందాని MPDO, అడవిదేవులపల్లి
● సమాన హక్కులు, పరస్పర గౌరవం, సమాన భాగస్వామ్యంతో సమాజ అభివృద్ధికి కలిసి ముందుకు సాగుదాం




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 26** అడవిదేవులపల్లి మండలం స్త్రీ--పురుష సమానత్వం అనేది ఒకరి ఆధిపత్యాన్ని మరొకరిపై పెంచడం కాదని, పరస్పర గౌరవం, సమాన క్కులు, సమాన అవకాశాలు మరియు సమాన భాగస్వామ్యంతో సమాజ అభివృద్ధికి కలిసి కృషి చేయడమే నిజమైన సమానత్వమని అడవిదేవులపల్లి మండల MPDO, హందాని పేర్కొన్నారు.మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ఆయన మండల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, న్యాయ, పోలీసు, వ్యవసాయ, వ్యాపార, విజ్ఞాన--సాంకేతిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.సమానత్వం అంటే ఒకరి హక్కులను తగ్గించి మరొకరికి అధికారం ఇవ్వడం కాదు; స్త్రీ, పురుషులు ఇద్దరికీ సమాన గౌరవం, సమాన అవకాశాలు, స్వేచ్ఛ మరియు నిర్ణయాల్లో భాగస్వామ్యం కల్పించడమే నిజమైన సమానత్వమని పేర్కొన్నారు.నేటి పరిస్థితుల్లో మహిళల విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, స్వతంత్ర నిర్ణయ సామర్థ్యం మరియు సామాజిక భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో, ఈ మార్పును ఆధిపత్యంగా కాకుండా సమాజ ప్రగతికి, కుటుంబ సంక్షేమానికి మరియు దేశాభివృద్ధికి అవసరమైన సానుకూల పరిణామంగా చూడాలనిసూచించారు."సమానత్వం అంటే మహిళల ఆధిపత్యం కాదు... పురుషుల ఆధిపత్యం కూడా కాదు. స్త్రీ, పురుషులు ఎవరూ ఎవరికీ తక్కువ కాదు, ఎక్కువ కాదు అనే భావనతో పరస్పర గౌరవంతో, సమాన అవకాశాలతో కలిసి ముందుకు సాగడమే నిజమైన సమానత్వం."మహిళల అభివృద్ధి కుటుంబ అభివృద్ధికి పునాది అని, అదే సమయంలో పురుషులు మరియు మహిళలు పరస్పర సహకారంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. కుటుంబంలోనూ, కార్యాలయంలోనూ, సమాజంలోనూ పరస్పర గౌరవం, బాధ్యత, సహకారం మరియు సమాన భాగస్వామ్యం పెంపొందినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు."ఎక్కడైతే స్త్రీ--పురుష సమానత్వం ఆచరణలో ఉంటుందో, అక్కడి నుంచే నిజమైన అభివృద్ధి ప్రారంభమవుతుంది" అని పేర్కొంటూ, మహిళలకు గౌరవం, భద్రత మరియు సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిళను గౌరవిద్దాం...పురుషుడిని గౌరవిద్దాం... సమాన హక్కులు, పరస్పర గౌరవం, సమాన భాగస్వామ్యంతో సమాజ అభివృద్ధికి కలిసి ముందుకు సాగుదాం...మహిళా సమానత్వ దినోత్సవ శుభాకాంక్షలు.శ్రీ హందాని MPDO,, అడవిదేవులపల్లి మండలం నల్గొండ జిల్లా.

# వీర బైరాన్ పల్లిలో రజాకార్ల నరమేధానికి నేటికి 78 ఏళ్ళు

■ సజీవ సాక్షిగా నిలిచిన బైరాన్ పల్లి బురుజు
■ వీరులను కన్న పల్లె వీర బైరాన్ పల్లె
■ మరో జలియన్ వాలాబాగ్
■ వీర బైరాన్ పల్లి
■ ఇక్కడి నరమేధానికి నేటితో 78ఏళ్లు
■ నిజాం రజాకార్లకు ఎదురు నిలిచిన గ్రామరక్షక దళం
■ ఒకే రోజు బైరాన్ పల్లిలో 96 కూటిగల్లో 30 మందిని పొట్టనపెట్టుకున్న రజాకార్లు
■ నేడు అమరవీరుల సంస్మరణ దినం





**మద్దూరు ఆగస్టు26,ప్రజా వాణి** 1947 ఆగస్టు 15.. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నిజాం పాలనలో ఉన్న వారికి రాలేదు. అయితే తనకు బ్రిటిష్ నుంచి విముక్తి లభించిందని, తమదిక స్వతంత్ర రాజ్యమని ఖాసీం రజ్వి ప్రకటించుకున్నాడు నిజాం, రజాకార్ల ఆగడాల నుంచి నిజాం అకృత్యాల నుంచి విముక్తి దొరికేదెన్నడని ఆలోచనలో పడ్డారు దూళ్మిట్ట మండలం వీర బైరాన్ పల్లి వాసులు.ఇమ్మడి రాజిరెడ్డి నేతృత్వంలో గ్రామ రాక్షక దలాన్నీ ఏర్పాటు చేసి పెద్దయుద్ధమే చేశారు. రజాకార్ల పాశవికదాడులను ఎదిరించి 13 నెలల పాటు పోరాడారు. జలియన్ వాలాబాగ్ తరహాలో రజాకార్లు జరిపిన కాల్పులకు ఎందరో అమరులయ్యారు. ఆ సంఘటన జరిగి నేటితో 78 ఏళ్లు నిండాయి. నేడు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా బైరాన్ పల్లివాసుల విరోచిత పోరాటాన్ని మరోసారి గుర్తు చేసుకుందాం

**బైరాన్ పల్లిపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం**

బైరాన్ పల్లి నెత్తుటి చరిత్రను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా అందించాలని అప్పట్లో సర్కారు భావించింది.బైరాన్పల్లిని పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయాలని అప్పట్లో రాష్ట్ర పర్యాటకశాఖ రూ.1.10 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసి చేతులు దులుపుకుంది. ఆచరణలో మాత్రం కన బడడం లేదు.బైరాన్ పల్లి



చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి చరిత్రను ప్రపంచానికి చాటాలని, పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని బైరాన్పల్లి వాసులు కోరుతున్నారు.

**బైరాన్ పల్లి బురుజు వద్ద నిజాం రజాకార్లకు ఎదురొడ్డిన వీరులు**

1948 ఆగస్టు 27 న నిజాం పోలీసులు పది ట్రక్కులలో ఆయుధలతో భైరన్ పల్లి గ్రామంలోకి చొబడ్డారు. శత్రువులను గమనించిన దళ కామాండర్ రాంరెడ్డి, ఇమ్మడి రాజిరెడ్డి రజాకార్లు గ్రామాన్ని చుట్టుముట్టారంటూ ప్రజలంతా తగిన రక్షణలో ఉండాలని కోరుతూ బురుజుపై నున్న నగారా మోగించారు. చిన్నా పెద్దా మొదలుకుని బురుజువద్ద గల గడీలోకి పరుగులు తీశారు. యువకులు నాలుగువైపులా కాపుకాసి శత్రువులు గ్రామంలోకి రాకుండా చూడాలని హెచ్చరికలు జారీ చేశాడు.బురు జుపై నుంచి కాల్పులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆనాటి రజాకార్ల దాడిలో నిజాం సైన్యంతో పోరాడిన బైరాన్ పల్లి గ్రామానికి చెందిన తాటి పాముల లింగవ్వ(88) వృద్ధురాలు మీడియాతో మాట్లాడుతూ ఆనాటి పోరాటం గుర్తు చేసుకుంటేనే కళ్ళ నుండి నీళ్ళు కారుతున్నాయని రోదిస్తూ తెలిపింది. అప్పుడు నా వయస్సు 16 ఏళ్ళు నేను పోరాటంలో తల పడే వారికి ఒడిసల రాళ్ళు, బరేసెలు అందించేదాన్ని అని తెలిపింది.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి....!

● అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. జూన్, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరును సమీక్షించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రాధాన్యతా రంగాలు ఎంఎస్ఎంఈ, గృహనిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్పీఏ తగ్గించే దిశగా బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, మెప్మా పీడీ నళిని, డీపీఎం అంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ వెన్న శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం సుజిత్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ కార్యక్రమం




**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 26 (ప్రజావాణి న్యూస్)** ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో మదర్ గుడ్ ఐ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ హైదరాబాద్ వనస్థలిపురం గ్లింట్ ఐ కేర్ హాస్పి టల్ వారి ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ ఉపసర్పంచ్ గ్రామ పంచాయతీ వార్డుసభ్యులు మరియు గ్రామకార్యదర్శి హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు సందర్భంగా గ్రామసర్పంచ్ కొండల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసిన మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ గారికి గ్లింట్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కోసం అర్హులైన వారిని గుర్తించడం జరిగింది. మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు కంటి సమస్యలు చాలావరకు పోషకాహార లోపంతో వస్తుండేది ఇప్పుడున్న సమయంలో చాలా వర కు ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్ ఎక్కువగా యూజ్ చేయడం వలన ఆమొబైల్ రేడియేషన్తో కంటి సమస్యలు గురికావాల్సి వస్తుంది అని అన్నారు. వీలైనంతవరకు మొబైల్ ఫోన్ లాప్టాప్ టీవీలు చూద్దాం ఇలాంటి వన్నీ తగ్గించుకొని ఆకుకూరలు ఆహారపదార్థాలు తీసుకున్నట్ల యితే మన కంటి సమస్యలకు గురి కాకుండా ఉండగలుగుతామని అన్నారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు చేసి కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలు మరియు కంటి చూపు లేని వారికి కంటి ఆపరేషన్లకు రేఫర్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ అడ్మిషన్ సుధాకర్ గ్లింట్ ఐ కేర్ హాస్పిటల్ యజమాన్యం అర్జున్ నవీన్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# RTC బస్టాండ్ లో ఏర్పాటుచేసిన తాగునీటి వాటర్ ట్యాంకు పూర్తిగా అపరిశుభ్రంగా ఉంది

● దీనిపై చెర్యలు చేసుకువాలి
● అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ( ఏ ఐ ఫ్ డి ఎస్) నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 26**మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన తాగునీటి వాటర్ ట్యాంకు పూర్తిగా అపరిశుభ్రంగా ఉంది. వాటర్ ట్యాంక్ పై భాగం ఖాళీగా ఉండటంతో అందులో క్రిమికీటకాలు.. పురుగులు ఏవేవి పడుతున్నాయో అనే పర్యవేక్షణ లేదు. ఆ వాటర్ ట్యాంక్ నుంచే పైపుల ద్వారా ఫ్రిడ్జ్ లోకి వాటర్ చేరుతుంది. అట్టి నీరును ప్రయాణికులు తాగుతున్నారు. మిర్యాలగూడ పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం పూర్తి స్థాయిలో అపరిశుభ్రంగా అద్వాన స్థితిలో ఉంటుంది. మరుగుదొడ్లు కూడ క్లీన్ చేసే పరిస్థితి లేదు. మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ పై ఉన్నతాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా.. పరిశుభ్రమైన తాగునీరు అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఫ్ డి ఎస్ )తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ప్రయాణికులు ఆరోగ్య పరిరక్షణ కోసం ఆందోళనలు చేస్తామని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ( ఏ ఐ ఫ్ డి ఎస్) నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించి మాట్లాడారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాలు మరియు అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేసిన

● మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్.





**హుజూర్నగర్ ఆగస్టు 26 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం లోని చెన్నైపాలెం, మరియు కిండితండా నూతన గ్రామ పంచాయతి భవనాలు మరియు అంగన్వాడి భవనాలకు గ్రామ సర్పంచుల అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొన్న మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్. గ్రామపంచాయతీ నూతన భవనాలకు మరియు అంగన్వాడి భవనములకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహాకారంతో మండలంలో ఉన్న అన్ని గిరిజన తండాల గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కింది తండా గ్రామ సర్పంచ్ మాలోతు జ్యోతి శ్రీను నాయక్, చెన్నాయపాలెం గ్రామ సర్పంచ్ భూక్య రవీందర్ నాయక్, ఉప సర్పంచ్లు భూక్య నాగు నాయక్, బానోతు రాంబాయి నాగు నాయక్, హుజూర్నగర్ నియోజకవర్గ సేవాలాల్ కన్వీనర్ బానోతు తులసి రామ్ నాయక్, జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మాలోతు నాగు నాయక్, సిరి హాస్పిటల్ ఎండీ బానోతు నాగు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు మేఘ నాయక్, గ్రామ నాయకులు మాలోతు బాలు నాయక్, మాలోతు నాగేశ్వరావు, మాలోతు భజ్జు నాయక్, వార్డు మెంబెర్స్ మాలోతు వీరన్న నాయక్, సైదా నాయక్, నాగార్జున, గోవర్ధన్ నాయక్, హనుమాన్ సింగ్, మేఘ, మహేష్, బాబూ, నాగేశ్వరావు, రవీందర్, సక్రు, గ్రామ పంచాయతి సిబ్బంది, గ్రామంలో ఉన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీ సంఘం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**మన ప్రజావాణి పలమనేరు, ఆగస్టు 26**ఏఐకేయంయస్ ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నూతన కమిటీని బుధవారం పలమనేరులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలిటెక్నిక్ రోడ్డు పక్కన రిటైర్డ్ టీచర్ తాతయ్య నివాస ఆవరణలో ఉమాపతి నాయుడు, వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాటూరి వెంకటరత్నం, జిల్లా ఇన్‌చార్జి కొత్తపల్లి సుబ్రమణ్యం హాజరయ్యారు.నూతన కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజ కల్లూరు, అధ్యక్షుడిగా ఉమాపతి నాయుడు (మొసలిమడుగు), ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణారెడ్డి (కల్లూరు), ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి (నాగిరెడ్డిపల్లి), సహాయ కార్యదర్శిగా రవీంద్రారెడ్డి (బెల్లమడుగు), కోశాధికారిగా జీఎం వాసు (జిల్లిపేట), సహాయ కార్యదర్శిగా వాసుదేవరెడ్డి (మేకల నాగిరెడ్డిపల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం రాష్ట్ర నాయకుడు పాటూరి వెంకటరత్నం మాట్లాడుతూ జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రైతు కూలీ సంఘం కమిటీలను ఏర్పాటు చేసి రైతుల సమస్యలను గుర్తించి పోరాటాలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా పాడి పరిశ్రమతో పాటు టమాటా, మామిడి పంటలపై రైతులు ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు చిత్తూరు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వీఆర్ జ్యోతి, రత్నమ్మతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 40 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 26, ప్రజావాణి:** ఖానాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అమ్మకుంటి శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం ఏర్పడుతుందని, ఖానాపూర్‌ను హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# నీరుకుల్లా మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**ఆత్మకూరు:ప్రజావాణి ఆగస్టు 26'**నీరుకుల్లా: గ్రామానికి చెందిన మానగాని రాజు ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నీరుకుల్లా మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.మృతుడి కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ డైరెక్టర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్, మూడో వార్డు సభ్యుడు మానగాని రాకేష్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్, బీఎల్ఓ 92వ బూత్ దురుశెట్టి శ్రావణ్ కుమార్, యూత్ నాయకులు ఉడుత మాధవ్, మానగాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిలిపిచెడ్ మండలం సోమక్కపేట PACS లో రైతుల 3 గంటల నిరీక్షణ



**చిలిపిచెడ్.ఆగస్టు 26 ప్రజావాణి** చిలిపిచెడ్ మండలం సోమక్కపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాజూ) లో బుధవారం ఉదయం రైతులు ఇబ్బందులు పడ్డారు.యూరియా బస్తాల కోసం ఉదయం 8:30 గంటలకే వచ్చిన రైతులను సుమారు 3 గంటల పాటు వేచి ఉండేలా చేశారు. సహకార సంఘం సిబ్బంది మధ్య సఖ్యత లేకపోవడంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, యూరియా అమ్మకాన్ని నిలిపివేసి కూర్చున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు యూరియా బ్యాగులు క్యాన్సిల్ అవుతాయని రైతులందరూ కలిసి సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఈవో దత్తాత్రి స్పందించి సిబ్బందికి సర్దిచెప్పడంతో ఉదయం 11:30 గంటల నుండి రైతులకు యూరియా పంపిణీ ప్రారంభించారు.

# వరంగల్ బస్టాండ్ లో దొంగల హల్ చల్





**ప్రజావాణి ఆగస్టు 26** జనగామ బస్టాండులోని రద్దీని ఆసరాగా చేసుకుని ఓ ప్రయాణికుని వద్ద 20. 600 నగదు అపహరణకు గురైంది అని వ్యక్తి వాపోయాడు లింగాల గణపురం మండలం కుందారానికి చెందిన ఆంజనేయులు జనగాం నుంచి పాలకుర్తి వెళ్లే బస్సు ఎక్కే సమయంలో ఈ ఘటన జరిగినట్లు బాధితులు తెలిపాడు పోలీసులు బస్సులోని ప్రయాణికులను తనిఖీ చేయడంతో పాటు బస్టాండ్ లోని సిసి ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు

# కానిపర్తి గ్రామ వరి పొలంలో కొండచిలువ పట్టుకున్న అధికారులు





**ప్రజావాణి ఆగస్టు 26** కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామ శివారులో పల్లె కరుణాకర్ రెడ్డి అనే రైతు వరి పొలంలో సంచరిస్తున్న ఐదు అడుగుల పొడవైన కొండచిలువను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు జూపార్క్ అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బందితో కలిసి కొండచిలువను సురక్షితంగా పట్టుకొని జూపార్కుకు తరలించినట్లు అటవీ శాఖ తెలిపాడు బీట్ అధికారి అశోక్ తెలిపారు వన్యప్రాణులు ఎక్కడైనా కనిపిస్తే వాటికి హాని చేయకుండా అధికారులకు సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు కోరారు

# ఎంఆర్‌పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**మొయినాబాద్, ఆగస్టు 26, 2026:** మొయినాబాద్‌మండలంలోని ఎత్బార్‌పల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) నూతన గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షులు, ప్రస్తుత మండల ఇన్‌చార్జి కొండిగారి మహేందర్ మాదిగ, సీనియర్ నాయకులు బోడ భాస్కర్ మాదిగ, బోడ బిక్షపతి మాదిగ, మల్లని మహేష్ మాదిగల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా మల్లని అరుణ్ కుమార్, అధికార ప్రతినిధిగా ఎస్. వంశీ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఆర్. ఆనంద్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఇతర పదవులకు గ్రామ కమిటీ సభ్యులను ఎంపిక చేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎంఆర్‌పీఎస్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్రామంలో సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.

## అందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు : పొట్ట నరేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 26(మన సమగ్ర ప్రజావాణి):** - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ 227 డివిజన్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గఫూర్ భాయ్,గఫ్ఫార్,నిజాముద్దీన్ పలువురు మిత్రులు,శ్రేయోభిలాషులతో కలిసి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి,ప్రేమ,సోదరభావం, మానవసేవ విలువలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## ఎంజీఎం లో దారుణంగా రోగుల పరిస్థితి



**ప్రజావాణి ఆగస్టు 26** ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓ చిన్నారి ఇబ్బందులు పడుతున్న దృశ్యం కనిపించగా మరోవైపు సెలైన్ బాటిల్ను గోడకు వేలాడదీసి చికిత్స అందిస్తున్న పరిస్థితి వెలుగు చూసింది రోగులు సహాయకులకు కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తున్నారు వైద్యుల కొరత పరికరాల సమస్యలు మౌలిక వసతులు అనేక లోపాలతో పరిస్థితి దయనీయంగా దిగజారిందని పాలువురు వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## మంథనిలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 26, ప్రజావాణి:**మంథని కాలేజ్ గ్రౌండ్ లో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో,మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఐ; బి. స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, వేముల లక్ష్మి,ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.మొక్క నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మంద వర్ధన్ మాదిగకు నద్దునూరి రఘు మాదిగ శుభాకాంక్షలు




**ఆత్మకూర్ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 26** ఆత్మకూరు: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు, ఆశీస్సులతో ఎమ్మార్పీఎస్ సామాజిక మాధ్యమ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మంద వర్ధన్ మాదిగకు ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత మండల ఇన్‌చార్జి నదునూరి రఘు మాదిగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘు మాదిగ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మంద వర్ధన్ మాదిగపై ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ భావజాలాన్ని యువతకు చేరువ చేయడంతో పాటు, ఉద్యమ లక్ష్యాలను ప్రజలకు స్పష్టంగా వివరించేందుకు సామాజిక మాధ్యమాలను సమర్థవంతంగా వినియోగించాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర సామాజిక మాధ్యమ విభాగం అధ్యక్షుడిగా మంద వర్ధన్ మాదిగ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రఘు మాదిగ.. ఆయన నాయకత్వంలో సామాజిక మాధ్యమ విభాగం మరింత బలోపేతమై, ఎమ్మార్పీఎస్ ఉద్యమ భావజాలాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంద వర్ధన్ మాదిగకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి కథనానికి స్పందన.. విద్యుత్ లైన్ మార్పునకు చర్యలు


ప్రజావాణి
వంగిన విద్యుత్ స్తంభాలతో ప్రమాదం.. అధికారులు స్పందించరా?



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 26** ప్రజావాణి వార్త పత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. కట్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే 11 కేవీ విద్యుత్ లైన్ చెరువు మధ్యలో నుంచి వెళ్తున్న విషయంపై అధికారులు స్పందించి, సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు.చెరువులో నుంచి ఉన్న విద్యుత్ లైన్ను తొలగించి, నూతన మార్గంలో విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన పనులను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన అంచనా వ్యయం (ఎస్టిమేట్)ను సిద్ధం చేసి, పై అధికారులకు నివేదిక సమర్పించినట్లు అధికారులు తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చెరువులో నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ను తొలగించి, ప్రత్యామ్నాయ మార్గంలో నూతన లైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించడంపై చింతలపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజావాణి వార్త పత్రికకు, స్పందించి చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి

**● నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనంజయ నాయుడు**



**ప్రజావాణి నేరేడుచర్ల ఆగస్టు 26** ఉద్యమాలే ఊపిరిగా.... పోరాటమే ప్రాణంగా చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కొరకు మడమ తిప్పని పోరాటం చేసిన నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గారి జీవితం ఆదర్శ నీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సిపిఐ అగ్ర నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని డిండి ప్రాజెక్టు సాధన కోసం డిండి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించారని అలాగే ప్రపంచ యువజన సమాఖ్య నిర్మించి నాయకత్వం వహించారని ఆయన గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఐక్యరాజ్యసమితిలో భారతదేశం తరపున ప్రతినిధిగా పాల్గొని ప్రసంగించి, ప్రపంచ నాయకుల దృష్టిని ఆకర్షించారని, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల్లోకి వెళ్లడానికి ప్రజా సంఘాలు అత్యంత మూలాధారమని వివిధ రంగాల్లోని సమస్యలను ప్రజాసంఘాల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా విస్తృతంగా కమ్యూనిస్టు పార్టీ ని ప్రజా బాహుళ్యం లోకి తీసుకెళ్ల వచ్చనే విశ్వాసంతో పని చేశారని, విద్యార్థి యువజన మహిళ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు పారిశ్రామిక కార్మిక సంఘాల నిర్వాణం జరిపించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం దొడ్డ వెంకటయ్య పాలకూరి బాబు రెమిడాల రాజు అమరారపు పున్నయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను సహాయ కార్యదర్శి కొమరరాజు వెంకట్, ముత్యాల భాస్కర్ బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి ఎస్కే పాషా ధూళిపాళ నిఖిల్ చక్రవర్తి దోమకొండ మనోజ్, రమేష్ రామ్ సైదులు పల్లె పంగ నాగరాజు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క రాఖీ భరోసా కార్యక్రమంలో ముందస్తు రాఖీ వేడుకలు

**● సిరవేన స్వప్న**





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 26:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్‌తో పాటు మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలోని విద్యార్థులు, సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిరవేన స్వప్న మాట్లాడుతూ, "ఆడబిడ్డగా ప్రతి అన్నదమ్ముడికి అండగా ఉంటాను.. మీకు రక్షణగా నిలుస్తాను" అనే సందేశంతో 'కవితక్క రాఖీ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన లక్ష్యం ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడమేనని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వాడలో "అన్నా.. నీకు నేనున్నా" అనే ఆత్మీయత, రక్షణ భావనను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**● రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్**





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 26:** యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ, జిల్లా, మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు,పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు.గ్రామస్థాయి నుంచి పార్టీకి బలమైన కార్యకర్తల బృందాన్ని ఏర్పాటు చేసి, యువతను పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్‌లో భాగస్వామ్యం చేయాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులకు సూచించారు. సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు అరగొండ రాజ్‌కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, అజయ్, పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్, ఆకుల మనోజ్, గుర్రం అజయ్‌గౌడ్, ఉస్తెం వినయ్‌కుమార్, కొరుకంటి హరికిషన్, మ్యాదగోని నవీన్, మోటం రాజశేఖర్, మెరుగు అరుణ్‌కృష్ణ, మహమ్మద్ కాశిఫ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి పెద్దపల్లి ప్రతీక

**● జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో జ్యూస్ పంపిణీ**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 26:** జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వారికి కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జ్యూస్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంపత్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తూ సోదరభావాన్ని చాటుతున్నారని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న ఐకమత్యం, మతసామరస్యం, సోదరభావం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారుమతాల మధ్య పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, మెహరాజ్, కొలిపాక కృష్ణ, షఫీ, కుక్క అశోక్, నూనె వెంకటేష్, వేల్పుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మమతా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 26:** పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి హాజరై నూతన గృహ యజమానులకు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ఎల్లప్పుడూ నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులందరూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరేపల్లి వెంకట్రాజ్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతిరావు, వేణుగోపాలరావు, వార్డు సభ్యులు వేల్పుల సంతోష్‌రావు, శ్రీనాథ్, సంతోష్, బుర్ర సందీప్, సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిందితుడు పరారీ.. రికార్డులో తారుమారు ఆరోపణలు!

- భద్రాచలం ఎక్సైజ్ ఎస్.హెచ్.ఓ పై సస్పెన్షన్ వేటు...
- శాఖాపరమైన విచారణకు ఆదేశాలు..

**భద్రాచలం/మన ప్రజావాణి (26 ఆగస్టు 26):** నిషేధ ఌ ఎక్సైజ్ స్టేషన్‌లో చోటుచేసుకున్న తీవ్ర పరిణామాలు శాఖలో కలకలం రేపాయి. ఎండు గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి ఎక్సైజ్ అధికారుల అదుపు నుంచి తప్పించుకోవడం, కేసుకు సంబంధించిన పంచనామా సహా పలు రికార్డుల్లో అక్రమ మార్పులు, తారుమారు చేసినట్లు ఆరోపణలు రావడంతో భద్రాచలం నిషేధ ఌ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఎస్.కె రహీమున్నీసా బేగంపై సస్పెన్షన్ వేటు పడింది. సంబంధిత సిబ్బందిపై కూడా శాఖాపరమైన చర్యలకు రంగం సిద్ధమైంది.

**గంజాయి కేసులో నిందితుడు పరారీ..**

వివరాల్లోకి వెళితే.. 2026 ఆగస్టు 4న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం నిర్వహించిన తనిఖీల్లో ఎండు గంజాయి కేసు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై భద్రాచలం నిషేధ ఌ ఎక్సైజ్ స్టేషన్‌లో సిఓఆర్ నం. 241/2026గా ఆగస్టు 5న కేసు నమోదు చేశారు. కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఏ1 నిందితుడు మాధబ హంతల్ (తండ్రి: చైతన్ హంత) అదే రోజు తెల్లవారుజామున సుమారు 05:40 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ అదుపు నుంచి తప్పించుకున్నట్లు అధికారుల విచారణలో తేలినట్లు నివేదికలో పేర్కొన్నారు.

**స్టేషన్ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు..**

నిందితుడు అధికారుల అదుపు నుంచి తప్పించుకోవడం ఒక్కటే కాకుండా, కేసుకు సంబంధించిన పంచనామా, ఇతర రికార్డుల్లో మార్పులు, తారుమారులు చేసినట్లు కూడా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఈ చర్యలు న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని నివేదికలో తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తమైనట్లు సమాచారం. భద్రాచలం ఎస్.హెచ్.ఓ ఎస్.కె రహీమున్నీసా బేగం, పిఌఈసి సిహెచ్. రవి కుమార్



వ్యవహారశైలిపై తీవ్ర లోపాలు, దుష్ప్రవర్తనకు సంబంధించిన అంశాలను ఖమ్మం డిప్యూటీ కమిషనర్ (నిషేధ ఌ ఎక్సైజ్) తన సమగ్ర నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది.

**ఉన్నతాధికారుల ఆదేశాలతో కఠిన చర్యలు..**

ఈ ఘటనపై ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారు. నివేదికతో పాటు సంబంధిత కేసు రికార్డులు, ఇతర అనుబంధ పత్రాలను కూడా పంపినట్లు సమాచారం. అందులో పేర్కొన్న ఆరోపణలు, విధుల్లో నిర్లక్ష్యం, నిందితుడు అదుపు నుంచి తప్పించుకోవడం, రికార్డుల తారుమారు వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన శాఖ, సంబంధిత ఉద్యోగులను తక్షణమే సస్పెన్షన్‌లో ఉంచి, సమగ్ర శాఖాపరమైన విచారణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.



OFFICE OF THE COMMISSIONER, PROHIBITION & EXCISE, TELANGANA: HYDERABAD.

Memo No.2714/2026/CPE/A2, Dated:24.08.2026

Sub: Prohibition & Excise – Khammam Division - P&E Station Bhadrachalam - Detection of dry ganja case on 04.08.2026 by Enforcement team, Khammam - Case registered by SHO.Bhadrachalam vide COR No. 241/2026, dt: 05.08.2026 - One out of two accused persons escaped from custody of SHO.Bhadrachalam – Grave mis-conduct and serious lapses on the part of Smt.Sk. Rahimunissa Begum, SHO and Sri Ch. Ravi Kumar, P&EC, Stn.Bhadrachalam – Reg.

Ref: DC, Khammam Cr.No.276/2026/P&Ex/A2, dt.19.08.2026

**

Attention of the Deputy Commissioner of Prohibition & Excise, Warangal and District Prohibition & Excise Officer, Warangal-U (Nodal DPEO of CD-4) is invited to the subject and reference cited.

The Deputy Commissioner of Proh & Excise, Khammam through reference cited has submitted detailed report on the custodial escape of A1 Madhaba Hantal, S/o.Chaitan Hanta in COR No.241/2026 from the custody of Proh & Excise Station Bhadrachalam on 05-08-2026 at 05.40 A.M. Subsequent lapses committed by Smt.Sk.Rahimunissa Begum, SHO.Bhadrachalam in forging the panchanama & other case records and misleading the Hon'ble Court by submitting forged panchanama and related documents have also been reported.

Therefore, copy of the report of the DC, Khammam is sent herewith along with all enclosures and they are requested to place the below mentioned employees under suspension immediately and initiate exhaustive departmental proceedings duly covering all the lapses reported against them.

1. Smt.Sk. Rahimunissa Begum, P&EI, SHO.Bhadrachalam
2. Sri Ch. Ravi Kumar, Proh & Excise Constable, Stn.Bhadrachalam.

Action taken report may be submitted immediately.

Encl: (copy of reference 1st cited with Enclosures)

Sd/- C. Hari Kiran,
Commissioner, Prohibition & Excise

To
The DC, Warangal
The DPEO, Warangal-U
Copy to the DPEO, Kothagudem
Copy to the DC, Khammam.

// Attested //

Asst.Secretary

విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చేనా? ఒకవైపు గంజాయి కేసులో నిందితుడు అధికారుల అదుపు నుంచి తప్పించుకోవడం. మరోవైపు కేసు రికార్డుల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు రావడంతో భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శాఖాపరమైన విచారణ పూర్తయిన తర్వాత ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు, బాధ్యత వహించాల్సిన అధికారులు, తదుపరి చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అధికారుల నిర్లక్ష్యమా, విధి నిర్వహణలో వైఫల్యమా, లేక రికార్డుల తారుమారు వెనుక మరేదైనా కారణముందా? అన్న ప్రశ్నలకు శాఖాపరమైన విచారణే సమాధానం చెప్పాల్సి ఉంది.

# దమ్మపేట మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 26:**దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వివిధ గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.మండలంలోని జగ్గారం గ్రామంలో కూరం నాగరాజుకి దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీతో చార్జింగ్ చేసుకుని నడిచే నాలుగు చక్రాల వాహనాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీరాముల శ్రీనివాసాచారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం బాలరాజుగూడెం గ్రామంలో కుర్సం వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు.నూతన దంపతులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి పరామర్శ.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా





**నడి కూడా ప్రజావాణి ప్రజనిది ఆగస్టు 26**

పరకాల: పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఓదెల శివ తండ్రి బిక్షపతి మృతి పట్ల పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బిక్షపతి మృతి విషయం తెలుసుకున్న ఆయన బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.బిక్షపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి.. కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని సూచించారు. బిక్షపతి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో, ముఖ్యంగా ఆపద సమయంలో చల్లా ధర్మారెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక హంగులతో గిరిజన మ్యూజియం..

- గిరిజన మ్యూజియమును త్వరలో అన్ని హంగులతో ముస్తాబు చేయడానికి చర్యలు చేపడుతున్నాం..
- ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం/మన ప్రజావాణి (26 ఆగస్టు 26):** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో నెలకొల్పిన గిరిజన మ్యూజియమును అతి త్వరలో అత్యాధునిక హంగులతో చూపరులకు ఆకట్టుకునేలా రూపొందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం రోజు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో ఉన్న గిరిజన మ్యూజియంను సందర్శించడానికి భద్రాచలం నుండి ఐటీడీఏ తరపున బయలుదేరడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఏప్రిల్ మాసంలో తెలంగాణ రాష్ట్ర అప్పటి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించిన



గిరిజన మ్యూజియం సందర్శకుల రాక గణనీయంగా పెరిగిందని అన్నారు. సంవత్సరం కాలంలోనే పర్యాటక దినోత్సవం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల చేతులమీదుగా బెస్ట్ అవార్డు తీసుకోవడం జరిగిందని, గిరిజన మ్యూజియమును పూర్తిస్థాయి హంగులతో ముస్తాబు చేయడానికి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖకు ప్రతిపాదనలు పంపగా కోటి రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ న్యూఢిల్లీ కార్యాలయం వారి సూచనల మేరకు మధ్యప్రదేశ్ లోని భూపాల్ లో ఉన్న గిరిజన మ్యూజియం సందర్శించి అక్కడి మ్యూజియంను ఎటువంటి హంగులతో రూపొందించారో దాని తరహాలోనే భద్రాచలం ఐటిడిఏ గిరిజన మ్యూజియమును అన్ని హంగులతో తయారు చేయడానికి, మ్యూజియం పరిశీలన కొరకు భోపాల్ కు బయలుదేరడం జరిగిందని, అక్కడ మ్యూజియంలోని కళాఖండాలు ఇతర హంగులను పరిశీలించిన మీదట దాని తరహాలోనే భద్రాచలం గిరిజన మ్యూజియంను అన్ని హంగులతో ముస్తాబు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పవర్ వేణు, ఐటిడిఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐటిడిఏ సిబ్బంది సూపల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల సెక్రెటరీ అవురం సురేష్ కు ఘన సన్మానం

**కొనరావుపేట, ఆగస్టు 26 (ప్రజావాణి):** కాంగ్రెస్ పార్టీ కొనరావుపేట మండల నూతన కమిటీని ఇటీవల ప్రకటించిన సందర్భంగా, నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నియమితులైన ఆవురం సురేష్ ను ఘనంగా సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనక సత్యం, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల



ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఆవురం సురేష్ మాట్లాడుతూ, తనాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలు, మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టే రుక్మిణి, చేపూరి గంగాధర్, అజీమ్, కర్రోళ్ల భాస్కర్, ఉప్పల శ్రీనివాస్, సంజీవ్, మనోజ్, సురేష్, మురళితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో దేశ్‌ముఖ్ ఫంక్షన్ హాల్ వైభవంగా ప్రారంభం.

**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వెనకాల బుధవారం దేశ్‌ముఖ్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జహీరాబాద్ మాజీ ఎంపీ బి.బి. పాటిల్,మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీ నారాయణ,ఎన్నారై కోనేరు శశాంక్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన ఫంక్షన్ హాల్లో పూజలు నిర్వహించి ఉమాకాంత్ దేశాయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథులకు ఫంక్షనల్ నిర్వహకులు ఉమాకాంత్ దేశాయ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి,బి.బి.పాటిల్ మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత ప్రజలకు శుభకార్యాలు,ఇతర వేడుకలు నిర్వహించు



కోవడానికి సకల సౌకర్యాలతో కూడిన ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. స్థానికులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వారు



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోటగిరి,పోతంగల్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జైపూర్ ఠాణాను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ

**జైపూర్, ఆగస్టు 25, ప్రజావాణి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఠాణాకు చేరుకున్న డీసీపీకి ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, ఆయన స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.అనంతరం రిసెప్షన్ సెంటర్, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల పురోగతిపై అధికారులతో మాట్లాడి దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఠాణా పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, సమాచార వ్యవస్థను




పటిష్టం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే




బాధితులతో మర్యాదగా వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు.

అనంతరం పోలీసు అధికారులతో కలిసి డీసీపీ ఠాణా ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

- విద్యార్థులను పరామర్శించి భరోసా
- కూరగాయలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచన



**మద్దూరు ఆగస్టు26,ప్రజా వాణి,** మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం 21మంది బాలికలు ఫుడ్ ఫయిజన్ కు గురైన సంగతి తెలుసుకొని బుదవారం విద్యార్థులను ఆ రోజు ఏం కూరగాయలు వండారు అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా టీచర్లు శ్రద్ధ తీసుకొని పరిశుభ్రమైన వంటలు చేసి మన పిల్లలకు మంచి భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో ఔట్ లెట్, కోతుల బెడద,లేకుండ చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.కలెక్టర్ నిధులు కేటాయించక పోతే తన సొంత ఖర్చుతో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూరు,దూలిమిట్ట, మండలాల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మేక సంతోష్,మంద యాదగిరి, మాజీ ఎంపీపి బద్దిపడిగే కృష్ణారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,నాయకులు, పాల్గొన్నారు.

# నేడు బైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులు అర్పించనున్న బిజెపి శ్రేణులు...

**మద్దూరు ఆగస్టు26, ప్రజా వాణి** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన బైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులర్పించేందుకు గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.దూల్మిట్ట మండల బీజేపీ అధ్యక్షుడు కొడం యాదగిరి ఆధ్వర్యంలో మధ్యాహ్నం12 గంటలకు బైరాన్‌పల్లిలో ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలపై సాగిన అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన బైరాన్‌పల్లి వీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను నేటి తరానికి తెలియజేసే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. అమరవీరుల స్మారక స్థలంలో పుష్పాంజలి ఘటించి,వారి త్యాగాలను స్మరించుకోనున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీలు బూర నర్సయ్య గౌడ్, నల్లా శ్రీనివర్ధన్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు సౌడ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వారితో పాటు జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.ఈకార్యక్రమానికి దూల్మిట్ట,మద్దూరు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి బీజేపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీజేపీ మండలం అధ్యక్షుడు కొడం యాదగిరి పిలుపునిచ్చారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన "నాగపురి కిరణ్ కుమార్ గౌడ్"



**మద్దూరు ఆగస్టు26, ప్రజా వాణి,** మండలంలోని సాలకాపూర్ గ్రామానికి చెందిన కొమురవెల్లి దేవాలయ మాజీ డైరెక్టర్ కామిడి కామిడి రమణ రెడ్డి, మాతృమూర్తి కామిడి అమృతమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డిలు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కామిడి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు మీలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు --ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 26**మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం 47వ వార్డులో ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర మీలాద్-ఉన్-నబీ పర్వదిన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి - BLR పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే BLRగారు ముస్లిం సోదరులకు మీలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు... ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి శాంతి, సోదరభావం, ప్రేమ, కరుణ, ఐక్యత వంటి గొప్ప విలువలను అందించాయని పేర్కొన్నారు.... మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో కలిసి మెలిసి జీవించేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే BLR తెలిపారు... ప్రజలందరి సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.అనంతరం నిర్వహించిన మిఠాయి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ధర్మరావుపేటలో మునగ మొక్కలు నాటిన సర్పంచ్



**దండేపల్లి, ఆగస్టు 26 (సక్రమ ప్రజా పాలన):** దండేపల్లి మండలం ధర్మరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా తోటల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రైతు గంగుల యశోద పొలంలో మునగ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త ధర్మయ్య పాల్గొని మునగ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా రైతు గంగుల యశోద మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలోని తోటల పెంపకం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పండ్ల, కూరగాయల తోటల పెంపకంతో అదనపు ఆదాయం పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క చంద్రమౌళి, క్షేత్ర సహాయకుడు కొత్త సతీష్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల లక్ష్మయ్య మృతికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శ.



**కొండాపూర్ ఆగస్టు 26(ప్రజావాణి):** బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి తండ్రి ఎర్రోళ్ల లక్ష్మయ్య మృతి చెందడంతో సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాధలో పాలుపంచుకున్నారు. లక్ష్మయ్య మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, మామూళ్ల రాజేందర్,గోవర్ధన్, ప్రేమానందం, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, టెంటు బాలు, రాములు, ప్రదీప్, గంగయ్య, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర,మడుపల్లి మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులకు ఘన సన్మానం





**మధిర: మన సమగ్ర ప్రజావాణి** మహిళ మత్స్య సహకార సంఘ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన మధిర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు మంగమ్మ దంపతులు. సన్మాన కార్యక్రమ అధ్యక్షులు మధిర మత్స్య సహకార సంఘం సెక్రటరీ పిల్లి మూవీజ్.మధిర మండలంలో మధిర మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులు గద్దల శరమ్మా,రెడిపంగి మరియమ్మ మరియు మడుపల్లి మహిళా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు కార్యదర్శులు మేడికొండ అన్నమ్మ, చింతల పద్మ లను మధిర మత్స్య సహకార సంఘ అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు,మంగమ్మ దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అనంతరం మధిర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి తమకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాలని సంఘంలో ఉన్న ప్రతి ఒక్క మహిళకు న్యాయం చేకూర్చే విధంగా అధ్యక్ష కార్యదర్శులు పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక మహిళా సంఘం నూతన కమిటీ సభ్యులు మరియు మధిర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో ఘనంగా ఈద్ మిలాదున్నబీ ర్యాలీ



**టేక్మాల్ ఆగస్టు 26 (మన ప్రజావాణి):** టేక్మాల్‌లో మహమ్మద్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా జన్మదినాన్ని పురస్కరించుకొని ఈద్ మిలాదున్నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మసీద్ దగ్గర సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జామా మసీద్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సమీపంలోని దర్గా హజ్రత్ సయ్యద్ సాహెబ్ హుస్సేనీ రహ్మతుల్లాహి అలైహి వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యం.ఏ. సలీమ్ మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, ఐక్యత, ప్రేమ, సోదరభావం మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.ఇతర మతాలను గౌరవిస్తూ, తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అబద్ధాలు చెప్పకుండా ఎల్లప్పుడూ నిజాయితీగా ఉండటం, ప్రతి ఒక్కరినీ ప్రేమతో, గౌరవంతో చూడటం ప్రవక్త చూపించిన మార్గమని తెలిపారు. పేదరికాన్ని అనుభవిస్తున్న వారి పట్ల మమకారంతో ఉండాలని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించి ఆదుకోవాలని మహమ్మద్ ప్రవక్త బోధించారని సలీమ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ఆచరిస్తూనే ఇతర మతాలను, వారి విశ్వాసాలను గౌరవించాలని ఆయన సందేశాన్ని అందించారని తెలిపారు.

పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన, టేక్మాల్ SI మరియు పోలీస్ సిబ్బందికి కి ధన్యవాదములు తెల్పినారు

ఈ కార్యక్రమంలో సోలోజ్‌పల్లి సర్పంచ్ ఇర్షాద్, యం.ఏ. అజీజ్, యం.డి. జమీర్, సయ్యద్ మగ్దూం బాబా టేక్మాల్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సయ్యద్ షఫీఉద్దీన్, మాజీ వార్డు సభ్యులు సలాఉద్దీన్, వసీమ్, షాకీర్,మతీన్, అతీక్, అసిఫ్,దస్తగీర్, రహమాన్, రహ్మత్, హౌస్, షాహెద్, ఎం.డి. ఇమ్రాన్, సయ్యద్ ఇమ్రాన్, సల్మాన్, యూసుఫ్, ఎస్.డి. వసీమ్, సయ్యద్, ఏజాజ్, సోహెల్, అలీ, సాహెబ్, ఇర్ఫాన్, జహీర్, షఫీ, నదీమ్, ఫెరోజ్ ఖాన్, హషం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఈవెంట్స్ షాప్ ప్రారంభోత్సవం

- గ్రామసర్పంచ్ మ్యాకమల్ల తిరుమల
- బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)
- బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లీ మోగిలయ్య
- జర్నలిస్ట్ అంబాల శ్రీరామ్









**జమ్మికుంట ఆగస్టు 26 (ప్రజావాణి)** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణంలో అంబాల వంశీ గంగారపూ వేణు సారథ్యంలో ఎస్ ఎస్ ఈవెంట్స్ డి. జె సౌండ్స్ డెకరేషన్ టెంట్ హౌజ్ ను బుధ వారం మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వారికి వారి కుటుంబసభ్యులకుశుభాకాంక్షలుతెలియజేశారుఅనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారుఈ కార్యక్రమానికి బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్అంబాలప్రభాకర్(ప్రభు)బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లీ మోగిలయ్యజర్నలిస్ట్ అంబాల శ్రీరామ్ వార్డు సభ్యులు గంగారపు సాయి రామ్ బోనగాని సురేష్ మాజీ ఉప సర్పంచ్ పోషిణి సత్యం పోషాలు గంగారపు ఐలయ్య, అప్పాలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# మర్రిగూడెంలో ఫినిక్స్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం..



**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (26 ఆగస్టు 26):** లక్ష్మీదేవిపల్లి మండలం మర్రిగూడెంలో ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి చూపుతోనే మానవ జీవితానికి నిజమైన వెలుగు చేకూరుతుందని, దృష్టి లోపాలను నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారమవుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక జేపీ పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆస్పత్రి సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్ళు అత్యంత కీలకమైన భాగమని, కంటి చూపు లోపిస్తే నిత్య జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటిస్తూ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాన్ని ఎంచుకుని పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించేందుకు ఫినిక్స్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని, భవిష్యత్తులోనూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, దారా శ్రీను, సర్పంచులు రాంబాబు, తాటి లక్ష్మణ్, ఉమ, మౌనిక, రాము, ఎట్టి ఈశ్వర్, నరసింహారావు, శ్రీను, గోపాల్, వైద్యులు మరియా, జీవేరియా తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ సుల్తానకు గౌరవ డాక్టరేట్.. మదర్ థెరిస్సా సేవ రత్న అవార్డు










**రాయపోల్ ఆగస్టు 26(ప్రజావాణి)**సమాజంలోని నిరుపేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు అరుదైన గౌరవం దక్కింది. వారు సామాజిక సేవలను గుర్తిస్తూ న్యూ లైఫ్ థియాలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'డాక్టర్ ఆఫ్ సోషల్ మినిస్ట్రీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. అలాగే మధర్ థెరిస్సా సేవరత్న అవార్డు తో పాటు బంగారు పతకం అందజేశారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో మధర్ థెరిస్సా జయంతి సందర్భంగామహమ్మద్ సుల్తాన ఉమర్ కు డాక్టరేట్, సేవరత్న అవార్డు, బంగారు పతకం అందజేశారు. ఈ సందర్భంగా న్యూ లైఫ్ థియాలాజికల్ యూనివర్సిటీ చైర్మన్ బిషప్ డాక్టర్ జోసెఫ్ పలంగి మాట్లాడుతూ సామాజిక సేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్న మహమ్మద్ సుల్తాన ఉమర్ పేదలు, నిరుపేద కుటుంబాలు, అణగారిన వర్గాలకు తన వంతు సహాయాన్ని అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.వారి సేవలను గుర్తించి న్యూ లైఫ్ థియాలాజికల్ యూనివర్సిటీ తరఫున డాక్టర్ ఆఫ్ సోషల్ మినిస్ట్రీ' గౌరవ డాక్టరేట్, మధర్ థెరిస్సా సేవరత్న అవార్డుతో పాటు బంగారు పతకంతోనూ సత్కరించడం జరిగిందన్నారు. మానవ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా పేరుతో అందుకున్న ఇంత గొప్ప పురస్కారాలు వారిపై మరింత బాధ్యతను పెంచిందని ఆయన తెలిపారు. అనంతరం మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ "గౌరవాలు, అవార్డులు వ్యక్తిగతంగా నాకు దక్కినవిగా భావించడం లేదు. సమాజం కోసం సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నాను. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, పేదల జీవితాల్లో చిన్న మార్పు తీసుకురావడమే నా లక్ష్యం. ఈ గౌరవాలు భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ప్రేరణనిస్తాయి" అని పేర్కొన్నారు. ఒకవైపు 'డాక్టర్ ఆఫ్ సోషల్ మినిస్ట్రీ' గౌరవ డాక్టరేట్, మరోవైపు 'మదర్ థెరిస్సా సేవ రత్న అవార్డు', బంగారు పతకం లభించడం వారు సామాజిక సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది. వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజం కోసం పనిచేస్తున్న మహమ్మద్ సుల్తాన ఉమర్ సేవలను పలువురు అభినందించారు.మానవత్వమే మార్గంగా.. సేవే లక్ష్యంగా సాగుతున్న మహమ్మద్ సుల్తాన ఉమర్ ప్రస్థానానికి లభించిన ఈ గౌరవాలు మరింత మందికి సేవా స్ఫూర్తిని అందించాలనే ఆకాంక్షను కలిగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కమ్యూనిటీ సభ్యులు డాక్టర్ రోనాల్డ్ జాన్, కన్సల్టెంట్ అండ్ కౌన్సిలర్ (ఎడ్యుకేషన్), హైదరాబాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ) డాక్టర్ కే. జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా" రెవిన్యూ" కనికట్టు...!

- 50 ఏళ్ల తర్వాత సర్వే నెంబరు తేడానట..?
- రీ సర్వే కోసం దరఖాస్తులు బుట్ట దాఖలు...?
- సుమారు రెండున్నర ఎకరాల భూమి ఎక్కడుందో.... అంటూ మదన పడుతున్న రైతులు...?
- మళ్లీ ఖరీదైన భూములపై గందరగోళం సృష్టిస్తున్న రెవెన్యూ అధికారులు...?
- మూడేళ్ల క్రితం దరఖాస్తుకు మంగళం మళ్లీ దరఖాస్తుకు నాలుగు నెలల పొద్దు గడిచే...?
- వి వెంకటాయపాలెం రెవిన్యూ పరిధిలో గందరగోళం అగమ్య గోచరం....?
- భూ భారతి తోనైనా రైతులకు ఊరట దొరికేనా...?
- డొంక పరిధిలో రీ సర్వే చేసి నిగ్గు తేల్చాలంటున్న రైతాంగం...!
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం









**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**తెలంగాణ రాష్ట్రంలో ధరణి ద్వారా నాటి ప్రభుత్వం భూములను క్రమబద్ధీకరించి హక్కులు అందించిన నేపథ్యంలో నేటి ప్రజా ప్రభుత్వం నాటి ధరణి కి స్వస్తి చెప్పి భూభారతి ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భూములను రికార్డులను పరిశీలించి సమస్యలు లేకుండా రీ సర్వే చేసి అర్హులైన చిన్న సన్న కారు రైతులకు యాజమాన్యపు హక్కులు కల్పించాలని ప్రతిష్టాత్మకంగా భావించి భూభారతి ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోని అమలు జరుపుతున్న నేపథ్యం. ప్రభుత్వ లక్ష్యం మేరకు వ్యవహరించాల్సిన రెవెన్యూ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా రైతులను అయోమయానికి గురి చేయటం ఇటీవల ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం రెవిన్యూ పరిధిలో ఓ సర్వే నెంబర్ లో 19 81 నుండి నేటి వరకు యాజమాన్యపు హక్కులు పొంది ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకుల నుండి రుణాలు పొందినప్పటికీ ఇటీవల కొందరు రెవెన్యూ అధికారులు సుమారు రెండున్నర ఎకరాలు ఆ సర్వే నెంబర్లు లేదు ఎక్కడున్నదో అంటూ సమాధానం ఇవ్వడంతో అయోమయానికి గందరగోళానికి గురైన రైతులు రఘునాధపాలెం తాహసిల్దార్ కు వల్లభనేని రామారావు యర గొర్ల నాగేశ్వరరావు అను రైతులు వి వెంకటపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 162 లో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి 2015 లో రిజిస్ట్రేషన్ చేపించుకోని సాగు చేసుకుంటున్నట్లు ఆధారాలతో దరఖాస్తు సమర్పించి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ఎటువంటి సర్వే నిర్వహించలేదని పైగా డొంక వ్యవసాయ భూముల మధ్య నుండి వెళుతుందని సుమారు రెండున్నర ఎకరాలు వేరేచోట వేరే సర్వే నెంబర్లు ఉన్నదని ఏ సర్వే నెంబర్లు ఉన్నది అనే విషయాన్ని కూడా వెల్లడించకపోవడం విశేషం. పైగా గత ప్రభుత్వ హయాంలో జిల్లా స్థాయి పదవి ని చేపట్టిన ఓ నేత ఆ ప్రాంతంలోని సుమారు 60 అడుగుల డొంకను అన్యక్రాంతం చేసేందుకు ప్రయత్నం చేసినట్లు పలువురు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఆ ప్రాంతంలోని ఆ సర్వే నెంబర్ల తోపాటు సుమారు రెండు కిలోమీటర్ల డొంక పరిధిలో భూములను రీ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పైగా టేకులపల్లి ద్వారా ఓ క్వారీ ప్రదేశం నుండి వి వెంకటాయపాలెం వరకు డొంక ఉన్నట్లు స్థానికులు రైతులు అంటున్నారు. కాగా ఇదే మండలంలో చెరువు శకం భూములు సైతం ఆక్రమణకు గురై వెంచర్లు తెలిసినట్లు స్థానికులు మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. రెవెన్యూ అధికారుల తీరు వలన రేగులచెలక రెవెన్యూ పరిధిలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి చొరవ తీసుకోని రీ సర్వే నిర్వహించి సరిహద్దులు నిర్ణయించిఎన్నో ఏళ్ల నుండి యాజమాన్యపు హక్కులు పొంది సాగు చేసుకుంటున్నా రైతులకు ఊరట కల్పించాలని పలువురు రైతులు స్థానికులు కోరుతున్నారు.

మరికొన్ని వివరాలు సమగ్ర ఆధారాలతో రేపటి కథనం...2లో వేచి చూడండి...!

# ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పేదలకు పండ్ల పంపిణీ





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 26 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈద్ మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని అందోల్–జోగిపేట్ చర్చిలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబేద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జోగిపేట్ కోఆప్షన్ సభ్యులు జిసాన్, మైనార్టీ యూత్ లీడర్ చోటు ఖాన్, సోహెల్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఆబేద్ మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ (స) ప్రపంచానికి అందించిన ప్రేమ, కరుణ, దయ, సహనం, సోదరభావం వంటి గొప్ప సందేశాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రవక్త మహమ్మద్ (స) జీవితం యావత్ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ప్రజలంతా పరస్పరం మత విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలను గౌరవించుకుంటూ, ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ సమాజంలో శాంతి, మతసామరస్యం, సోదరభావం, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటా ఆనందం, శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మహమ్మద్ ఆబేద్ ఆకాంక్షించారు.

# కోటగిరిలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు.

- అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఈద్ మిలాద్ ఊరేగింపు.
- ప్రవక్త జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదరులు.



**కోటగిరి/ప్రజావాణి:–**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జయంతి అయిన మిలాద్–ఉన్–నబీ (ఈద్ మిలాద్) వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.వివిధ రంగులో ఉన్నటువంటి జెండాలు,మదీనా చిత్రాలతో కూడిన పతాకాలను చేతబూని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరు ఈ వేడుకలో పాల్గొన్నారు.ఈద్ మిలాద్ అనేది శాంతి,ప్రేమ,సోదరభావానికి చిహ్నమని,ప్రవక్త బోధనలను అందరు ఆచరించాలని ఈ సందర్భంగా పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,యువకులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీలను అణిచివేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదు

- అంగన్వాడీ నోటిఫికేషన్ లో ఆదివాసీలకు అన్యాయం - తుడుం దెబ్బ డిమాండ్
- ఆదివాసీలు పోరాటానికి సిద్ధం అవ్వాలి
- తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్





**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 26. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న ఆదివాసీలు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు, జీవో లు అమలు కావాలంటే! నిరంతరం పోరాడాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి వట్టం ఉపేందర్ మాట్లాడుతూ.. ఆదివాసీ లకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు, జీవోలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన అంగనవాడి పోస్ట్ లలో షెడ్యూల్ ప్రాంతాలలో ఏజెన్సీ చట్టాలను పరిణంలోకి తీసుకోకుండా ఆదివాసులకు కాకుండా వలస వచ్చిన గిరిజనేతరులు ఎస్సీ, బీసీ , ఓబీసీ లకు ఎలా అవకాశాలు కల్పిస్తారని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పేసా చట్టం–1996 చట్టాలు పటిష్టంగా అమలులో ఉన్నా కూడా గిరిజనేతరులకు ఏ ప్రతిపాదికన అవకాశాలు కల్పిస్తారని, వలస వచ్చిన గిరిజనేతరుల వలన స్థానిక ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలకు, హక్కులు, చట్టాలకు జీవో లకు విఘాతం కలుగుతుందని, ప్రభుత్వానికి తెలిసినప్పట్టికి కూడా ఏజెన్సీ ప్రాంతంలో అంగన్వాడీ పోస్టులు జనాభా ప్రాతిపదికన తీయడాన్ని ఆదివాసి సమాజం జీర్ణించుకోలేక పోతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అంగన్వాడీ పోస్టులను రద్దుచేసి 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లో స్థానిక ఆదివాసులకే అంగన్వాడి పోస్టులలో అవకాశాలు కల్పించాలని, లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారి ఉద్యమాలు ఆదివాసులు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు సువర్ణపాక వెంకట రత్నం, ఈసం నాగేశ్వర్ రావు, పూనేం సందీప్ కుమార్, ఈసం శ్యామ్ రావు, సువర్ణపాక బాబీ, ఆదివాసీ దొర పటేళ్ల సంఘం ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు బీరబోయిన సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు ముడిగ రాంచందర్, వాసం నర్సయ్య, ఈసం సమ్మయ్య, పెనక సాగర్, బుర్క క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

- అన్ని గ్రామాల నుంచి భారీగా తరలిరావాలి
- నెల్లికుదురు ఇంచార్జి ప్రవీణ్



**ప్రజావాణి,నెల్లికుదురు:** ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నెల్లికుదురు మండల కమిటీని నేడు (గురువారం) ఎన్నుకోనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పోలెపాక ప్రవీణ్ తెలిపారు. మండల కేంద్రం నెల్లికుదురులో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న అధ్యక్షతన బుధవారం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. దీనికి ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ ఆదేశానుసారం నెల్లికుదురు మండల కమిటీని ఎన్నుకుంటున్నట్లు స్పష్టం చేశారు. స్థానిక అమూల్య గార్డెన్ లో కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జిలు హాజరవుతున్నట్లు చెప్పారు.మండల కేంద్రం నెల్లికుదురుతో పాటు మండలంలోని అన్ని గ్రామాలనుంచి మాదిగ సోదరులు వందలాదిగా తరలివచ్చి కమిటీని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దండెంపల్లి సైదులు,హెచ్ రవి,హెచ్ అశోక్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాలనీలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా

- సుడిగాలి పర్యటన





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిల్కానగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు పెండింగ్ పనుల, మరియు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం తో ధర్మపురి కాలనీలోని బాక్స్ డ్రైన్ పనులను, ఎఛ రోడ్ మరియు శానిటేషన్ నిర్వహణ అధ్వానంగా ఉందని జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి తెలపడం జరిగింది, దానికి స్పందనగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వారి సిబ్బందితో కలిసి ధర్మపురి కాలనీలో సుడిగాలి పర్యటన చేశారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాధిక గుప్త కి సుమారు 8 నెలల నుంచి బ్యాంక్ డ్రైన్ పనుల కాంట్రాక్టర్ పెండింగ్ పెడతా ఉన్నాడని దానితో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారికి తెలపడం జరిగింది అదేవిధంగా కాలనీలో పలుచోట్ల ముఖ్యంగా చౌరస్తా లలో గార్బేజ్ డంపింగ్ చేపడుతున్నారని, శానిటేషన్ సిబ్బందికి ఎంత చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం స్లీపింగ్ కూడా వీధులలో సరిగ్గా చేయట్లేదని జోనల్ కమిషనర్ కి తెలపడం జరిగింది. జోనల్ కమిషనర్ రాధిక గుప్త స్పందిస్తూ కాంట్రాక్టర్లతో వెంటనే పనులు ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపడతానని తెలుపుతూ, నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ పనులను వెంటనే చేపట్టాలని వీలైనంత త్వరలో బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేసి దానిపై సి సి రోడ్డు నిర్మించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది శానిటేషన్ డిపార్ట్మెంట్ వారికి ఎక్కడ కూడా రోడ్లపై చెత్త కనపడకుండా ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని క్రమం తప్పకుండా వీధులలో సుల్లి జరగాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని వారిని ఫోన్ ద్వారా మాట్లాడుతూ హెచ్చరించడం జరిగింది అభ్యర్థించిన వెంటనే స్పందిస్తూ కాలనీకి విచ్చేసి వీలైన త్వరలో పనులు చేపట్టే విధంగా అన్ని చర్యలు చేపడతానన్న జోనల్ కమిషనర్ రాధిక గుప్త కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పర్వేసింగ్,SV శర్మ, మాణిక్ ప్రభు, సాబీర్ భాష, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల గర్జనకు పిలుపు

- పొద్దుటూరులో సెప్టెంబర్ 2న కార్యక్రమం






**పుంగనూరు ఆగష్టు 26**జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న పొద్దుటూరులో "నిరుద్యోగుల గర్జన" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాయలసీమలోని కడప, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి యువత, విద్యార్థులు, నిరుద్యోగులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టులను పూర్తిస్థాయిలో గుర్తించి, వాటి వివరాలను వెల్లడించి, ఎక్కువ ఉద్యోగాలతో సమగ్ర జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఘనంగా"కళ్యాణి అజయ్"కుమార్ పరిణయం



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన క్రాఫ్ట్ టీచర్ గోనె రమేష్ విజయ దంపతుల కూతురు కళ్యాణి,నెల్లికుదురు మండలం రావిరాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సత్యనారాయణ సుకన్య దంపతుల కుమారుడు అజయ్ కుమార్ ల కళ్యాణం బుధవారం ఘనంగా జరిగింది. మండల కేంద్రం నెల్లికుదురులోని విబి గార్డెన్ లో వేదమంత్రోచ్చరణల మధ్య మూడుముళ్ల బంధం తో ఏడడుగులు నడిచారు. కన్నుల పండువలా జరిగిన కళ్యాణానికి ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు హాజరై వధూవరులను శతమానం భవతి అని ఆశీర్వదించారు. ఆశీస్సులు అందజేసిన వారిలో మాజీ ఎంపీ మాలోతు కవిత తో పాటు పలువురు ఉన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ స్నేహితులు

- ఇద్దరు కూతుర్ల పేరు మీద 60వేలు ఫిక్స్ డిపాజిట్



**మద్దూరు ఆగస్టు26, ప్రజా వాణి,** మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన చిలుముల పరుశరాములు గత మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా 2003లో చదువుకున్న తన తోటి స్నేహితులు ఇద్దరు ఆడ పిల్లల కోసం 60వేల రూపాయలు జమ చేసి బుదవారం పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసి తన కుటుంబానికి అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని మృతుడు పరుశురాములు కుటుంబానికి కుటుంబనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం



**చౌడేపల్లి: ఆగష్టు 26**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం చౌడేపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. సమావేశానికి పుంగనూరు నియోజకవర్గ అబ్జర్వర్ జింక చలపతి, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రాజు, బీఎల్ఏ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ అధ్యక్షుడు సదుం ప్రకాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్సీ దండే విఠల్



**ఆగస్టు 26, (ప్రజావాణి) :**కౌటల: మండల కేంద్రంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమరం మాంతయ్య సోదరుడి నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులను శాలువా, నూతన వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గూడూరు మండల అధ్యక్షునిగా మందుల ప్రవీణ్

- గూడూరు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి కొమ్ము నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 26. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలో, గూడూరు ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ కొమ్ము నాగరాజ్ మాదిగ ఆధ్వర్యంలో, మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఆర్ ఎస్ , ఎం ఎస్ పి. జిల్లా ఇంచార్జ్ జన్ను దినేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... సెప్టెంబర్ 9న జరగబోయే నూతన మండల కమిటీల జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. గూడూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా మందుల ప్రవీణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా కందిక రాజ్ కుమార్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గుగ్గిళ్ళ నరసింహ, హెచ్ మనోజ్ మాదిగ, హెచ్ సునీల్ మాదిగ, కందిక కృష్ణ మాదిగ, బాషికాల విజయ కాంత్ మాదిగ, బాషికాల సిద్దు మాదిగ, భాషికాల రామ్ చరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు చంద్రబాబు

- కరువు ప్రాంతం రాయలసీమ కు కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది
- రాబోయే మూడేళ్లలో 193 చెరువులకు నీళ్లు అందించే బాధ్యత మాదే
- రైతు సంక్షేమమే కూటమి ప్ర భుత్వ ధ్యేయం.
- పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి
- అతి త్వరలో పేదలకు నూతన పింఛన్లు,పక్కా గృహాలు అందిస్తాం.
- ప్రజల సహకారంతో పుట్టపర్తి నియోజవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తా.
- లక్ష కోట్లతో పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటుఈ ప్రాంతానికి గొప్ప వరం
- ఆమడ గూరు లో రూ.5 1,300 కోట్లతో దేశంలోనే అతి పెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ప్రాజెక్ట్ ఏర్పాటు
- పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్ రెడ్డి.





**అనంత పురం బ్యూరో ఆగస్టు 26 ప్రజా వాణి** అపర భగీరథుడు చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమకు జలకళ వచ్చిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రాబోయే మూడేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని అందించే బాధ్యత తమదేనని ఆమె స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, నియోజవర్గ పరిశీలకులు పార్వతమ్మ,కూటమి ప్రజా ప్రతినిధులతో కలసి హంద్రీ నీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ముందుగా కాలువలో పూజలు నిర్వహించి గంగలో సారె వదిలారు. అనంతరం మారాల పంచాయతీలో నిర్వహించిన 'ఇంటింటా తెలుగుదేశం' ప్రచార కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పరిశీలకులు పార్వతమ్మ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో జరిగిన సంక్షేమం ,అభివృద్ధిపై కర పత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రాయలసీమకు జలాలను తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. సాగునీటి వనరులను అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి భారీ పెట్టుబడులు.. పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తిలో సుమారు లక్ష కోట్ల పెట్టుబడులతో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు కానుందని, ఆమడగూరులో రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటవుతోందని చెప్పారు. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యం. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అతి త్వరలో అర్హులైన పేదలకు నూతన పింఛన్లు, పక్కా గృహాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారం, ఆశీర్వాదంతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మగ్గం నేసే ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో'

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- మొదటి విడతలో 71,536 మందికి ఆర్థిక సాయం
- రెండో విడతలో మిగిలిన అర్హులకు రూ.25 వేలు అందజేస్తాం
- కొత్తగా 36,617 దరఖాస్తులు రాక
- ఈ నెలాఖరు వరకూ లబ్ధిదారుల ఎంపిక
- ఆ వెంటనే బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయం జమ
- చేనేతల వెంటే కూటమి ప్రభుత్వం
- నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం
- ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా 'నేతన్నల సేవలో' అమలు చేస్తున్నాం
- నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ కుట్రలు
- వైసీపీ ట్రాప్ లో నేతన్నలు పడొద్దు
- మంత్రి సవిత పిలుపు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 26 మన ప్రజా వాణి** మగ్గం నేసే ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ నెలాఖరు వరకూ రెండో విడత లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమం జరుగుతోందని, ఆ వెంటనే అర్హుల బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల ఆర్థిక సాయం అందజేస్తామని వెల్లడించారు. నేతన్నల కళ్లలో ఆనందం చూడాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నలసేవలో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ అపోహలు సృష్టిస్తోందని, ఆ పార్టీ నేతల ట్రాప్ లో నేతన్నలు పడొద్దని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయం తరవాత అత్యధికంగా చేనేత వృత్తిపై అత్యధిక ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఉపాధిని 365 రోజుల పాటు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. 2014-19 పాలనా కాలంలో మొట్టమొదటిసారిగా 50 ఏళ్లు నిండిన చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, నేతన్నలకు ఇచ్చే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 86 వేల మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేశామన్నారు. మగ్గం నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గం నేసే నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 51,952 మంది నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అందిస్తున్నామని తెలిపారు.

**చేనేతలకు 365 రోజులూ ఉపాధే ధ్యేయం**

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీ మేడ్ దుస్తుల తయారీలో చేనేతలకు శిక్షణ సైతం అందిస్తున్నామన్నారు. ఏటా త్రిఫ్ట్ ఫండ్ నిధులు, 90 శాతం రాయితీతో పనిముట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా విస్తృతంగా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. రూ.10.44 కోట్లతో 10 చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధర్మవరంలో రూ.38 కోట్లతో మెగా చేనేత క్లస్టర్, మంగళగిరిలో చేనేత పార్క్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**అర్హులైన నేతన్నలందరికీ ఆర్థిక సాయం**

ఎన్నికల్లో హామీ ఇవ్వనున్నా చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మొదటి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించామన్నారు. కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చాయని, ప్రస్తుతం ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమంలో ఈ నెలాఖరులో పూర్తవుతుందని, ఆ వెంటనే రెండో విడతలో భాగంగా మిగిలిపోయిన అర్హులకు రూ.25 వేలు అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క నేతన్నకూ నేతన్నల సేవలో పథకం వర్తింప చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నేతన్నల సేవలో'పై గొడ్డలి పార్టీ అపోహాలు**

నేతన్నలకు మేలు చేయడం ఇష్టంలేని గొడ్డలి పార్టీ నాయకులు కుట్రలకు తెరతీశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ పథకం అమలుపై తప్పుడు ప్రచారం చేస్తూ, అపోహాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నేతన్నలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైసీపీ ట్రాప్ లో పడొద్దని పిలుపునిచ్చారు. మగ్గం కలిగి ఉన్న ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం కింద ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

# వెంకన్న హత్య కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ నేతల రాజకీయ తీరుపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం.
- బాజిరెడ్డి గోవర్ధన్ దిష్టిబొమ్మ ద హనంపై ఏసిపి కి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు.
- బీఆర్ఎస్ నాయకులను హత్య రాజకీయాల్లోకి లాగొద్దు.
- బీఆర్ఎస్వి నాయకులు సాయిబాబా.



**కోటగిరి/ప్రజావాణి:-**కాంగ్రెస్ నేతల రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ని తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న హత్య ఘటనలోకి లాగడం తగదని బీఆర్ఎస్వి నాయకులు సాయిబాబా హెచ్చరించారు. ఈ నెల 25 న కాంగ్రెస్ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులు కలిసి బాజిరెడ్డి గోవర్ధన్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని ఖండిస్తూ బుధవారం కోటగిరి పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్వీ నాయకుడు సాయిబాబా మాట్లాడుతూ. తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న హత్యను బీఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంకన్న కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. హత్యకు బాధ్యుడిగా ఆరోపణ లు ఎదుర్కొంటున్న నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరినట్లు చెప్పారు. వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న హత్యను నిరసిస్తూ నిర్వహించిన రాస్తారోకో,ధర్నాలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఈ ఘటనకు సంబంధం ఉన్న వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకు లకు ఉద్యమాలు చేయడం తెలుసు కాని హత్య రాజకీయాలు చేయడం తెలియదని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ప్రజల పక్షాన నిలబడాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులే హత్యలకు పాల్పడి, కాంగ్రెస్ నాయకులే హత్యకు గురై, మళ్లీ కాంగ్రెస్ నాయకులే ధర్నాలు చేస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని సాయిబాబా ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల పోచారం రాజకీయ జీవితంలో పోచారం భాస్కర్ రెడ్డి నేర్చు కున్న రాజకీయం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జుబేర్, అంజిరెడ్డి, ధర్మతేజ,వల్లేపల్లి శ్రీనివాస్,తేల్ల రవికుమార్,మోరే కిషన్, హకీమ్,నవీన్,సమీర్,బీఆర్ఎస్వి నిజామాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఏజాజ్,నాగభూషణం ,గంగప్పా,ఆసీఫ్,సాక్షైన్, జీషన్,ఫహీం, ప్రవీణ్ యాదవ్,ఆనంద్ గౌడ్,షేర్పులే ఆనంద్, వైఎస్ దాసు,రాచప్ప,గంగప్ప,ఇసాక్,రవి కుమార్,శివ సంతోష్, సోను పటేల్,రవి నాయక్,కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గురువారం ,
ఆగస్టు 27, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ


# శ్రీకాకుళం లోని పాతప ట్నము నియోజకవర్గం లో గిరిజనులు పై చట్ట వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయి

- అధికార పార్టీ ఎమ్మెల్యే మామిడి గోవింద రావు పట్టించు కోవడం లేదన్నా విమర్శలు ఉన్నాయి
- సవరచీపురుపల్లి లో గి రిజనుడు సవర కుమార్ ఇంటిని బహిరంగా జేసీబీతో కూల్చారు .
- సిక్కోలు జిల్లాలో మెలియాపుట్టి లోని సవర చీపురు పల్లి లో గిరిజన కుటుంబ ఇంటిని అక్రమంగా జేసీబీ యంత్రము తో దాడి..
- అర్ధరాత్రి సమయం లో యంత్రము తో గిరిజనుడు ఇంటిని ధ్వంసం చేశారు.
- ఇంటిని నిర్మాణాన్ని తొలించ వద్దని యంత్రం ముందు పడుకుని నిరసన చేసిన బాధితుడికి ఫలితము లేకుండా పోయింది..
- జేసీబీతో గిరిజన కుటుంబ ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ..
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగి వరకు అండగా ఉంటాము...
- గిరిజన శక్తి సంక్షేమ సంఘం తో పాటు విప్లవ ప్రజా సంఘాలు డిమాండ్
- బాధిత కుటుంబ మైన సవర కుమార్ గ్రామాన్ని సందర్శించిన ప్రజా సంఘాలు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని మెలియాపుట్టి మండలం లోని సవర చీపురు పల్లి గ్రామానికి చెందిన సవర కుమార్ ఇంటిని ప్రజా సంఘాలు బుధవారము సందర్శించారు.ఈ మేరకు గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నర్సింహ మూర్తి అలాగే మనహక్కుల నేత సవర నారాయణరావు , సంఘ నేత సవర హరికృష్ణలు తో పాటు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నేత తామాడ .సన్యాసిరావు సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్ లు మాట్లాడుతూ మెలియాపుట్టి మండలం సవర చీపురుపల్లి గ్రామంలో గిరిజన కుటుంబానికి చెందిన ఇంటి పరిసరాల్లోని గోడ, బాత్‌రూమ్, మరుగుదొడ్డి తదితర నిర్మాణాలను జేసీబీతో ధ్వంసం చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, 14-08-2026న తెల్లవారుజాము సమయంలో జేసీబీని ఉపయోగించి ఇంటి పరిసరాల్లోని నిర్మాణాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా, చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండా నిర్మాణాలు కూల్చివేయడం అత్యంత ప్రమాద ఘటన అని అన్నారు.

భూమిపై హక్కు వివాదం ఉంటే రెవెన్యూ అధికారులను ఆశ్రయించాలి. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టపరమైన పరిష్కారం పొందాలి. కానీ ఎవరికైనా భూమిపై వివాదం ఉందనే కారణంతో స్వయంగా జేసీబీ తీసుకువచ్చి నిర్మాణాలను కూల్చివేసే హక్కు ఎవరికి లేదని గుర్తు చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఒక గిరిజన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసి, వారి ఆస్తికి నష్టం కలిగించినట్లు ఆరోపణలు నిజమైతే, బాధ్యులపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డిమాండ్ చేశారు.

**పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా జరగాలి**

ఈ ఘటనపై నమోదైన ఫిర్యాదును పోలీసులు తీవ్రంగా పరిగణించాలనీ ఘటన స్థలాన్ని పరిశీలించి, జేసీబీని గుర్తించి, వీడియోలు, ఫోటోలు, సీసీటీవీ లేదా ఇతర ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ధ్వంసమైన నిర్మాణాల వివరాలు సేకరించి సమగ్ర దర్యాప్తు చేయాలనీ కోరారు.

**బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి**

ఘటన అనంతరం బాధిత కుటుంబం భయాందోళనలో ఉన్నందున వారికి తక్షణ రక్షణ కల్పించాలి. మళ్లీ బెదిరింపులు, బలవంతపు ఖాళీ చేయింపు లేదా ఒత్తిళ్లు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలనీ, అలాగే ధ్వంసమైన గోడ, బాత్‌రూమ్, మరుగుదొడ్డి తదితర నిర్మాణాలకు జరిగిన నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి, బాధితులకు చట్టప్రకారం న్యాయం చేయాలి.

గిరిజన కుటుంబాల నివాసం, భూమి, ఆస్తి హక్కులకు సంబంధించిన సమస్యలను అధికారులు అత్యంత సున్నితంగా, నిష్పక్షపాతంగా పరిశీలించాలనీ,. దశాబ్దాలుగా ఒక కుటుంబం నివసిస్తున్న ప్రదేశంపై వివాదం ఉంటే రికార్డులు, ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలించి చట్టబద్ధంగా పరిష్కరించాలి తప్ప, బలప్రయోగం చేయరాదని అన్నారు.ఈ ఘటనపై తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ మరియు పోలీసు ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక విచారణ జరిపి, బాధిత గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలి కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని గిరిజన,ప్రజా సంఘాలు స్పష్టం చేశాయి.

# కోర్టు పరిధిలో భూమి ప్రైవేటు వ్యక్తులు.. కబ్జాలోకి ఎలా వచ్చారు?

- ఈదులనాగులపల్లిలో సర్వే నంబర్లు 134, 135పై రైతుల ఆందోళన
- కోర్టు వివాదం నడుస్తు ండగానే జేసీబీలతో రోడ్డు పనులా?
- రియల్ వ్యాపారుల పనులను అడ్డుకున్న గ్రామస్తులు
- తహసీల్దార్‌కు ఫిర్యాదు..
- కలెక్టర్‌ను కలవనున్న రైతులు
- భూముల పరిరక్షణకు కార్యాచరణ కమిటీ ఏర్పాటు






**పటాన్‌చెరు, ఆగస్టు26 (ప్రజావాణి):**పటాన్చెరువు నియోజకవర్గంలోని ఈదులనాగులపల్లి గ్రామ పరిధిలో సుమారు 760 ఎకరాల భూములకు సంబంధించిన వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. సర్వే నంబర్లు 134, 135లోని భూములపై న్యాయస్థానంలో వివాదం కొనసాగుతుండగానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేసీబీలతో రోడ్డు పనులు చేపట్టడంపై రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములు తమకు దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం మండలం ఈదులనాగులపల్లి గ్రామ పరిధిలోని ఈ భూములపై చాలాకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు రైతులు తెలిపారు. న్యాయస్థానం పరిధిలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు, రోడ్డు పనులు లేదా భూమి స్వరూపాన్ని మార్చే చర్యలు చేపట్టకూడదని వారు పేర్కొన్నారు.అయితే బుధవారం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేసీబీలను తీసుకొచ్చి భూమి చుట్టూ మట్టి రోడ్డు పనులు చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. అప్పటికే కొంత మేర రోడ్డు పనులు పూర్తయినట్లు తెలిపారు."కోర్టు పరిధిలో ఉన్న భూమిలో రోడ్డు పనులు చేపట్టేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారు? కోర్టు వివాదం కొనసాగుతుండగానే పనులు ఎలా సాగుతున్నాయి?" అంటూ రైతులు అధికారులను ప్రశ్నించారు. భూములపై ఎలాంటి మార్పులు జరగకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**తహసీల్దార్‌కు ఫిర్యాదు**

ఈ వ్యవహారంపై రైతులు ఆర్‌సీ పురం తహసీల్దార్‌ను కలిసి తమ ఆవేదనను వివరించారు. సర్వే నంబర్లు 134, 135కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, భూముల హద్దులు, కోర్టు కేసు వివరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ అంశం తన పరిధిలోకి రాదని తహసీల్దార్ పేర్కొన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 760 ఎకరాల భూముల వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు.

**భూముల రక్షణకు కార్యాచరణ కమిటీ**

సమస్యను జిల్లా స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించిన గ్రామస్తులు భూముల పరిరక్షణ కోసం కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేశారు. భవిష్యత్ పోరాట కార్యాచరణపై సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వివాదాస్పద భూముల్లో రోడ్డు పనులకు ఎవరు అనుమతులు ఇచ్చారు? ఏ శాఖ నుంచి అనుమతులు పొందారు? పనులు చేపడుతున్న వారి వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి 760 ఎకరాల భూముల రికార్డులు, హద్దులు, యాజమాన్య హక్కులు, కోర్టు వివాద పరిస్థితిని సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములను పరిరక్షించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తమ భూములు తమకు దక్కే వరకు వెనక్కి తగ్గేది లేదని, అధికారులు స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# కేరళ పాఠశాలలోసంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే శ్రావణమాసం

- కేరళ పాఠశాలలో ఘనంగా ఓణంవేడుకలు
- పాఠశాల చైర్మన్ కే ఏస్ బెన్ని జ్యోతి ప్రజ్వలన







**జమ్మికుంట ఆగస్టు 26 (ప్రజావాణి)**జమ్మికుంట మండలంస్థానిక కేరళ పాఠశాలలో ఓణం పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు కేరళ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను పాఠశాలలో ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందివేడుకల్లో భాగంగా పాఠశాల చైర్మన్ కే ఏస్ బెన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు చదువుతో పాటు వివిధ ప్రాంతాల సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడానికే ఇటువంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# కేరళ ఓనం పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు..



**కూకట్పల్లి విలేజ్ : (ప్రజావాణి) ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**కిమ్స్ హాస్పటల్ నర్సింగ్ హోమ్ నుండి జయరాం, మూర్తి వ్యక్తిగతంగా ఓనం పండుగకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పంటల పండుగ కేరళ ప్రజలకు సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలను నింపాలని వారు ఆకాంక్షించారు.జయరాం మరియు మూర్తి తమ సందేశంలో ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, సంపద మరియు సంతోషం పెరిగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శుభవార్తతో పాటు వారు కేరళ పండుగ సంస్కృతిని గౌరవిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ మండల కమిటీకి దరఖాస్తుల స్వీకరణ




**ఆగస్టు 26, (ప్రజావాణి):**కౌటాల: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నికోడే గంగారాం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మండల కమిటీ ఎన్నికల ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. కమిటీలో వివిధ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిలాద్ వేడుకల్లో మతసామరస్య సందేశం



**ఆగస్టు 26, (ప్రజావాణి)**కాగజ్‌నగర్: పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను టీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కావేటి సబితా మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, ప్రజలకు జ్యూస్ పంపిణీ చేసి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సిర్పూర్--కాగజ్‌నగర్ ప్రాంతం గంగా--జమునా తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని సబితా పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. మైనార్టీలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కును సలీం భార్యకు అందజేసినడివో పొనగంటి రాజు

- పాలసీ చేసిన పది రోజులకే క్లెయిమ్ చేసిన ఎల్ఐసి



**జమ్మికుంట ఆగస్టు 26 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇటీవల ధర్మారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ సలీం ప్రమాదవశాత్తు మరణించగా అతని పేరున చేసిన ఎల్ఐసి జీవన్ లాబ్ పాలసీ చేసిన పది రోజులకే ప్రమాదం జరగడంతో క్లెయిమ్ చేసి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును బుధవారం డివో పొనగంటి రాజు ఆధ్వర్యంలో సలీం భార్యకు అందజేశారుఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్లు మాట్లాడుతూ ఎల్ఐసి అంటే నమ్మకం నమ్మకాన్ని మరోసారి నిరూపించుకున్న సంఘటన గా దీన్ని చెప్పుకోవచ్చు. కాబట్టి ప్రజలారా ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ చేసి మీ యొక్క కుటుంబానికి భరోసాగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ సఫియా భాను పాల్గొన్నారు

# మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 25** ప్రజా ప్రతినిధులు తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, నాయకులు , కార్యకర్తలు ఎదుర్కొంటున్న అక్రమ కేసులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చించారు.ప్రజల్లో ధైర్యంగా ఉండి వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని జగన్ సూచించగా, రాప్తాడులో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రకాష్ రెడ్డి తెలిపారు.

# గ్రామంలో కోతుల బెడద

- గ్రామ ప్రజలకు తప్పని ఇబ్బందులు - చర్యలు తీసుకోవాలని వేడుకలు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది గుంపులుగా ఇళ్లలోకి ఆవరణలోకి ప్రవేశిస్తున్న కోతులు ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతోపాటు ఇంటి పైకప్పులు విద్యుత్ తీగలపై సంచరిస్తూ ప్రజలను భయాందోళన గురిచేస్తున్నాయి ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది కోతుల కారణంగా పంటలు కూరగాయలు పండ్లతోటలకు కూడా నష్టం వాటిల్లుతుందని గ్రామస్తులు వాపోతున్నారు అధికారులు స్పందించి కోతుల బెడదను నియంత్రించేందుకు చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# రంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథం పిలుపు



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 26 (ప్రజావాణి న్యూస్)** నియోజకవర్గం లోని మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశ కార్యక్రమం లో టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టిజిఈజెఎసి ఆధ్వర్యంలో 27ఆగస్టు 2026 గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నాం అని అన్నారు. రంగారెడ్డి జిల్లా మేడ్చల్ జిల్లా మరియు హైదరాబాద్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సి అమలు పెండింగ్‌లో ఉన్న డీఏల విడుదల సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జీవో 25 అమలు జీవో 190 ప్రకారం రావాల్సిన అలవెన్సుల చెల్లింపు టిఈటి వెయిటేజీ మార్కుల తగ్గింపు పెండింగ్ ప్రమోషన్లు ఉద్యోగుల ఇతర న్యాయమైన సమస్యల పరిష్కారం వంటి ప్రధాన డిమాండ్ల సాధనకై ఈమహాధర్నాచేపడుతు న్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈసంయుక్త మహాధర్నాకు రంగారెడ్డి మేడ్చల్ మరియు హైదరాబాద్ జిల్లాల ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీజీ ఈజెఎసి నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి తుల్జారామ్, ఉపాధ్యక్షులు యాదయ్య, శ్యామల, కోశాధికారి ప్రభు, గోపాల్, మజహరుల్ల ఖాన్, జిల్లా కౌన్సిలర్లు మోతిలాల్, వెంకట్ నర్సయ్య, రూబీనా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధునిక నూతన విద్యా వ్యవస్థ ను ప్రవేశ పెట్టడం

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రస్తుత తరం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధునిక, నూతన విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ అన్నారు.యాదగిరి దూరదర్శన్ నేషనల్ డిబేట్‌లో మాట్లాడుతూ, నేటి విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలు వారి జీవితాల్లో ఉన్న చీకట్లను తొలగించి, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు.ఈ విద్యా ప్రక్షాళనను స్వాగతించాల్సిన ప్రతిపక్షాలు, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇది ప్రభుత్వంపై చేసే విమర్శ మాత్రమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దశాబ్దాల క్రితం అమలులోకి వచ్చిన పాత విద్యా విధానాలనే కొనసాగించాలని కోరుకోవడం వల్ల యువత అభివృద్ధి, వారి లక్ష్యాలు, వారి బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్.ఆర్. మోహన్ పేర్కొన్నారు.ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు తప్పనిసరి అని, విద్యార్థుల అభ్యున్నతిని అడ్డుకునే రాజకీయాలకు యువత తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతుందని ఆయన అన్నారు.హెచ్.ఆర్. మోహన్ అధికార ప్రతినిధి, ఎస్సీ విభాగం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

# ఘనంగా త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు



**పాశమైలారం, ఆగస్టు 26 (ప్రజావాణి):** పాశమైలారం శ్రీశ్రీశ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాలు ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి. తొలిరోజు నుంచి వివిధ ఆధ్యాత్మిక, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహోత్సవాల్లో భాగంగా గురువారం రెండో రోజు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఆవాహిత దేవతా పూజలు, మండప పూజలు, వివిధ హోమ కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఇక శుక్రవారం నుంచి మూడో రోజు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సుముహూర్తం ఉదయం శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రధాన పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. మహోత్సవాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# శ్రీ మహాంకాళి, శ్రీ పోచమ్మ దేవతల ప్రతిష్ఠా మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నాగోల్ డివిజన్ ఎల్.బి.నగర్ పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీ మహాంకాళి, శ్రీశ్రీ పోచమ్మ దేవతల నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకులు అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి ఆశీస్సులతో, వారి పర్యవేక్షణలో ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నాగోల్ గ్రామంతో పాటు తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ యెగ్గ మల్లేశం కూడా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ రెఫరీ పరీక్షలో హరికృష్ణ,రాజేందర్ రెడ్డి సత్తా

- నేషనల్ కబడ్డీ రెఫరీ టెస్ట్‌లో అర్హత సాధించినందుకు అభినందనలు





**పెద్దపల్లి ఆగస్టు 26 ప్రజావాణి** :కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ రెఫరీ పరీక్షలో పోత్కపల్లి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు (పీడీ) హరికృష్ణ, ఓదెల జడ్పీహెచ్ఎస్ పీడీ కొత్తిరెడ్డి రాజేందర్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పట్ల వారు తీవ్ర సంతోషాన్ని, గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో కబడ్డీ క్రీడకు నిష్పాక్షికంగా సేవ చేసేందుకు తగినంత ఉత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.తన విజయానికి ఎంతోగానో సహకరించిన ఆల్ ఇండియా కబడ్డీ టెక్నికల్ కమిటీ చైర్మన్ జగదీష్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ వీరేశ్, తెలంగాణ టెక్నికల్ కమిటీ కన్వీనర్ అనిల్ లకు హరికృష్ణ, రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కబడ్డీ రంగంలో తాము నిరంతరం ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించిన తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ రావు, పెద్దపల్లి కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తమ గురువులు, కబడ్డీ సంఘాల ప్రతినిధులు, సహచర వ్యాయామ ఉపాధ్యాయులు అందించిన సహకారం, సూచనలే తమను ఈ స్థాయికి చేర్చాయని కొనియాడారు. జాతీయ స్థాయి రెఫరీలుగా అర్హత సాధించిన సందర్భంగా గ్రామీణ, జిల్లా స్థాయిలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ న్యాయమైన తీర్పులు అందిస్తూ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నిరంతరం శ్రమిస్తామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు, తోటి ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

# ఓదెలలో ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- నూతన కార్యవర్గం ఎన్నిక ... విద్యార్థుల సమస్యలపై పోరాటానికి పిలుపు...



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 26 ప్రజావాణి** :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఓదెల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ప్రారంభమై, నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు, ఆందోళనలతో పాటు నిర్మాణాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులను, సమాజాన్ని దేశహితం వైపు నడిపిస్తోందన్నారు. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తూ ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వివిధ ఆయామాల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజాన్ని చైతన్యపరిచే దిశగా ఏబీవీపీ నిరంతరం పనిచేస్తోందన్నారు. జాతీయవాద సిద్ధాంతం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘంలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి అదృష్టమని అన్నారు. విద్యార్థుల సమస్యలను తమ సమస్యలుగా భావించి, వారి తరఫున నిరంతరం ప్రశ్నించే గొంతుకగా కార్యకర్తలు నిలవాలని పిలుపునిచ్చారు. జ్ఞానం, ఐక్యత, క్రమశిక్షణతో జాతీయ పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఓదెల ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం ఏబీవీపీ ఓదెల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఓదెల నగర కార్యదర్శిగా జంబూల అజయ్ ఎన్నికయ్యారు. నగర ఉపాధ్యక్షులుగా నిఖిల్, సాద్, విశాల్, కౌశిక్, నగర సంయుక్త కార్యదర్శులుగా రామ్ తేజ, విష్ణు, వినయ్, అబ్దుల్ రెహ్మాన్ ఎన్నికయ్యారు.నగర కార్యవర్గ సభ్యులుగా గణేష్, రెహ్మావుద్దీన్, యశ్వంత్, మణికుమార్, రాజేష్ ఎన్నిక కాగా, క్రీడల విభాగం కన్వీనర్‌గా శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన నగర కార్యదర్శి జంబూల అజయ్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలతో పాటు ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి విద్యార్థి, కార్యకర్తను సమన్వయంతో ముందుకు నడిపిస్తూ విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, జిల్లా వసతి గృహాల కన్వీనర్ యతీరాజు అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు ఇయ్యలేదని జిమ్ సామాన్లు ఎత్తుకుపోయిండు....!





**రాయికల్, ఆగస్టు 26 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని 7వ వార్డులో గల పెద్ద చెరువు మత్తడి పక్కన కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కులోని పరికరాలు మాయమైన ఘటన కలకలం రేపుతోంది. మున్సిపాలిటీ బిల్లులు చెల్లించలేదనే కారణంతో కాంట్రాక్టర్ పరికరాలను తీసుకెళ్లినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాయికల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మత్తడి వద్ద పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయి. గత కొన్ని నెలలుగా పనులు శరవేగంగా జరిగి తుది దశకు చేరుకున్నాయి.అయితే, బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగిందని, మున్సిపాలిటీ డబ్బులు ఇవ్వడం లేదని ఆగ్రహించిన కాంట్రాక్టర్, తాను అమర్చిన కొన్ని జిమ్ పరికరాలను వాహనంలో తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం ఉదయం వాకింగ్ కు వచ్చిన వారు పరికరాలు లేకపోవడాన్ని గమనించి, వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసారు.

కమిషనర్ మనోహర్ గౌడ్ స్పందన:

ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను వివరణ కోరగా, "కాంట్రాక్టర్ కు మొదటి విడత బిల్లు ఇప్పటికే చెల్లించాం. రెండవ విడత బిల్లు ప్రాసెస్ లో ఉంది. బిల్లు ఆలస్యమైందని ప్రభుత్వ ఆస్తిని తీసుకెళ్లడం సరికాదు. ఒకవేళ పరికరాలను కాంట్రాక్టర్ తీసుకెళ్లినట్లు నిర్ధారణ అయితే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి పరికరాలను తిరిగి అమర్చి పార్కును అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# నల్ల బెల్లం పటిక పట్టుకున్న నెల్లికుదురు పోలీస్

- 2.50 క్విం.బెల్లం,20 కె.జి పటిక కారు స్వాధీనం
- ఒకరు అరెస్ట్ మరొకరు పరారీ:ఎస్సై కరుణాకర్



**ప్రజావాణి,నెల్లికుదురు:**సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం,పటిక, గుడుంబాను పోలీసులు పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ వివరాలను వెల్లడించారు.తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని భూక్య ధాన్య తండాకు చెందిన భూక్య రాజేందర్(కారు డ్రైవర్)ఇంటి వద్ద కారులో చెక్ చేయగా బెల్లం పటిక గుడుంబా లభ్యమైనట్లు తెలిపారు. గుడుంబా తయారీకి ఉపయోగించే సుమారు రూ.30 వేల విలువ గల 2.50 క్వింటాల నల్ల బెల్లం, 20 కిలోల పటిక,5.లీటర్ల సారాయిని గుర్తించి కారు తో సహా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. రాజేందర్ తో పాటు సంబంధిత బెల్లం,పటిక విక్రయించిన మండలం లోని జామ తండా కు చెందిన గుగులోతు నగేష్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. భూక్య రాజేందర్ ను అరెస్టు చేయగా, గుగులోతు నగేష్ పరారీలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

**బెల్లం గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు..**

సారాయి తయారీకి ఉపయోగపడే ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం,పటిక విక్రయిస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గంగారపు కరుణాకర్ హెచ్చరించారు. గుడుంబా అమ్మినా,తయారీకి పాల్పడినా చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.బెల్లం,గుడుంబా విక్రయాలకు సంబంధించిన సమాచారం అందించాలని,ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి వివరాలు బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచుతామన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం అందించి సమాజ హితం కోసం పాటుపడాలని ప్రజలను కోరారు.

# విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట ఆగస్టు 26 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ముందుగా అసోసియేషన్ నూతన అధ్యక్షులు జూపాక శ్రీనివాస చారివారి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలకు తెలుపుతూ మన వెల్ఫేర్ అసోసియేషన్ చాలా పెద్దది ఎందుకంటే నాకు తెలిసి ఎక్కడ కూడా ఇంత స్ట్రెంత్ ఉండదు మీ అందరికీ నేనూ కూడా జమికుంట పట్టణంలో నివసిస్తున్నటువంటి ఒక పౌరుడిగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కానీ మన వెల్ఫేర్ అసోసియేషన్ పరంగా ఏది ఉన్నా కానీ పెన్షన్లు కానీ ఇళ్లు కానీ రోడ్లు కానీ నా వంతుగా ఏ రకంగానైనా మీ అందరికీ తోడ్పడుతానని తెలుపుతూ మీకు సంబంధించిన ఏ పనులు ఉన్న నాకు ఉన్నటువంటి పూర్తి శక్తి నాకున్న పరిధిలో మీ అందరికీ ప్రతి విషయంలో కూడా తోడ్పడతానని తెలియజేస్తూనన్ను ఆహ్వానించిన మీ అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు ఈ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు జూపాక శ్రీనివాస చారిరాజు చారిసంపత్ చారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

● ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ తిరుమల్ జీ



రాయికల్, ఆగస్టు 26 (ప్రజావాణి): పపంచ దేశాలన్నీ నేడు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా దేశం వేగంగా ప్రయాణిస్తోందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ తిరుమల్ జీ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న తిరుమల్ జీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఆడపిల్లలు లవ్ జిహాద్ వంటి మోసపూరిత పరిణామాల బారిన పడకుండా కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో నిత్య శాఖలు నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా తన బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యతతో సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు, రాయికల్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మృతురాలి కుటుంబానికి హరీశ్ రావు చేయూత

● బిజుగ బాల పోచవ్వ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు26 : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బిజుగ బాలపోచవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పందించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. హరీశ్ రావు సూచన మేరకు స్థానిక నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన హరీశ్ రావుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇంగే నరేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర బాబు, మాజీ ఉప సర్పంచి మంగళారపు తిరుపతి, వార్డు సభ్యులు లోకటి సత్తయ్య, వెంకటేశం, ఇంగే అజయ్, గజవెల్లి బన్నీ, పాటు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దోరకుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి..
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం..



సూర్యాపేట జిల్లా,కోదాడ ఆగస్టు 26/ ప్రజావాణి కోదాడ మండలం దోరకుంట సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ప్రాణనష్టం సంభవించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికుల జీవితాలు మార్గమధ్యంలోనే విషాదాంతం కావడం హృదయవిదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఈ అపార విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ సకాలంలో అత్యుత్తమ వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు.

క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

● కుటుంబ సభ్యులకు ధైర్యం.. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా





ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు26 : నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి బుధవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భోజనకారి నాగరాజు, దండు నర్సింహులు, బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందిన అరసం సత్తయ్య, అలాగే నిద్రలోనే మృతి చెందిన రాగిరు నరేందర్ కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్న దేవులపల్లి యాదగిరి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యంతో ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, గౌరబోయిన సంపత్‌కుమార్, రాగుల కనకయ్య, ఐలేని యాదగిరిగౌడ్, కందికట్ల రాజు, దేవులపల్లి ప్రసాద్, ఎండీ అజాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు. తమ కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పిన ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరికి మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏజెన్సీ చుట్టాలను జీవోలను విస్మరిస్తున్నా? గూడూరు సిడిపిఓ జిల్లా సంక్షేమ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి

● ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగ నాగేశ్వరరావు దొర



గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 26. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని కొమరం భీం సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలు, గ్రామాలలో శిశు సంక్షేమ శాఖ లో టీచర్, ఆయా పోస్టులలో ఏజెన్సీ ఆదివాసులకు కాకుండా! జనరల్ కేటగిరీలో నోటిఫికేషన్ జారీ చేస్తూ.. అక్రమాలకు పాల్పడుతున్న సిడిపిఓ జిల్లా సంక్షేమ అధికారి పై, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడం దెబ్బ డిమాండ్ చేస్తుందని, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడిగ నాగేశ్వరరావు దొర అన్నారు. సెప్టెంబర్ 7వ తేదీన ఆదివాసీలు అందరూ ముట్టడికి లక్షలాది మంది తరలిరావాలని పిలుపును ఇస్తూ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ?, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ఏరియాలలో చట్టాలకు, జీవోలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం కావాలని మహబూబాబాద్ జిల్లాలోని ఆదివాసులు సెప్టెంబర్ 17 తారీఖున, మహబూబాబాద్ జిల్లాలో అన్ని మండలాలు రోడ్లపై రాస్తారోకో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సునీల్, మండల ఉపాధ్యక్షుడు పడిగ మల్లేష్, పడిగ ప్రభాకర్, పడిగ వెంకన్న, జోగ సారంగం, జోగ నరేష్, ముయ్యబోయిన సారయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బీర్కూర్‌లోని సాహెబ్‌రావు ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



బీర్కూర్: బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బీర్కూర్‌లోని సాహెబ్‌రావు ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడు బోయిన శంకర్‌తో పాటు ఫోరం సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఫోరం అధ్యక్షుడు బోయిన శంకర్, ఉపాధ్యక్షురాలు బాన్సువాడ మానవ్వ, ప్రధాన కార్యదర్శి దేవిసింగ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అప్పారావు, నాగరాజా కుమారి, సునీత, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంపై నాయకులు, కార్యకర్తలు చర్చించారు.

# కష్టం కదిలిస్తే.. సమ్మయ్య గౌడ్ ముందుంటారు!

- ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపన్నహస్తం.. కన్నీటి వేళ భరోసా మాట.
- రూ.4 వేల ఆర్థిక సాయం.. రెండు కుటుంబాలకు చెరో క్వింటా బియ్యం అందజేత.
- విషాదం తెలిసిన వెంటనే స్పందన.. బాధితుల ఇళ్లకే వెళ్లి పరామర్శ.
- పిల్లల భవిష్యత్‌కు అండగా ఉంటానంటూ ధైర్యం.. ఉప్పరపల్లిలో మానవీయతకు నిదర్శనం.
- డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పరామర్శ.









కేసముద్రం ఆగష్టు 26,ప్రజావాణి.నాయకుడంటే ముందుండి నడిపించడమే కాదు.. కష్టం వచ్చినప్పుడు ప్రజల పక్కన నిలబడటమూ! ఆపదలో ఉన్న కుటుంబం తలుపు తట్టినప్పుడు పలకరించే మనసు.. కన్నీటి వేళ ఓదార్పు ఇచ్చే మాట.. అవసరమైనప్పుడు చేతనైన సాయం అందించే గుణం.. ఇవే ప్రజల మనసుల్లో నాయకుడికి ప్రత్యేక స్థానం కల్పిస్తాయి. ఉప్పరపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపిన మానవీయ స్పందనకు ఇదే నిదర్శనంగా నిలిచింది. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పలుస మౌనిక ఇటీవల వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిన సమయంలో గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. భర్తను కోల్పోయిన కుటుంబానికి ఇద్దరు పిల్లలు ఉండటంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ విషయం స్థానిక నాయకులు, వార్డు సభ్యుల ద్వారా తెలుసుకున్న సమ్మయ్య గౌడ్ ఆలస్యం చేయకుండా స్పందించారు. "ఆ కుటుంబానికి ఇప్పుడు కావాల్సింది రాజకీయ మాటలు కాదు.. అండ" అనే విధంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ముందుకొచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్‌తో కలిసి కుటుంబాన్ని పరామర్శించి, సభ్యులను ఓదార్చారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు.

**సాయంతో పాటు.. భవిష్యత్‌పై భరోసా.**

బాధిత కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సాయంతో పాటు క్వింటా బియ్యం అందించారు. అయితే అక్కడితో ఆగకుండా మౌనిక పిల్లల భవిష్యత్‌పై ప్రత్యేకంగా ఆరా తీశారు. చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందించిన సాయం కన్నా.. ఇచ్చిన భరోసానే కుటుంబానికి కొంత ధైర్యాన్ని నింపింది అన్న భావన అక్కడ కనిపించింది. అదే గ్రామానికి చెందిన ఆకుల వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్నీ సమ్మయ్య గౌడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితిని తెలుసుకుని క్వింటా బియ్యాన్ని అందించారు.

**రాజకీయాలకు అతీతంగా.. మానవత్వమే ముందు.**

ప్రజా జీవితంలో రాజకీయ కార్యక్రమాలు ఎంత ముఖ్యమో.. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం కూడా అంతే ముఖ్యమనే సందేశాన్ని ఈ పరామర్శలు చాటుతున్నాయి. బాధిత కుటుంబాల వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితులను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో తన వంతు సహాయం అందించడం ద్వారా సమ్మయ్య గౌడ్ స్థానికంగా మానవీయ స్పందనకు గుర్తుగా నిలిచారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బాధిత కుటుంబాలకు సమ్మయ్య గౌడ్ అందించిన భరోసా మాటలు వారి కుటుంబ సభ్యుల్లో ధైర్యాన్ని నింపాయి. ముఖ్యంగా చిన్నారుల చదువు విషయంలో ఇబ్బందులు ఎదురైతే తమను సంప్రదించాలని చెప్పడం ద్వారా బాధ్యత కేవలం పరామర్శతో ముగియదనే సంకేతం ఇచ్చారు.

# రామంతాపూర్ బగాయత్ కేసిఆర్ నగర్ లో పేరుకు పోయిన చెత్త

● వెంటనే తొలగించాలి ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) రామంతాపూర్ బగాయత్ ప్రాంతంలోని కేసిఆర్ నగర్ దగ్గరలో రహదారులపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రాంతంలో పరిశుభ్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెత్త సేకరణ పనులను క్రమం తప్పకుండా నిర్వహించి, రోడ్లపై చెత్త పేరుకుపోకుండా చూడాలని అధికారులతో పాటు రాంకీ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామంతాపూర్ బగాయత్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. బడ్ల నుండి కింద పోయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

## జలగం శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెద్దవంగర ఆగస్టు 26 ప్రజావాణి.** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పెద్దవంగర మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన జలగం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని పారిజాత సురేష్ . ఈ కార్యక్రమంలో ఆనపురం శ్రీనివాస్, ఈదురు వెంకటేశ్వర్లు చిలుక సంపత్, జలగం సతీష్, జలగం పవన్, జలగం నాగరాజు, పరశురాములు మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు వెల్లువెత్తినా చర్యలు శూన్యం!

- ప్రైవేటు పాఠశాలపై ఆరోపణలు..
- అధికారుల స్పందనపై ప్రజల్లో ప్రశ్నలు

**భిక్కనూర్ , ఆగస్ట్ 26 ( ప్రజావాణి ):** మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాల వ్యవహారంపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాలపై ఫిర్యాదు చేసిన అనంతరం కూడా సంబంధిత మండలాధికారి పాఠశాల యాజమాన్యంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఫిర్యాదులు ఎదుర్కొంటున్న సంస్థ యాజమాన్యంతో అధికారిక బాధ్యతలకు విరుద్ధంగా కనిపించే సత్సంబంధాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

**అధికారుల ప్రతిష్టకు భంగం?**




ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. అయితే ఫిర్యాదులు వచ్చినా చర్యలు కనిపించకపోవడం అదే సమయంలో సంబంధిత యాజమాన్యంతో అధికారులు సన్నిహితంగా మెలగుతున్నారనే ఆరోపణలు రావడం అధికార యంత్రాంగం ప్రతిష్టను దెబ్బతీసే పరిస్థితికి దారితీస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వం అంటే భయం లేదా.. ప్రజలు అంటే విలువ లేదా?**

ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు ఫిర్యాదుల విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. "ప్రభుత్వానికి భయం లేదా? ప్రజల సమస్యలకు విలువ లేదా?" అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాల్సిన అధికారులు వ్యవహరించే తీరు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తుందనే చర్చ కూడా సాగుతోంది. ఫిర్యాదులపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సంబంధిత పాఠశాలపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు, ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అదే విషయాన్ని అధికారికంగా వెల్లడించడం ద్వారా ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ముత్తారం మండలంలో సునీల్ రెడ్డి పర్యటన





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ముత్తారం మండలంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి జిల్లెల్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి సహిత నవగ్రహ మందిర నిర్మాణం భూలక్ష్మి మోహాలకి శిలా విగ్రహ యంత్ర ప్రతిష్టాపన త్రయోదశ మహోత్సవంలో పాల్గొన్నారు మరియు సీతంపేట మాజీ సర్పంచ్ గంగుల రాజ లింగు కుమారుడు గంగుల శ్రీనివాస్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు అలాగే రావులపల్లి గ్రామంలో దేని వేణ రాజమల్లు 11వ రోజు కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని రకాలుగా తోడుంటాను అని చెప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఎస్కే నిషాన్ సీనియర్ నాయకులు లింగన్నపేట అశోక్ పులి గంటి రాయమల్లు తమ్మిశెట్టి నరేష్ తమ్మిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు

## సోనియా గాంధీ నగర్‌లో ఫేజ్-2 లో సీసీ కెమెరాల ప్రారంభం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్-2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. కాలనీ ప్రజల భద్రత, రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాలనీలో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమన్నారు ఈ సందర్భంగా కాలనీ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్



ప్రతినిధులు, కాలనీ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం: సర్పంచ్ పోలనేడి నరసమ్మ

- గుడి మల్కాపురంలో ఎస్ హెచ్ జి భవన నిర్మాణ శంకుస్థాపన?

**చింతలపాలెం ఆగస్టు 26** మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామంలోమహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో స్వయం సహాయక సంఘాల నూతన భవన నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పోలనేడి నరసమ్మ శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, పునాది రాయి వేశారు.?ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేయాలనే సంకల్పంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవనం అందుబాటులోకి వస్తే పొదుపు సంఘాల సభ్యులకు సమావేశాలు, కుటీర పరిశ్రమల శిక్షణ తరగతులు మరియు అవగాహన సదస్సులు నిర్వహించుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో మహిళా సాధికారత సాధనకు పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, గ్రామ ప్రముఖులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

- టిజియుఎస్ జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు



**జగిత్యాల, ఆగస్టు 26 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 27న గురువారం రాష్ట్ర ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను ఉద్యోగులు ,ఉపాధ్యాయులు, కార్మికులు,పింఛనుదారులు, గెజిటెడ్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు,కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు పిలుపునిచ్చారు. ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న 64 సమస్యల పరిష్కారంలో భాగంగా పిఆర్సి అమలు,డిఎ, సిపిఎస్ రద్దు, ఇహెచ్ఎస్, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు."అందరు వెళ్తున్నారు కదా నేను ఒక్కరినే వెళ్లకపోతే ఏమవుతుంది? సమస్యలు పరిష్కారమైనప్పుడు నాకు కూడా ప్రయోజనం కలుగుతుంది" అనే వ్యక్తిగత ఆలోచనను పక్కన పెట్టాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని నూనావత్ రాజు కోరారు. మన హక్కుల కోసం,మన భవిష్యత్తు కోసం,మన సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులంతా ఐక్యంగా కదిలి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి: తుమ్మల పాండురంగారెడ్డి

- 29న అమీన్‌పూర్‌లో బీఆర్ఎస్ మహాధర్నా..
- హరీష్‌రావు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో పోరుబాట

**అమీన్‌పూర్, ఆగస్టు 26 (ప్రజావాణి):** అమీన్‌పూర్ పరిధిలో 22ఏ నిషేధిత జాబితాలో భూములను చేర్చడంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 22ఏ నిర్ణయం కారణంగా నిజమైన భూ హక్కుదారులు, ప్లాట్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూములను వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమీన్‌పూర్ పరిధిలోని సుమారు 75 శాతం కాలనీల ప్రజలు 22ఏ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. 200కు పైగా సర్వే నంబర్లలోని 600 ఎకరాలకు పైగా భూములు నిషేధిత జాబితా ప్రభావంలోకి రావడంతో వందలాది కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని తెలిపారు.

**అన్ని అనుమతులు ఉన్నా 22ఏలో ఎలా?**

గతంలో హెచ్ఎండీఏ, హుడా అనుమతులతో ఏర్పాటైన లేఅవుట్లను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని పాండురంగారెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ప్రజల్లో ఆందోళన నెలకొన్న సమయంలో 22ఏ పేరుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.

నారాయణరావు లేఅవుట్‌కు సంబంధించి 40 నుంచి 50 సర్వే నంబర్లపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన పాత కేసులను ప్రస్తుత భూములపై చర్యలకు ప్రాతిపదికగా చూపడం సరికాదని



అన్నారు.

**రెండు ఎకరాల వివాదానికి 12 ఎకరాలపై ఆంక్షలా?**

సర్వే నంబర్ 157లోని చక్రపురి కాలనీలో ఇద్దరు రైతుల మధ్య కేవలం రెండు ఎకరాల భూమికి సంబంధించిన వివాదం ఉంటే, మొత్తం 12 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల నిర్దోషులైన భూ యజమానులు నష్టపోతున్నారని ఆరోపించారు. గతంలో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించిన భూములను సైతం ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

**బాధితులకు బీఆర్ఎస్ అండ**

అమీన్‌పూర్‌కు చెందిన 22ఏ బాధితులు ఇప్పటికే తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి తమ సమస్యలను వివరించారని పాండురంగారెడ్డి తెలిపారు. బాధితులకు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని హరీష్‌రావు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ సమస్యను పరిశీలిస్తామని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం



కాకపోతే కలెక్టరేట్ ముట్టడికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. 22ఏ సమస్య పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**29న నవ్య సర్కిల్ వద్ద మహాధర్నా**

22ఏ బాధితులకు అండగా ఈ నెల 29న అమీన్‌పూర్‌లోని నవ్య సర్కిల్ (గ్రీన్‌ఫీల్డ్) వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు. బీరంగూడ, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, అమీన్‌పూర్ తదితర ప్రాంతాల కాలనీవాసులు, సిటిజన్లు, 22ఏ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బాశెట్టి క్రిష్ణ, పటోళ్ల కల్పన ఉపేందర్‌రెడ్డి, బిజిలి రాజు, గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, మాజీ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకులు రుశ్వంత్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పర్యటనకు ఎంపిక



**రాయికల్, ఆగస్టు 26 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయన పర్యటనకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 19 నుండి 26 వరకు సింగపూర్ దేశంలో జరిగే ఈ పర్యటనలో అక్కడ అమలవుతున్న ఉత్తమ బోధనా విధానాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా విద్యాధికారి రాము, రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు, మండల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**ప్రజావాణి ఆగస్టు 26** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడి తల ప్రణవ్ ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పేదల కోసం పరితపించే ప్రభుత్వం మాది అని మాట్లాడుతూ పేదోళ్ల సొంతింటి కాలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరనైంది అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రణవ్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**రేగొండ మండలం రిపోర్టర్ ఆగస్టు 26 (మన ప్రజావాణి):** -భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జానపద కళలు పల్లెల్లోని సమస్యలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ఆనందాన్ని, చైతన్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జానపద, సాంస్కృతిక కళాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. నిరుపేద జానపద కళాకారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కళాకారులకు ముందుగా అందేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి కళాకారుల పట్ల ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాకారులకు అవసరమైన రాయితీలు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు, మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రేగొండ మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన- ఎమ్మెల్యే జీఎస్సార్...





**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 26 (మన ప్రజావాణి ):**-ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో దమ్మన్నపేట,దుంపుల్లపల్లి, రేగొండ గ్రామాల రైతు వేదికలలో ఒ మడత పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి ఆడబిడ్డగా వధువు మెడలో తాళి కట్టిన కల్వకుంట్ల కవిత

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ముదిరాజ్ సంప్రదాయం ప్రకారం ఆడబిడ్డగా వివాహం జరిపించిన కవిత తెలంగాణ రక్షణ సేన నాయకుడు తన వివాహం పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా జరగాలని ఆకాంక్షించాడు. తన ఇంటి ఆడబిడ్డ హోదాలో ఉండి పెళ్లి చేయాలని కోరాడు. ముదిరాజ్ సంప్రదాయం ప్రకారం పెళ్లికూతురు మెడలో తాళి కట్టాలని కోరాడు. పార్టీ నాయకుడి ఆకాంక్షను గౌరవించి ముదిరాజ్ ఇంటి ఆడబిడ్డగా మారి ఆ నాయకుడి ఆకాంక్షను నెరవేర్చారు కల్వకుంట్ల కవిత. ఈ వేడుకకు ఈసీఐఎల్ కీసర క్రాస్ రోడ్డులో ఆరాధ్య కన్వేషన్ వేదికగా నిలిచింది. యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన బాషబోయిన బాలప్రసాద్ తెలంగాణ రక్షణ సేన నాయకుడు. తెలంగాణ జాగృతిలోనూ క్రియాశీలంగా పని చేశాడు. బాలప్రసాద్ కు సీతాఫల్ మండికి చెందిన శివానితో వివాహం నిశ్చయం అయింది. బుధవారం ఉదయం బాలప్రసాద్ శివాని వివాహ ముహూర్తం కాగా తనకు అక్కాచెల్లెళ్లు లేకపోవడంతో బాలప్రసాద్ కోరిక మేరకు వారి ఇంటి ఆడబిడ్డగా కవిత వ్యవహరించారు. ముదిరాజ్ కులాచారం ప్రకారం వరుడు వధువుకు తాళి కట్టే ముందు ఆడపడుచుతో పసుపు కొమ్ముతో మూడు ముళ్ళు వేయిస్తారు. వారి సంప్రదాయం ప్రకారం కవిత గౌరీ పూజలో పాల్గొని వధువు శివాని మెడలో పసుపు కొమ్ముదారంతో మూడుముళ్లు వేశారు. ఉంగరపు వేలుకు ప్రదానపు ఉంగరం తొడిగారు. ఒడిబియ్యం పోసి పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం బాలప్రసాద్ శివాని మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. ఈ వేడుకలో బాలప్రసాద్ తల్లిదండ్రులు స్వరూప బాలకృష్ణ, సోదరుడు నాగరాజు, తెలంగాణ రక్షణ సేన నాయకులు పాల్గొన్నారు.

# మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలోని హుండీల లెక్కింపు





**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 26 (ప్రజావాణి)**శ్రీశైలం దేవస్థానంలోనిహుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,88,89,846/-లు నగదు రాబడిగా లభించింది.

కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో ( 22.07.2026 నుండి 25.08.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 87 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 250 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 540 - యుఎస్ఏ డాలర్లు, 1610-- యు.ఏ.ఇ దిర్హమ్స్, 20 - సింగపూర్ డాలర్లు, 140 -- ఇంగ్లాండు పౌండ్స్, 21 -- మలేషియా రింగిట్స్, 10 -- సౌదీరియాల్స్, 109- బహ్రైన్ దినార్, 100 -- ఓమన్ బైసా, 5 -- ఓమన్ రియాల్స్ మొదలైనవిఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు , ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీమతి ఉప్పుటూరి సుబ్బలక్ష్మి, శ్రీమతి. పి.యు. శివమ్మ పర్యవేక్షించారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం లో ప్రతిష్ఠ మహోత్సవం

● పాల్గొన్న ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న మరకత లింగ సహిత దేవతా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్వాహకులు, వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా భక్తుల కోసం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాల గురించి ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో, భక్తిశ్రద్ధలతో దేవాలయ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

# పదహారు చింతల ఉపసర్పంచ్‌ను పరామర్శించిన బొట్ల కార్తీక్



**చెన్నారావుపేట ఆగస్టు 26 ప్రజావాణి** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండా ఉపసర్పంచ్ బానోత్ రమేష్ నాయక్‌ను బుధవారం ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పరామర్శించారు.?రమేష్ నాయక్ స్వగృహానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దండ నరేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోట ప్రమోద్, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ సంపత్, అధికార ప్రతినిధి మేకల రమేష్ యాదవ్, నర్సంపేట, గీసుకొండ, నెక్కొండ మండలాల అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్, జన్ను సుధాకర్, బానోతు నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుప్పాల శ్రీనివాస్, ఇతర నాయకులు మెరుగు బాబు, రవి, అన్వేష్, హరీష్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్... పక్కా మాస్

- వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్
- 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా..?
- ఒక్క రోడ్డయినా వేశారా..?
- అభివృద్ధిపైన చర్చకు రెడీ
- ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి...
- ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు
- నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు
- ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం
- పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే
- నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు
- ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను : మంత్రి సవిత
- గోరంట్ల మండలంలో రూ.250 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**అనంత పురం బ్యూరో ఆగస్టు 26 ప్రజా వాణి** తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రాస్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ.2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్దిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా..

'నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోయేది... నా గురించి పెనుకొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువుకైనా కాఫీ సాగునంపుతా... ఇదీ నా నైజం... నా కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు' అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గమైనా, ధర్మవరమైనా, పులివెందులైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు.

ఏటా డీఎస్సీలు నిర్వహిస్తాం

అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించలేదని మంత్రి సవిత మండిపడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒక డీఎస్సీని కూడా జగన్ నిర్వహించలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఆ డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జగన్ కడుపు మంట తీర్చుకుంటున్నారన్నారు. ఇకపై ఏటా డీఎస్సీలు నిర్వహించి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్లు కూడా జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతామని తెలిపారు. 2014-19లో పులివెందులకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదేనన్నారు. ఇపుడు పులివెందులకు తాడునీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని మంత్రి సవిత తెలిపారు.

స్థానికం'లో కూటమికే పట్టంకట్టండి...లి

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నారావుపేట ఆగస్టు 26 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం భోజేరువు గ్రామంలో సర్పంచ్ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ, కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 6 కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యాన్ని అందిస్తోందన్నారు. రేషన్ కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువవుతాయని, ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దబోయిన ఎల్లయ్య, జిపిఓ నరేందర్, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు శైలజ, రమేష్, రాజు, సుమలత, మహేందర్, డీలర్ శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి..కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట ఆగస్టు 26 ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సొసైటీ డైరెక్టర్ సిద్ధన రమేష్, సొసైటీ చైర్మన్లు భూక్యా గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోనీ ఉప్పరపల్లి, లింగగిరి, తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తోందని తెలిపారు. వైఎస్సార్ ఆనాడు రేషన్ కార్డులు అందిస్తే, నేడు ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి కార్డులు ఇస్తూ సంక్షేమ పథకాలను మరింత సులభంగా చేరువ చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కొత్తవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంటలోని మురికి కాలువలలో ఉన్న దోమలను తరిమి కొట్టే కార్యక్రమం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఆగస్టు 26 (ప్రజావాణి)** సున్ని పెంట గ్రామంలోని దోమల మందు పిచికారి మలేరియా అధికారి చిమ్మె చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు ఏసీఎం 5% సుండి పెంట గ్రామంలో జరుగుతుంది సాధారణ పిచికారి సంవత్సరములో జూన్ మాసం మరియు ఆగస్టు మాసం లో జరుగునుఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ సహకరించగలరు మరియు ఈ నెల 31 వరకు ఈ కార్యక్రమం జరుగును మిగిలిన ప్రతి ఒక్కరు కూడా సహకరించవలసినదిగా కోరడమైనది ప్రతి ఒక్కరు మాక్సిమం సహకరించినారు మన గ్రామంలో సబ్ యూనిట్ అధికారిఅన్నెము వెంకట కృష్ణారెడ్డి ఆధీనంలో చేయించుచున్న కార్యక్రమం వీటివలన దోమ కాటు జ్వరాలు మలేరియా చికెన్ గునియా డెంగ్యూ ఫైలేరియా మెదడువాపు ఇటువంటి వ్యాధులు రాకుండా నివారణ కార్యక్రమం మరియు కీటకాలను నిర్మూలించడానికి జరుగుతున్నటువంటిది కార్యక్రమం నకు గ్రామంలో ప్రతి ప్రతి ఒక్క గృహము సహకరించవలెను ఈ కార్యక్రమంలో తపెరుమాళ్ళ రవి ప్రకాష్ వెంకటన్న బాల నరసయ్య నాగులు రాములు నాయక్ సహకార సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు

# షాక్ పుట్టిస్తున్న ఆర్టీఐ జవాబు... వెలుగులోకి 'నామ్‌కే వాస్తే' తనిఖీల భాగోతం!: ఏఓ నిర్లక్ష్యంపై ఉప్పెనలా ఎగిసిపడుతున్న ప్రజాగ్రహం!

**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 26 (ప్రజావాణి):** మండల వ్యవసాయ అధికారి (ఏఓ) లీలలు ఒక్కొక్కటిగా బయట పడుతుండటంతో రైతాంగం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. మండలంలో విచ్చలవిడిగా అక్రమంగా విక్రయిస్తున్న బయో ఉత్పత్తులు, నిషేధిత గడ్డి మందులు మరియు నకిలీ ఎరువుల దందాపై సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరిన వివరాలకు సదరు అధికారి ఇచ్చిన అరకొర జవాబు అధికారుల అక్రమాలను, నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేసింది. రైతులకు సమాధానం చెప్పలేక, చట్టపరమైన ప్రశ్నలను పూర్తిగా దాటవేస్తూ ఏఓ ఇచ్చిన లేఖతో ఆయన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. అంతేకాకుండా, మండలంలోని ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలపై క్షేత్రస్థాయిలో నిజమైన తనిఖీలు నిర్వహించకుండా కేవలం 'నామ్‌కే వాస్తే'గా షాపుల ముందు ఫోజులిస్తూ కాలక్షేపం



చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. షాపుల్లో అసలు ఎంత స్టాక్ ఉందో చెక్ చేయకుండా, పిఓఎస్ మిషన్ల లెక్కలను, గోడౌన్లలోని యూరియా, కాంప్లెక్స్ బస్తాల నిల్వలను సరిచూడకుండా దాటవేస్తుండటం వెనుక ఉన్న అసలు కారణమేంటని ప్రజలు నిలదీస్తున్నారు. ఏఓ నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను దోచుకుంటున్నారని మండిపడుతున్నారు. అడిగిన రికార్డులు ఇవ్వకుండా సమాచారాన్ని కప్పిపుచ్చే యత్నం చేసిన మండల వ్యవసాయ అధికారిపై ఉన్నతాధికారులకు విచారణ కోరుతూ అప్పీల్ చేయడంతో పాటు, ఈ 'నామ్‌కే వాస్తే' తనిఖీల భాగోతంపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి (డి ఏ ఓ) తక్షణమే శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్థానిక ప్రజలు, రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# నూతన ఇందిరమ్మఇంటిని గృహప్రవేశం



**భిక్కనూర్ , ఆగస్టు 26 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్ల బాపురెడ్డి, బత్తిని రాజేందర్, గ్రామ వార్డు సభ్యులు వడ్డే శశికుమార్, పనస రాజు, సులోచన రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# నూతన వధూవరులకు అమీనాబాద్ సహకార సంఘం నేతల ఆశీస్సులు



**చెన్నారావుపేట ఆగస్టు 26 ప్రజావాణి** చెన్నారావుపేట మండలము లోని ?కోనాపురం గ్రామానికి చెందిన అమీనాబాద్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ అణువుల రవి-రాధిక దంపతుల ద్వితీయ కుమార్తె ఉదయశ్రీ వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి అమీనాబాద్ సహకార సంఘం మాజీ చైర్మన్ మురహరి రవి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ వెల్లి మల్లయ్య, డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి,స్థానిక నాయకులు, గ్రామస్తులు హాజరై నవదంపతులకు దీవెనలు అందజేశారు.

# పాఠశాలలో కులం పేరుతో దూషణపై కేసు

**తవణంపల్లి, ఆగస్టు 26:** అరగొండ గ్రామంలోని బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను కులం పేరుతో దూషించి అవమానపరిచినట్లు వచ్చిన ఫిర్యాదుపై తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నం. 53/2026గా SC & ST (POA) Act సెక్షన్ 3(1)(r)(s) కింద కేసు నమోదైంది. ఫిర్యాదుదారు ఖ. రఘు తెలిపిన వివరాల మేరకు, ఆయన కుమారుడు ఖ. లారన్ 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 20న పాఠశాలలో ప్రార్థనా కార్యక్రమం జరుగుతున్న సమయంలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ SC/ST విద్యార్థులను కులం పేరుతో దూషించి అవమానపరిచినట్లు ఆరోపించారు. దీనిపై రఘు 26న తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 26 ( ప్రజావాణి న్యూస్)**లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడు తున్నాయిఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతా యని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బల్లా పల్లవి





**అనంత పురం బ్యూరో ఆగస్టు 26 మన ప్రజా వాణి** అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళ్యాణ్ దుర్గం లోసోదరుడు యోగి, ఝాన్సి దంపతుల ఇంటికి వెళ్లి, వారి చిన్నారి పాపను చూసి ఆత్మీయంగా పలకరించడం జరిగింది. చిన్నారికి సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ఛాంబర్ లో మిలాద్ ఉన్, నబి సందర్భంగా ముస్లిం సోదరులు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి నీ సత్కరించారు. నైతిక విలువలు పెంపొందించే పుస్తకాలను అందించారు. ముస్లిం సోదరులకు సోదరీమణులకు బల్లా పల్లవి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణి వార్త కథనానికి స్పందన

- రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తు సమస్యకు పరిష్కారం




**రాయికల్, ఆగస్టు 26 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలోని అవ్వ చెరువు వద్ద ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు నుంచి అదనపు నీరు రోడ్డుపై నిలిచి బురదగా మారడంతో "ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి" అనే శీర్షికన "ప్రజావాణి దినపత్రిక"లో ప్రచురితమైన వార్తా కథనానికి సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించారు. సంఘటన స్థలానికి చేరుకుని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. రోడ్డుపై నిలిచిన నీటిని అవ్వ చెరువులోకి మళ్లించేందుకు పైపు వేసి, పైపుపై కంకర డస్టు పోసి రాకపోకలకు అనుకూలంగా మార్చారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బందికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో "ప్రజావాణి దినపత్రిక" కీలకపాత్ర పోషించిందని వాహనదారులు, గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలోరాంప్ పథకంతో మార్కెట్ ఆర్థిక అవకాశాలపై అవగాహన సదస్సు

- రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరిఫ్ ఖాన్ కేవీకే హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు







**జమ్మికుంట ఆగస్టు 26 (ప్రజావాణి)**జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోరైజింగ్ యాక్సిలరేటెడ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ పథకం కింద యాక్సెస్ టు మార్కెట్ అండ్ ఫైనాన్స్అనే అంశం పై బుధవారం రోజున ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారుఈ సందర్భంగా రైతులు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రతినిధులు గ్రామీణ వ్యాపారవేత్తలకు మార్కెట్ అవకాశాలు ఆర్థిక వనరులు రుణ సదుపాయాలు వ్యాపారాభివృద్ధి పై నిపుణులు అవగాహన కల్పించారుచిన్న వ్యాపారాల స్థాపన విస్తరణ మార్కెట్ అనుసంధానత ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి ముఖ్యాంశాలపై పలు సూచనలు చేశారు అదేవిధంగా వ్యవసాయ వ్యర్థాల నుంచి పైరోలిసిస్ ప్రక్రియ ద్వారా బయోచార్ తయారీ దానిని నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచే సాయిల్ అమెండ్‌మెంట్‌గా వినియోగించే విధానాలపై శిక్షణ ఇచ్చారు గ్రామీణ యువత రైతులు విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చిన ఈ కార్యక్రమంలోరిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరిఫ్ ఖాన్ కేవీకే హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు ఇతర శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# అంబేద్కర్ అభయహస్తం హామీలను వెంటనే అమలు చేయాలి

- హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం:
- దళిత, గిరిజన, ఆదివాసీ జేసీసీ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 26** (కమాన్ ప్రెస్ క్లబ్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని దళిత, గిరిజన, ఆదివాసీ జేఏసీ నాయకులు బొంకూరి సురేందర్ సన్ని, కండెల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హామీలను విస్మరిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి కేబినెట్ సమావేశంలోనే హామీలను అమలు చేస్తామని ప్రకటించి, మూడేళ్లు గడుస్తున్నా వాటిని ఆచరణలోకి తీసుకురాకపోవడంపై జేఏసీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో 'చాయ్ పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సంప్రదాయబద్ధంగా ఎరుకల నాంచారమ్మను 'సోది' అడగడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, 2023 ఆగస్టు 26న చేవెళ్ల కేవీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ప్రకటించిందని గుర్తుచేశారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, మూడు ఎస్సీ, మూడు ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని సహా మొత్తం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. అంబేద్కర్ అభయహస్తం డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొంగు వెంకటేష్ గౌడ్, కండెల పెద్ద వెంకటేష్, మద్దెల భవాని, కళ్లేపల్లి రవి, వనం గంగయ్య, మిట్టపెల్లి రాధిక, వనం పుల్లయ్య, మిక్కిలి సుంకయ్య, జగన్నాధం మహేష్, జగన్నాధం శేఖర్, మ్యారడి అంజయ్య, వనం కావేరి, వనం లలిత, వనం పద్మ, మద్దెల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌకొండ పోచమ్మ తల్లి గుడి మాన్యం భూమి వివాదం

- పంచాయితీలు, పోలీసుల హెచ్చరికలు చేసినా కొలిక్కిరాని సమస్య.. గ్రామస్తుల ఆవేదన










**నడి కూడా ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 26** నడికూడ: కౌకొండ గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయ మాన్యం భూమి వివాదం రోజురోజుకూ ముదురుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు గ్రామ పెద్దలు పంచాయితీలు నిర్వహించడంతో పాటు, గతంలో పనిచేసిన ఎస్సైలు, ప్రస్తుతం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సైతం సమస్యను తీవ్రతరం చేయవద్దని హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు రావడం లేదని స్థానికులు చెబుతున్నారు.

స్థానికుల వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 29/2లో 2 ఎకరాల 16 గుంటలు, సర్వే నంబర్ 25/ూలో 12 గుంటల భూమి ఉన్నట్లు చెబుతున్నారు. వీటికి ఆనుకుని పోచమ్మ తల్లి ఆలయానికి చెందిన సుమారు 30 గుంటలకు పైగా మాన్యం భూమి ఉన్నట్లు గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. పూర్వకాలంలో దొరగారు ఆలయానికి ఈ భూమిని దానంగా ఇచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

**హెచ్చరికలు చేసినా.. తీరు మారదా?**

ఆలయ మాన్యం భూమి విషయంలో గ్రామంలో పలుమార్లు పంచాయితీలు నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు అంటున్నారు. పోలీస్ అధికారులు సైతం పలుమార్లు హెచ్చరించినప్పటికీ గ్రామస్తుల అభిప్రాయాలను, ఆలయానికి సంబంధించిన అంశాన్ని లెక్కచేయకుండా దురుసుగా వ్యవహరించడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి.

'గుడి మాన్యం భూమి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం లేదా?' అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయానికి సంబంధించిన భూమిని కాపాడటంలో జాప్యం జరిగితే భవిష్యత్‌లో సమస్య మరింత పెద్దదయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు?**

గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత--భాస్కర్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి గ్రావెల్ రోడ్డు వేయించడం, బోరు ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ మాన్యం భూమి వివాదం పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఆలయ భూముల పరిరక్షణ విషయంలో 'గుడి మాన్యం భూమి కూడా ప్రభుత్వ, దేవాదాయ పరిరక్షణ పరిధిలోకి రాదా?' అని భక్తులు నిలదీస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.

**రాజకీయ జోక్యం లేకుండా పరిష్కరించాలి**

ఈ వివాదానికి రాజకీయ రంగు పులుముకోకుండా, ప్రజాప్రయోజనం మరియు ఆలయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసుల హెచ్చరికలు, గ్రామ పెద్దల పంచాయితీలు జరిగినా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, పోచమ్మ తల్లి ఆలయ మాన్యం భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి భూమిని పరిరక్షించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గంగాధరలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక

**గంగాధర:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం మండల ఇన్‌చార్జి చిలుముల రాజయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ నాయకులు రుద్రారం రామచంద్ర మాదిగ సమక్షంలో నూతన కమిటీలను ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ కమిటీ: అధ్యక్షుడిగా కళ్లేపల్లి గంగసాగర్ మాదిగ, అధికార ప్రతినిధిగా గుంటుకు మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా మానువాడ శంకర్‌బాబు, పొత్తూరి విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా లింగాల రాజు, కొలిపాక దిలీప్, కనకం శంకర్, కోశాధికారిగా ద్యావ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా కొత్తూరి అనిల్, జోగు సురేష్, సముద్రాల శివరామకృష్ణ, సీనిగరువు వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ కమిటీ: అధ్యక్షుడిగా గంగాధర రఘు, ఉపాధ్యక్షులుగా సుంకె అంజయ్య, కొలిపాక మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ అనిల్, కోశాధికారిగా అస్తపురం వెంకటేష్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బెజ్జంకి ఇస్సాకు, గంగాధర మధు, చిలుముల అనిల్, గుంటుకు జితేందర్, కార్యవర్గ సభ్యులుగా దాసరి రాజు, బొడ్డు రాజు, గంగాధర లింగయ్య, దొబ్బల లక్ష్మణ్‌ను



ఎన్నుకున్నారు. సలహాదారులుగా చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, గంగాధర రవి, దోమకొండ శ్రీనివాస్‌ను నియమించారు. కార్యక్రమంలో కొండాయపల్లి సర్పంచ్ మల్యాల వినయ్‌సాగర్, మంగపేట సర్పంచ్ లింగాల లింగయ్య, మాజీ సర్పంచులు లింగాల దుర్గయ్య, రొమాల రమేష్, న్యాతరి శివశంకర్, రామడుగు మండల ఇన్‌చార్జి తడగొండ శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ద్యావ శ్రీనివాస్, ఇస్లాపూర్ ఉపసర్పంచ్ సుంకె రవి, డోకొండ మల్లయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర



ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షుడు గంగాధర రవి, మాజీ అధికార ప్రతినిధి దోమకొండ అనిల్‌కుమార్, వీఎచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర యాదయ్య, సీనియర్ నాయకుడు గంగాధర కొమురయ్యతో పాటు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# గూడేపల్లి గ్రామంలో గాయపడిన మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**రేగొండమండల రిపోర్టర్ 26 ఆగస్టు (మన ప్రజావాణి)** ఈరోజు బుధవారం రేగొండ మండలం గూడేపల్లి గ్రామానికి చెందిన గుండె స్వర్ణలత అనే మహిళ వ్యవసాయ పనుల నిమిత్తం తమ పొలంలో పని చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన బాంబు పేలి తీవ్రంగా గాయపడిన ఘటనపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్పందించారు. బాధిత మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, జరిగిన సంఘటన వివరాలను కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇలాంటి ప్రమాదకర ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా పేలుడు పదార్థాలను ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదకరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలోని ఇల్లు కూలి మహిళ మృతి

## ● మామిడిపల్లిలో విషాదం..

**కోనరావుపేట: ఆగస్టు 26 ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మి (బుజ్జక్క) నివాసం ఉంటున్న పాత ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకుని ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. లక్ష్మి కుటుంబం చాలా కాలంగా శిథిలావస్థకు చేరిన పాత ఇంట్లోనే జీవనం సాగిస్తోంది. ఇంటి పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చినప్పటికీ కొత్త ఇల్లు నిర్మించుకోలేకపోయారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని



గ్రామస్తులు తెలిపారు. పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు స్పందించి ఉంటే ఈ విషాద ఘటన జరిగేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. మృతురాలికి కుమారులు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషాద ఘటనపై పలువురు గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పాత ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సురక్షితమైన నివాసం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే మండలంలోని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను అధికారులు గుర్తించి, ప్రమాదకర పరిస్థితుల్లో నివసిస్తున్న కుటుంబాలకు తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బీర్కూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ధర్మతేజకు ఘన సన్మానం

**బాన్సువాడ :** బాన్సువాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బీర్కూర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సర్పంచ్ అరిగే ధర్మతేజను బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా షేక్ జుబేర్ మాట్లాడుతూ, బీర్కూర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అరిగే ధర్మతేజకు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని అరిగే ధర్మతేజకు శుభాకాంక్షలు తెలిపారు.

# కేరళ ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే అతిపెద్ద సంస్కృతి, వ్యవసాయ పండుగ ఓనం శుభాకాంక్షలు!



**కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** మీకు, మీ కుటుంబ సభ్యులకు ఓనం పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు! కేరళ పంటల పండుగ అయిన ఓనం, మీ జీవితంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలను నింపాలని ఆకాంక్షిస్తున్నాను. మహాబలి చక్రవర్తి రాక: ప్రజలను సమానంగా, ప్రేమతో పాలించిన మహాబలి చక్రవర్తి ప్రతిఏటా తన ప్రజలను చూసేందుకు కేరళకు వస్తాడని నమ్ముతారు. ఆయన జ్ఞాపకార్థం ఈ పండుగను జరుపుకుంటారు. వ్యవసాయ పండుగ: పంటలు సమృద్ధిగా పండిన ఆనందానికి, ప్రకృతికి కృతజ్ఞత తెలిపేందుకు ఈ పంట కోత పండుగను నిర్వహిస్తారు. పది రోజుల వేడుక: మలయాళ సౌరమాన క్యాలెండర్ ప్రకారం 'చింగమ్' మాసంలో అతం నక్షత్రం నుండి తిరువోణం నక్షత్రం వరకు పది రోజుల పాటు ఈ సంబరాలు జరుగుతాయి. పూల అలంకరణలు (పూకలం): పండుగ జరిగే పది రోజులూ ఇళ్ల ముంగిట రకరకాల పూలతో అందమైన రంగవల్లులు (పూకలం) తీర్చిదిద్దుతారు. ఓనం సద్య (విందు): ఓనం రోజున అరటి ఆకులో 26 రకాలకు పైగా సంప్రదాయ శాకాహార వంటలతో కూడిన మహా విందును అందరూ కలిసి ఆస్వాదిస్తారు. సాంప్రదాయ వస్త్రాలు: ఈ రోజున కొత్త బట్టలు ధరిస్తారు. మహిళలు 'కాసవు' చీరలు, పురుషులు 'ముండు' ధరించి సంప్రదాయాన్ని చాటుకుంటారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులకు చివరి గడువు 30వ తేదీ

● అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి: సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్




**నడి కూడా ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 26** చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ చివరి గడువు కావడంతో, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా/చేయూత పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన వర్గాలకు ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు అందిస్తోంది. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన వారు రేపు ఉదయం తమ దరఖాస్తు పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండకపోవచ్చని, అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యవర్గం ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ తెలిపారు.

# పోతుగల్‌లో నేడు ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై గ్రామసభ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రజావాణి:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్‌కు సంబంధించిన గ్రామసభను బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, షాబాద్ తహసీల్దార్ సూచనల మేరకు ఈ గ్రామసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని అర్హత కలిగిన ఓటర్లు, ప్రజలందరూ తప్పనిసరిగా గ్రామసభకు హాజరై ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించాలని సర్పంచ్ సూచించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (BLOలు) ముసాయిదా ఓటర్ల జాబితాను చదివి వినిపిస్తారని తెలిపారు. గ్రామ ప్రజలు తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఓటర్ల జాబితాలోని ఇతర వివరాలను పరిశీలించి, తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. పోతుగల్ గ్రామంతో పాటు చిన్న తండా, పెద్ద తండా ప్రజలు కూడా గ్రామసభకు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని సర్పంచ్ పామెన నర్సింహులు కోరారు. గ్రామ ప్రజలందరూ పాల్గొని గ్రామసభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ ఖాళీలకు దరఖాస్తుల జాబితా విడుదల

**రాయికల్, ఆగస్టు 26 (ప్రజావాణి):** రాయికల్ మండల పరిధిలోని రాయికల్ మున్సిపాలిటీ లో 3, వస్తాపూర్, మంక్యానాయక్ తండా, రామాజీపేట మరియు రామారావుపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో అంగన్వాడీ టీచర్ ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాను అంగన్వాడీ సూపర్వైజర్ అనూహ్య ప్రకటించారు. ఈ జాబితాను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మున్సిపాలిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు.



# జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను అధికంగా ఉపయోగిస్తున్నారా.. అయితే జాగ్రత్త..

కృత్రిమ స్వీటెనర్లను చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్-2 మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా-విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం 31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. ఎలాంటి ప్రభావం పడుతుంది.. కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్-ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటెనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం. మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లను ఎంచుకుంటారు. అయితే వీటిని ఎక్కువకాలం తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై మరింత క్లినికల్ పరిశోధన అవసరమని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ స్వీటెనర్ల అధిక వినియోగం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. శరీరంలోని సాధారణ జీవక్రియ ప్రక్రియలకు కూడా అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. పేగుల్లోని బ్యాక్టీరియాపై. పేగుల్లోని మంచి బ్యాక్టీరియా వైవిధ్యం తగ్గడం వల్ల శరీరంలో స్వల్పస్థాయి వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. కృత్రిమ స్వీటెనర్లు ఆకలి, ఆహారం తీసుకోవాలనే కోరికను నియంత్రించే శరీర వ్యవస్థలపై కూడా ప్రభావం చూపిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆకలి, శక్తి వినియోగాన్ని నియంత్రించడంలో ఘ్రెలిన్, లెప్టిన్ వంటి హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి సంకేతాల్లో మార్పులు ఆహార ఎంపికలు, ఆకలి స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. మెటబాలిక్ సిండ్రోమ్ అంటే శరీరంలోని సాధారణ జీవక్రియ పనితీరులో ఏర్పడే సమస్య. ఇందులో రక్తంలో చక్కెర స్థాయిలు, నడుము చుట్టుకొలత, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాలు ప్రభావితమవుతాయి. ఈ పరిస్థితి ఉన్నవారిలో టైప్-2 మధుమేహం, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అయితే కృత్రిమ స్వీటెనర్లు నేరుగా మధుమేహానికి కారణమవుతాయని ఈ అధ్యయనం నిరూపించలేదు. పరిశోధనలో కృత్రిమ స్వీటెనర్ల వినియోగం, టైప్-2 మధుమేహం మధ్య సంబంధం ఉన్నట్లు మాత్రమే గుర్తించారు. పరిశీలనాత్మక అధ్యయనాలు కావడంతో ఇతర జీవనశైలి అంశాల ప్రభావం కూడా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి కృత్రిమ స్వీటెనర్లు నేరుగా వ్యాధులకు కారణమవుతాయని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం. వీరు తీసుకోవద్దు.. ముఖ్యంగా ప్రీడయాబెటిస్ ఉన్నవారు, ఊబకాయంతో బాధపడేవారు, మెటబాలిక్ సిండ్రోమ్ ఉన్నవారు, రోజూ పెద్ద మొత్తంలో డైట్ డ్రింక్స్ తీసుకునేవారు కృత్రిమ స్వీటెనర్ల వినియోగంపై మరింత జాగ్రత్తగా ఉండాలి. చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లపై పూర్తిగా ఆధారపడకుండా సహజమైన మార్గాలను ప్రయత్నించవచ్చు. పండ్లను పూర్తిగా తీసుకోవడం, రుచికోసం దాల్చిన చెక్కను ఉపయోగించడం, చక్కెర లేని పెరుగు తీసుకోవడం, రోజువారీ ఆహారంలో చక్కెర పరిమాణాన్ని క్రమంగా తగ్గించడం, చక్కెర కలిపిన పానీయాలకు బదులుగా నీటిని తీసుకోవడం వంటి మార్గాలు ఉపయోగకరంగా ఉంటాయి. ఖర్జూరాలను కూడా పరిమితంగా తీసుకోవచ్చు. స్టీవియాను కూడా ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు.

# గ్రామాల్లో దోమల నివారణకు జోరుగా ఫాగింగ్



**ప్రజావాణి, నెల్లికుదురు:** దోమల నివారణకు నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలలో జోరుగా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. మండల కేంద్రం నెల్లికుదురు పట్టణంతోపాటు, రాజుల కొత్తపల్లి, నరసింహుల గూడెం గ్రామాలలో బుధవారం సాయంత్రం ఆయా గ్రామాల సర్పంచులు పులి వెంకన్న, గొడుగు జ్యోతి రామకృష్ణ, కొండ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సూచన మేరకు సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది ఫాగింగ్ యంత్రం ద్వారా సంబంధిత గ్రామాలలో వీధి వీధిలో ఫాగింగ్ నిర్వహిస్తున్నారన్నారు. బురద గుంటలు, చెట్లు మరుగు ఉన్నచోట దోమలు విజృంభించకుండా ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. దోమల ద్వారా సీజనల్ వ్యాధులు విజృంభించకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ నిర్వహించాలని తాను సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని గ్రామాలలో దోమల వ్యాప్తి అరికట్టేందుకు ఆయా గ్రామ పంచాయతీల పాలకమండలి ఫాగింగ్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపీడీవో చెప్పారు.

గురువారం, ఆగస్టు 27, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ



# వచ్చే నెలలో కొత్త పింఛన్ల మంజూరు! – దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు

**హైదరాబాద్ :**తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పిం ఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెం బరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహి ంచాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారు మూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతా ల్లోని మురికివాడలకు దరఖాస్తుదారుల పై ప్రత్యే క దృష్టి సారించాలని నిర్ణయించింది. మరో 2,00,000 దరఖాస్తులు వస్తాయని అంచనా : కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. మంగళవారం వరకు 3,03,066 మంది అర్జీలు పెట్టుకున్నారు.



ఇంకా ఆరు రోజుల గడువు ఉండగా మరో రెండు లక్షల దరఖాస్తులు వస్తాయని సెర్ప్ అంచనా. 2.5 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సంస్థ తెలిపింది. ఈ మేరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో మహిళా సంఘాల సాయం చేయాలని సెర్ప్ సూచించింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారుల నివేదికలు మండల, పట్టణాల ద్వారా జిల్లా కలెక్టర్లకు, అక్కడి నుంచి సెర్ప్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. వాటిని పరిశీలించి సీఈవో కొత్త లబ్ధిదారులను ఖరారు చేస్తారు.ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ వేగవంతం : చేయూత పింఛను దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ం 25 మంది ఆపరేటర్లతో ఆప్రక్రియలో మహిళా సంఘాల సాయం చేయా న్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,600 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేశామన్నారు. 1,660 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, విచారణ పూర్తి చేసిన తర్వాత ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుల నుంచి అవసరమైన సేకరిస్తున్నామని ఆయన వెల్లడించారు.

# కుప్పానగర్ / స్థానిక భజన ఉత్సవాలు..



**(ప్రజావాణి) ఆగస్టు 26 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**ఝురాసంగం (కుప్పానగర్) పరిసర ప్రాంతాల్లోని భజన కార్యక్రమాలు మరియు ఆధ్యాత్మిక విశేషాలు స్థానిక దేవాలయాల ఉత్సవాల ఆధారంగా జరుగుతుంటాయి. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌కు సమీపంలో ఉన్న ఝురాసంగం క్షేత్రం, అక్కడ వెలిసిన ప్రసిద్ధ శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం ఈ ప్రాంతంలోనే అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రం.ముఖ్య ఉత్సవాలు: ప్రతి సంవత్సరం ఇక్కడ అత్యంత వైభవంగా 9 రోజుల పాటు జరుగుతాయి. ఈ సమయంలో స్థానిక మరియు చుట్టుపక్కల గ్రామాల (కుప్పానగర్ వంటి) భజన మండలిలచే రాత్రి పూట జాగరణ మరియు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు.శ్రావణ మాస భజనలు: ప్రస్తుతం శ్రావణ మాసం నడుస్తుండటంతో, ఈ మాసంలో ఇక్కడి పురాతన గుడులలో ప్రత్యేక భజన రాత్రులు సర్వసాధారణంగా నిర్వహిస్తుంటారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం



**హైదరాబాద్ :**మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన గౌరవం దక్కే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహిళా సమానత్వం అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా ఆచరణలో కనిపించాల్సిన అంశమని అన్నారు. మహిళల సాధికారతతోనే ప్రతి కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం, సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలకే పరిమితం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆరోపించారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తామని, యువతులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీల అమలులో స్పష్టత లేకపోవడం, పూర్తిగా విస్మరించిన నేపథ్యంలో మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.గతంలో మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళలకు కేవలం పథకాలు ప్రకటించడం కాకుండా వాటిని సమర్థవంతంగా అమలు చేసి, వారి జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# ఆధారాలు చూపించి ఓటు నిలుపుకోండి

**హనుమకొండ:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించి తుది దశ ప్రక్రియ హనుమకొండ జిల్లాలో వేగవంతమైంది. మ్యాపింగ్ కాని వారితో పాటు అనామలిస్ (స్పష్టమైన గుర్తింపు లేని ఓటర్లు) జాబితాలో చేరిన ఓటర్లకు బీఎల్‌వోల ద్వారా నోటీసులు జారీ చేస్తున్నారు. జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని లక్షలాది ఓటర్ల వివరాలను పరిశీలించగా వేలాది మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించా రు. బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందుకుంటున్న వారు ఈ నెల27 నుంచి నిర్ణీత గడువు లోగా తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.మ్యాపింగ్ కాని, ఆధారాలు సరిగ్గాలేని ఓటర్లకు ఇళ్ల వద్దకే వచ్చి బీఎల్‌వోలు నోటీసులు అందజేస్తున్నారు. 01-07-1987లోపు జన్మించిన వారు నోటీసులు అందుకుంటే 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. 1987 నుంచి 2004 మధ్యలో జన్మించిన వారు తప్పకుండా నోటీసు అందు కున్న వ్యక్తితో పాటు తల్లి లేదా తండ్రికి చెంది న గుర్తింపు కార్డు అందించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సవరణలు, ఆధారాల స్వీకరణ ప్రక్రియ 19 సెప్టెంబరు 2026తో ముగుస్తుంది. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత 19



అక్టోబరు 2026న తుది ఓటరు జాబితా విడుదల కానుంది.12 రకాల గుర్తింపు కార్డులు ఇవే..నోటీసులు పొందిన ఓటర్లు 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదానిని బీఎల్‌వోకి లేదా తహసీల్దార్ కార్యాలయంలో చూపించి తమ ఓటును సరిచేసుకోవాల్సి ఉం టుంది. 1. ఆధార్ కార్డు, 2. భారత పాస్‌పోర్ట్, 3. పాన్ కార్డ్, 4. డ్రైవింగ్ లైసెన్స్, 5. ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, 6. బ్యాంకు లేదా పోస్టాఫీస్ పాస్‌బుక్, 7. మహాత్మా గాంధీ ఉపాధి హామీ జాబ్ కార్డ్, 8. కార్మిక శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్, 9. పింఛను బుక్, 10. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గుర్తింపు కార్డ్, 11. రైతు పాస్‌బుక్ లేదా పట్టాదార్ పాస్‌బుక్, 12. ఎన్పీఆర్ స్మార్ట్ కార్డ్ లను అధికారులకు చూపించాల్సి ఉంటుంది.132,070 మందికి నోటీసులుజిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల ని యోజకవర్గాల్లో మొత్తం 483 పోలింగ్ బూత్ లు ఉండగా, 407,317 మంది ఓటర్లు ఉన్నట్లు ఈనెల 17తేదీన అధికారులు ఓటర్ల ముసాయిదాను విడుదల చేశారు. ఈ జాబితాలో 132,070 మందికి అధికారులు నోటీసులు అందించనున్నారు. మంగళవారం నాటికి 1821 మందికి బీఎల్‌వోలు నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్నవారికి నిర్ణీత సమ యం కేటాయిస్తారు. ఆ గడువులోపు ఆధారాలు చూపకుంటే ఓటుహక్కును కోల్పోతారు. ఆ తర్వాత ఆధారాలు తీసుకువచ్చిన ఆక్టోబరు 15 తర్వాత కొత్త దరఖాస్తులకు ఫారం-6, సవరణలు, పోలింగ్ కేంద్రం మార్పుకు ఫారం-8, అభ్యంతరాల కోసం ఫారం-7 ద్వారా సమర్పి ంచాల్సి ఉంటుంది.సెప్టెంబరు 19 తేదీలోపు ఆధారాలు అందించాలి..ఎన్.రవి, (అదనపు కలెక్టర్, హనుమకొండ)ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలని ఇటీవల సమీక్షలో కలెక్టర్ ఆదేశించారు. నోటీసులు పొందిన ఓటర్లు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తగిన ఆధారాలతో స్పందించాలి. లేకుంటే అక్టోబరు 19న ప్రచురించే తుది ఓటరు జాబితా నుంచి ఓటు హక్కు తొలగించబడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అనామలిస్ అంటే ఏమిటీ? ఎన్యూమరేషన్ ప్రక్రియలో సరిగా వివరాలు నమోదు కాకపోవడం ద్వారా అనామలిస్ సమస్య తలెత్తింది. ఇంటి పేరు, తండ్రి లేక భర్త పేర్లు తప్పుగా ఉండటం, లేదా వయస్సు నమోదులో వ్యత్యాసాలు ఉండటం చేత, పాతికేళ్ల కిందట వేసిన ఓటుకి, ప్రస్తుత ఓటుకి సంబంధించి సరైన లింక్ లేదా ఆధారాలు చూపకపోవడం, 2002లో ఎక్కడ ఓటు ఉందో చెప్పకపోవడం, తల్లిదండ్రుల వివరాలు ఇవ్వకుండా ఎన్యూమరేషన్ ఫారాన్ని అసంపూర్తిగా నింపి బీఎల్‌వోలకు అప్పగించిన వారిని ఈ అనామలిస్ విభాగంలో చేర్చారు.

# వేగంగా ఎస్ఎల్బీసీ పనులు – రంగంలోకి అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రం

**శ్రీశైలం:** ప్రమాదం తర్వాత ఆగిపోయిన ఎస్ఎల్బీసీ పనులు తిరిగి గాడిన పడ్డాయి. పూర్తి భద్రతా చర్యలతో పున:ప్రారంభమై, ఇప్పుడు కీలక దశకు చేరుకున్నాయి. ప్రమాదం జరిగిన షీర్ జోన్‌కు సమాంతరంగా చేపట్టిన బైపాస్ సొరంగం తవ్వకం పూర్తయింది. జపాన్ నుంచి తెప్పించిన అత్యాధునిక త్రీ ఆర్మ్ బూమర్ ద్వారా పనులు మరింత వేగవంతం అవుతాయని అంటున్నారు. 2028 మే లక్ష్యాన్ని చేరుకునేలా సొరంగం పనులను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రత్యేక బృందంతో పర్యవేక్షణ : శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ) సొరంగం పనులు మళ్లీ వేగం పుంజుకుంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదం అనంతరం కొంతకాలం నిలిచిపోయిన పనులను రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తిరిగి ప్రారంభించింది. సొరంగం పనులను పూర్తి చేయడంలో వేగంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సొరంగం పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక



బృందాన్ని ఏర్పాటు చేశారు. సైన్యంలో సొరంగాల నిర్మాణంలో పనిచేసిన నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులను పూర్తిగా అంచనా వేసిన తర్వాతే ముందుకు వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు. బైపాస్ టన్నెల్ పనులు పూర్తి : నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో హెలిబోర్న్ సర్వే నిర్వహించారు. సర్వే ద్వారా గుర్తించిన భౌగోళిక పరిస్థితులు, రాతి పొరలు, షీర్‌జోన్లకు అనుగుణంగా తవ్వకాలు చేపడుతున్నారు. చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, ఇంజినీర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని పనులు సాఫీగా సాగేలా చూస్తున్నారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమాంతరంగా తవ్విన బైపాస్ టన్నెల్ పనులు పూర్తయ్యాయి. తాజాగా ప్రధాన సొరంగం పనులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని దాటి ముందుకు సాగుతున్నాయి. షీర్ జోన్ ప్రాంతంలో సుమారు 12 మీటర్ల మేర తవ్వకానికి దాదాపు 20 రోజుల సమయం పట్టింది. ఆ తర్వాత మరో 3.5 మీటర్ల మేర తవ్వకం పూర్తయింది. ప్రస్తుతం గట్టి రాతి ప్రాంతం ఎదురవుతుండటంతో పనులు కొంత సులభంగా సాగుతున్నాయని ఇంజినీర్లు చెబుతున్నారు. ప్రమాదం తర్వాత ఇప్పటి వరకు సుమారు 500 మీటర్ల మేర సొరంగం తవ్వకం పూర్తయింది. ఇంకా దాదాపు 9.2 కిలోమీటర్ల సొరంగం తవ్వాల్సి ఉంది.అత్యాధునిక జపాన్ యంత్రం సహాయంతో : సొరంగం పనుల వేగాన్ని మరింత పెంచేందుకు అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రాన్ని రంగంలోకి దించారు. జపాన్ నుంచి సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ యంత్రాన్ని తీసుకొచ్చారు. ఇప్పటివరకు సొరంగం ఎగువ, దిగువ భాగాల్లో విడివిడిగా తవ్వకాలు చేపట్టాల్సి వచ్చేది. త్రీఆర్మ్ బూమర్ అందుబాటులోకి రావడంతో ఒకేసారి పూర్తి భాగాన్ని తవ్వే అవకాశం ఏర్పడింది. సుమారు 10 మీటర్ల వ్యాసంతో సొరంగం తవ్వే సామర్థ్యం ఈ యంత్రానికి ఉంది. సోమవారం రాత్రి నుంచే త్రీ ఆర్మ్ బూమర్‌తో తవ్వకం ప్రారంభించారు. ఇప్పటివరకు ఔట్ లెట్ వైపు నుంచి సాగిన పనులతో పాటు తాజాగా ఇన్ లెట్ వైపు నుంచి తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ఇరువైపులా కలిపి రోజుకు సుమారు 17 మీటర్ల మేర సొరంగం తవ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరో బూమర్? కోసం కూడా ఆర్డర్ : పనుల వేగాన్ని కొనసాగించేందుకు మరో త్రీఆర్మ్ బూమర్‌ను సెప్టెంబర్ నెలాఖరు నాటికి అందుబాటులోకి రానుంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు మూడో బూమర్‌కు ఆర్డర్ ఇచ్చారు. ఎస్?ఎల్?బీసీ సొరంగం పనులను 2028 మే నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేస్తున్నారు. త్రీఆర్మ్ బూమర్ల వినియోగం పెరగడంతో ఇకపై తవ్వకాల వేగం మరింత పెరుగుతుందని

# పాలిటెక్నిక్ కాలేజీల విలీనం వెనుక రేవంత్ రెడ్డి భారీ కుట్ర..




రాష్ట్రంలో మరో భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి తెర తీశారు. కొద్ది రోజులుగా పాలిటెక్నిక్ కాలేజీల విలీనం వద్దని ఉద్యార్థులు రోడ్లపై కొచ్చి ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం వెనుక సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్రకు వ్యూహ రచన చేశారు. దీనిపై తెలుగు స్క్రైబ్ పరిశీలనలో దిమ్మదిరిగే విషయాలు బయటపడటం కలకలం రేపింది.రూ. 30,000 కోట్ల విలువైన 60 పాలిటెక్నిక్ కాలేజీల భూములను కాజేసేందుకే రేవంత్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. గత 2 వారాలుగా పాలిటెక్నిక్ విద్యార్థులు రోడ్ల మీదకెక్కి జీవో 97ను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఇంత జరుగుతున్నా మొండిపట్టుదలకు పోయిన రేవంత్.. జీవో 97పై కమిటీ వేసి డైవర్షన్ డ్రామా మొదలు పెట్టారు. పాలిటెక్నిక్ కాలేజీ 1923లో నిజాం హయాంలోనే మాసబ్‌ట్యాంక్ వద్ద ప్రారంభమైంది.103 ఏళ్లుగా పేద విద్యార్థులకు తక్కువ ఫీజులో అత్యున్నత విద్యను అందిస్తున్నది.మరోవైపు వందల కోట్లతో ప్రారంభించిన రేవంత్ బ్రెయిన్‌చైల్డ్ స్కిల్ వర్సిటీ అట్టర్ ఫ్లాప్ గా మారింది.ఈ నేపథ్యంలో ఒకే దెబ్బకు రెండు పిట్టలు అని భావించిన సీఎం జీవో 97 పేరుతో విలీనం ప్లాన్ చేశాడు. వేల కోట్ల రూపాయల కాలేజీ భూములను కాజేస్తూ.. తన స్కిల్ వర్సిటీని విద్యార్థులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ లాంటి నగరాల్లో మెయిన్ రోడ్ కాలేజీ భూములపై రేవంత్ కన్నుపడింది. మొన్న హెచ్‌సీయూ 400 ఎకరాలు.. నిన్న ఉర్దూ వర్సిటీ 50 ఎకరాలు.. నేడు పాలిటెక్నిక్ భూములు ఇలా విలువైన భూములను కొల్లగొట్టేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిసింది.

# పార్టీకి కార్యకర్తలే పునాదిరాళ్లు?

**చంద్రుగొండ, ఆగస్టు 26 :** బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే పునాదిరాళ్లు వంటి వారిని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మలను ప్రారంభించి పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అలివిగానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం ఎరువులు ఇవ్వలేని ప్రభుత్వం భేషరతుగా రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగులు మీరా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేణులు, గ్రామ, మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.




# సెక్షన్ 22ఏ జాబితా రద్దు చేయకుంటే.. ఢిల్లీ తరహా జెన్‌జీ ఉద్యమం తప్పదు..

**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమ ర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేపీహెచ్‌బీలో ఒక్క గజమైనా అమ్మినామా అని ప్రశ్నించారు. కానీ అదే కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో లక్ష ఎకరాల అసైన్డ్ భూములను అమ్మిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్‌పీ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ. ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు.. అసైన్డ్ భూములను లాక్కుం టున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. పారిశ్రా మికవేత్తలకు కమీషన్లకు భూములు అమ్ము కుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ము డికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. ప్రజల భూములేమో నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి వెళ్తోందని ధ్వజమెత్తారు. లక్ష ఎకరాల అసైన్డ్ భూములు అమ్మింది ఈ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని విమర్శించారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్షంపై కాదు.. ప్రజలపై సెక్షన్ 22ఏ బాంబు వేశాడని హరీశ్‌రావు అన్నారు. రియల్ ఎస్టేట్ తెలుసు కనుకనే ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని తెలిపారు. మీకు కబ్జాలు తెలుసు.. మాకు పోరాటాలు తెలుసని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదవపెట్టిండు అని తెలిపారు. బ్రోకర్లకు రూ.700 కోట్లు లంచం ఇచ్చి రూ.15వేల కోట్ల అప్పు తెచ్చిండని పేర్కొన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200, ఉర్దూ యూనివర్సిటీలో 50 ఎకరాలు లాక్కున్నాడని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ భూములను కూడా అమ్మాలని చూస్తున్నారని మండిపడ్డారు. హిల్ట్ పాలసీ పేరుతో పారిశ్రామిక భూములను అమ్మే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ హయాంలో యూఎల్‌సీ యాక్ట్‌ను రద్దు చేశారని గుర్తుచేశారు.2008కు ముందు యూఎల్‌సీలో ఉన్నాయని.. ఇప్పుడు భూములన్నీ సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని తెలిపారు.ఒకప్పుడు కూకట్‌పల్లిలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉండేదని హరీశ్‌రావు గుర్తుచేశారు.



# ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో పథకం'.. ఆందోళన వద్దు



**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 26:** మగ్గం నేసే ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం అందజేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. మొదటి విడతలో 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. రెండో విడతగా త్వరలోనే అర్హులకు ఆర్థికసాయం అందిస్తామన్నారు. కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు వరకూ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను గుర్తిస్తామని..ఆ వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో నేతన్నల సేవలో నిధులను జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. చేనేతల వెంటే కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 365 రోజులూ నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని చెప్పారు. నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ అపోహలు సృష్టిస్తోందని మండిపడ్డారు. వైసీపీ ట్రాప్‌లో నేతన్నలు పడొద్దని మంత్రి సవిత కోరారు.

# సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తే ఊరుకోం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో. అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారంటూ జగన్‌పై దుయ్యబట్టారు. హిందూ దేవాలయాలు, దేవతలపై దాడులు చేసి విగ్రహాల చేతులు నరికి వేశారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని ఎవరైనా నాశనం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు బీజేపీ కంకణబద్ధమై ఉందన్నా రు.విజయసాయిరెడ్డి ఆరోజు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడే సనాతన ధర్మంపై మాట్లాడి ఉంటే బాగుండేదని భానుప్రకాశ్ అభిప్రాయపడ్డారు. అన్యాయం జరిగినప్పుడే మాట్లాడాలని.. అప్పుడే ఆ నిజాయితీకి గుర్తింపు ఉంటుందన్నారు. బయటికి వచ్చిన తర్వాత మాట్లాడితే దానికి




విలువ తగ్గుతుందని చెప్పుకొచ్చారు. కాకినాడలో సౌజన్య 'లవ్ జిహాద్' ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని తెలిపారు. హిందూ సమాజానికి తామున్నామని భరోసా ఇస్తున్నామని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు బలైపోతున్నారని వ్యాఖ్యానించారు. సాదిక్ లాంటి దర్మార్గుల వెనుక కర్త, కర్మ, క్రియ ఎవరో గుర్తించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాదిక్ కుట్రపై లోతుగా విచారణ జరిపి, శిక్షించాలని ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఉన్న సాదిక్ లాంటి వెధవవలు, దుర్మార్గులు, నీచులను గుర్తించాలని భాను ప్రకాశ్ కోరారు. బాధితులు ఏక్షణంలోనైనా సహాయం కోసం సంప్రదించేలా ప్రభుత్వమే 'టోల్ ఫ్రీ' నెంబర్ ఏర్పాటుమంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసుల రక్షణ కూడా బాధితులకు ఏర్పాటు చేస్తామన్నారు. దీనిపై ఏపీ డీజీపీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని భాను ప్రకాశ్ రెడ్డి కోరారు.

# ఒంగోలు మైనింగ్ లంచం కేసు.. మాజీ మంత్రి శిద్ధా కుటుంబ సభ్యులపై కేసు

**ప్రకాశం జిల్లా, ఆగస్టు26 :**
ప్రకాశం జిల్లా ఒంగోలులో మైనింగ్ శాఖ డీడీఎంఎస్ శివశంకర్ లంచం కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 17వ తేదీన ఒంగోలులోని కేబీ రెసిడెన్సీలో మైనింగ్ సేఫ్టీ విభాగం డీడీఎంఎస్ శివశంకర్‌కు.. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబ సభ్యులు రూ.2 లక్షల లంచం ఇచ్చినట్లు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.ఈ వ్యవహారంపై నిఘా పెట్టిన సీబీఐ అధికారులు డీడీఎంఎస్ శివశంకర్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్‌ను ఏ1గా సీబీఐ చేర్చింది. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుమారుడు సుధీర్ కుమార్‌ను ఏ2గా, శిద్ధా రాఘవరావు అన్న కుమారుడు శిద్ధా వెంకట సురేశ్ కుమార్‌ను ఏ3గా పేర్కొంది. ప్రైవేటు సర్వేయర్ ఏ. శుభాష్కర్ రెడ్డిని ఏ4గా, వాసవి గ్రానైట్స్ మేనేజర్ వై. సురేంద్రను ఏ5గా చేర్చింది. అలాగే




మరికొందరు గుర్తుతెలియని ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులను ఏ6గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.సీబీఐ ఎఫ్ఐఆర్ ప్రకారం.. జూన్ 25వతేదీన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబానికి చెందిన వాసవి గ్రానైట్ క్వారీలో రాయి పడి ఓ కార్మికుడు మృతిచెందాడు. ఈ ప్రమాద ఘటనపై క్వారీ యాజమాన్యానికి అనుకూలంగా నివేదిక ఇప్పించేందుకు మైన్స్ డిప్యూటీ డైరెక్టర్‌కు లంచం ఇచ్చినట్లు సీబీఐ ఆరోపించింది. ఈ వ్యవహారంలో రూ.2 లక్షల లంచం చెల్లించినట్లు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో వెల్లడించింది.ఈ కేసులో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 7ఏ, 8తో పాటు బీఎన్ఎస్ సెక్షన్ 61(2) కింద సీబీఐ కేసు నమోదు చేసింది. డీడీఎంఎస్ శివశంకర్‌తో పాటు శిద్ధా వెంకట సురేశ్, మరో ఇద్దరు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. మరోవైపు శిద్ధా రాఘవరావు కుమారుడు శిద్ధా వెంకట సుధీర్ పరారీలో ఉన్నాడు.మనింగ్ క్వారీలో జరిగిన కార్మికుడి మృతి ఘటనకు సంబంధించిన నివేదికను ప్రభావితం చేసేందుకు లంచం ఇచ్చారనే ఆరోపణలు ప్రస్తుతం కేసులో కీలకంగా మారాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది, లంచం వ్యవహారంలో మరింత మంది ప్రమేయం ఉందా అనే కోణాల్లో సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జగన్ హయాంలోని ఐదేళ్లు బీసీలను ఊచకోత కోశారు: ఎంపీ విజయ్



**అమరావతి, ఆగస్టు26 :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ) తెలుగుదేశం పార్టీ ఎంపీ చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో బీసీల గురించి ఏ పార్టీ ఆలోచించలేదని తెలిపారు. బీసీల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ టీడీపీ అని వ్యాఖ్యానించారు.వెనుకబడిన కులాలను వాడుకోవడం జగన్‌కు అలవాటని ఎంపీ విజయ్ విమర్శించారు. జగన్ హయాంలో బీసీల రిజర్వేషన్లను తగ్గించారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు బీసీలను జగన్ ఊచకోత కోశారని ఆగ్రహించారు. అమర్నాథ్‌గౌడ్‌ను కాల్చేసిన రోజు జగన్ ఎందుకు స్పందించలేదు? అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో సుబ్బయ్యను చంపేస్తే.. ఎందుకు మాట్లాడలేదు? అని నిలదీశారు. ఉత్తరాంధ్రను జగన్ మోసం చేశారని ఎంపీ చింతకాయల విజయ్ ధ్వజమెత్తారు.

# వైఎస్ వివేకా భూమి కబ్జా వ్యవహారం.. పులివెందుల సీఐపై బదిలీ వేటు



**కడప జిల్లా :** పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్‌పై బదిలీ వేటు పడింది. ఆయనను కడప వీఆర్ కు పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన భూమి కబ్జా వ్యవహారంలో నిర్లక్ష్యం వహించినందుకే డీఐజీ కోయ ప్రవీణ్ ఈ చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే... పులివెందులలో తమ కుటుంబానికి చెందిన భూమి ఆక్రమణకు గురైందని వివేకా కుమార్తె సునీత జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఒక కబ్జాముఠా సదరు భూమిని ఆక్రమించడమే కాకుండా, నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించినట్లు స్పష్టంగా నిర్ధారణ అయింది. దీంతో, అక్రమాలకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓ చిన్నయ్య స్వయంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినప్పటికీ, సంబంధిత నిందితులను అరెస్ట్ చేయడంలో సీఐ శ్రీరామ్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారనే ఆరోపణలు వచ్చాయి. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు గానూ డీఐజీ కోయ ప్రవీణ్ సీఐ శ్రీరామ్‌ను తక్షణమే వీఆర్‌కు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఆ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

**విజయవాడ, ఆగస్టు26 :** శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం( పాత శివాలయం) నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ( బుధవారం) జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు.పాత శివాలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది..ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. విజయవాడలోని పాత శివాలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వ్యాఖ్యానించారు. ఈ ఆలయం వచ్చిన తర్వాతనే విజయవాడ అభివృద్ధి చెందడం ప్రారంభమైందని ప్రస్తావించారు. ఈ ప్రసిద్ధిగాంచిన ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆటోనగర్ ఐలా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉంది: ఎంపీ కేశినేని శివనాథ్అనంతరం విజయవాడ ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. ఆటోనగర్ ఐలా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఈ ప్రాంతంలో ఐలా చాలా ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటుందని



చెప్పారు. గత ఐలా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో ఎన్నో కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల నుంచి ఐలా ఎలక్షన్స్ పెట్టాలని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రతి నిత్యం పోరాడటం జరిగిందని చెప్పారు. కలెక్షన్స్ 60 శాతం దాటితేనే ఐలా ఎలక్షన్లు ఉంటాయని అధికారులు చెప్పడంతో, ఇప్పుడు అందరూ కూడా కలిసికట్టుగా ఉండి, కలెక్షన్స్ 60శాతం దాటించి ఎలక్షన్ కండక్ట్ చేసుకున్నారని తెలిపారు.ఆ సమస్యలను ఐలానే పరిష్కరించాలి..శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఈ ఎలక్షన్లలో విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు ఎంపీ శివనాథ్ చెప్పారు. ప్రెసిడెంట్: శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్: దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ: కలామ్, కార్యవర్గ సభ్యులు ఈ ఎలక్షన్లలో గెలిచిన వారందరికి కొన్ని సూచనలు చేస్తున్నానని అన్నారు. విజయవాడకే జీవనాడి ఆటోనగర్ అని తెలిపారు. ఈ జీవనాడి అయిన ఆటోనగర్‌లో రోడ్లు గానీ, డ్రైనేజీలు గానీ, మంచినీటి సమస్య గానీ ఏది ఉన్నా సరే.. ఐలానే పరిష్కరిం చాలని అన్నారు. ప్రజాప్రతినిధులందరం కూడా ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారు. పోరాడి 3 రోడ్ల టెండర్లు పూర్తి చేశామని, ఇప్పటికే పనులు జరుగుతున్నాయని ఎంపీ శివనాథ్ వెల్లడించారు. 4వ రోడ్డు గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారని చెప్పారు. శక్తి కళ్యాణ మంటపం రోడ్డు కూడా రెడీ అయ్యిందని తెలిపారు. 24 గంటలు వాహనాలు ఆటోనగర్‌కి వచ్చి, విజయవాడకి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండే విధంగా తామందరం కృషి చేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఐలా మరింత విస్తృతంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. లక్ష మంది కార్మికులకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉండాలని ఎంపీ శివనాథ్ కోరారు.

# ఉద్యోగానికి రాజీనామా చేసి.. బెజవాడ బయలుదేరిన భావన.. అంతలో..

**కోదాడ, ఆగస్టు 26:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఆగి ఉన్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో 23 సంవత్సరాల భావనా వర్ష కూడా ఉన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్‌ఆర్ విభాగంలో పని చేసిన ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి సొంతూరు విజయవాడకు పయనమైంది. ఇందుకోసం మంగళవారం రాత్రి 11.00 గంటలకు విజయవాడ వెళ్లేందుకు హైదరాబాద్‌లో ట్రావెల్స్ బస్సు ఎక్కింది.
ఉదయం 5.00 గంటలకు విజయవాడలో దిగిపోతామని భావన అనుకుంది. కానీ అంతలోనే ఆ బస్సు ప్రమాదానికి గురి కావడంతో మరణించింది. భావనా వర్ష మృతి సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు



కన్నీరుమున్నీరు అవుతున్నారు. వారంతా కోదాడకు హుటాహుటిన బయలుదేరారు. ప్రభుత్వాసుపత్రి వద్ద మృతుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున 4.00 గంటలకు రహదారి పక్కన ఆగి ఉన్న లారీని హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారంతా కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాటికి పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నారు.బస్సు ప్రమాదంపై స్పందించిన ప్రధాని..ఈ బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తన ఎక్స్ వేదికగా స్పందించారు. 'తెలంగాణలోని సూర్యాపేట జిల్లాలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం గురించి తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఇతరులకు నీతులు చెప్పే ముందు చరిత్ర చూసుకోవాలి జగన్

**అమరావతి, ఆగస్టు 26:**
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వెన్నుపోటు రాజకీయాలకు ప్రతిరూపమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. అలాంటి జగన్.. వెన్ను పోటుపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు నీతులు చెప్పే ముందు రాజకీయ చరిత్ర చూసుకోవాలంటూ జగన్‌కు చురకలంటించారు.




జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ వ్యవహారంలో వైఎస్ జగన్ వైఖరిపై మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ వైసీపీ అధినేతపై మంత్రి సత్యకుమార్ నిప్పులు చెరిగారు. రిజర్వేషన్లు ప్రకటించడం కాదు.. చట్టబద్ధంగా నిలబెట్టడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. జగన్ హయాంలో బీసీ రిజర్వేషన్లు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధమైన సామాజిక న్యాయం చేస్తోందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.బీసీలను ఓటు బ్యాంకుగా చూసింది జగన్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. బీసీలను పాలనలో భాగస్వాములుగా చేస్తుంది కూటమి ప్రభుత్వమని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటమిపై జగన్‌లో ఇప్పుడే ఆందోళన మొదలైందంటూ ఎద్దేవా చేశారు. ఓటమికి కారణాలు వెతికే పనిలో జగన్ ఉన్నారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# జైస్వాల్‌నే కాదు వైభవ్‌ని కూడా శిక్షించాల్సిందే..



టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

కొలంబోలో జరుగుతున్న 2వ టెస్ట్ తొలి రోజు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత జైస్వాల్ అతడి వైపు వెళ్లగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది.

ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు కదిలించాడు. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో ఇద్దరి తలలు తాకాయి. ఘటనపై ఐసీసీ చర్యలు తీసుకుని ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మంజ్రేకర్ మాత్రం ఈ శిక్ష సరిపోదని అభిప్రాయపడ్డారు. మైదానంలో శారీరకంగా తాకడం వంటి ఘటనలకు కఠినమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన గత ఘటనను మంజ్రేకర్ ప్రస్తావించారు. ఈ ఏడాది జరిగిన ఏ జట్ల ట్రై-సిరీస్‌లో భారత్ ఏ తరపున ఆడిన వైభవ్.. శ్రీలంక ఏ ఆటగాళ్లతో ఘర్షణకు దిగిన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఐసీసీ, బీసీసీఐ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంజ్రేకర్ కోరారు. యువ ఆటగాళ్లకు ఇటువంటి ప్రవర్తనను ఉపేక్షించడం సరైన సందేశం కాదని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌లో మంజ్రేకర్ స్పందిస్తూ ఐసీసీ, బీసీసీఐని ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "వైభవ్ ఫర్ ఇండియా ఏ ఇటీవల.. ఇప్పుడు జైస్వాల్.. ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకునేలా చేస్తే, అదే ప్రవర్తనను మళ్లీ చేయడానికి వారికి అలవాటు పడేలా చేసినట్టే" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు క్రీడకు మంచిది కాదని, ఆటగాళ్ల భవిష్యత్తుపైనా ప్రభావం చూపొచ్చని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. శారీరక ఘర్షణలు జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉండాలని ఆయన సూచించాడు. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ తన చర్యను సమర్థించుకున్నాడు. "అతను ఏం అన్నాడో మీకు తెలియకపోతే తీర్పు ఇవ్వొద్దు. ఎవరైనా హద్దు దాటితే వారికి తెలియజేయాలి. ఇది భారత్.. మేం పోరాడతాం, సమాధానం ఇస్తాం" అని చెప్పుకొచ్చాడు. జైస్వాల్, ఫెర్నాండోలకు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్లు పడినా, మంజ్రేకర్ మాత్రం మరింత కఠిన చర్యల అవసరాన్ని ముందుకు తెచ్చారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కలిపి చూస్తే, యువ ఆటగాళ్ల ప్రవర్తనపై క్రికెట్ బోర్డులు ఎలాంటి సందేశం ఇవ్వాలన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.

# గెలుపు ముంగిట భారత్!



- తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 290
- ఫాలో ఆన్ ఆడుతున్న శ్రీలంక
- 16 పరుగుల ఆధిక్యంలో శ్రీలంక
- సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండీస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండీస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండీస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

- సెప్టెంబర్ 18న టీమ్ఇండియా మహిళలు మొదటి మ్యాచ్



2026 ఆసియా గేమ్స్ నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్‌లన్నింటినీ జపాన్‌లోని కొరోగి అథ్లెటిక్ పార్క్‌లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్‌లాండ్ జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్‌తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్‌ను 'గ్రూప్ -సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ డీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చెమటోడుస్తున్న ప్లేయర్లు



టీమిండియా అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయాలు, రిహాబిలిటేషన్ కారణంగా జట్టుకు దూరంగా ఉన్న టీమిండియా పరిమిత ఓవర్ల స్టార్ ఆటగాళ్లు తిరిగి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు కఠోరంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం, భారత్, శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. మరోవైపు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేయర్లు వర్కౌట్లు చేస్తూ రీ-ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. బెంగళూరులోని వర్కౌట్స్, ట్రైనింగ్ సెషన్లకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టగా.. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన గాయం నుంచి వేగంగా కోలుకుంటూ పునరావాస శిక్షణ పొందుతున్నాడు. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, యంగ్ పేసర్ హర్షిత్ రాణా, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, ఆల్‌రౌండర్ శివమ్ దూబే, స్పిన్నర్ రవి బిష్ణోయ్, సూర్యాంశ్ షెడ్గేలు ఒకే చోట తీవ్రంగా సాధన చేస్తున్నారు. ఈ ప్లేయర్ల ఫోకస్ అంతా రాబోయే ద్వైపాక్షిక సిరీస్‌లపైనే ఉంది. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న 3 మ్యాచ్ ల టీ20 అంతర్జాతీయ సిరీస్ సమయానికి ఈ వైట్-బాల్ స్టార్లు పూర్తి ఫిట్నెస్ సాధించాలని చూస్తున్నారు. ఆ తర్వాత అక్టోబర్ లో వెస్టిండీస్ జట్టుతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు ఈ కీలక ఆటగాళ్లందరూ భారత జట్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఆటగాళ్లకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇవ్వడం, గాయాల నిర్వహణపై కొన్ని ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు. ఎంపిక ప్రక్రియలో, ఆటగాళ్ల ఫిట్‌నెస్ నివేదికలలో పూర్తి పారదర్శకత ఉంటుందని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఒకవేళ ఆటగాడు మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ నిరూపించుకోకపోతే మరికరిని ఎంపిక చేస్తారని అర్థం. తాము నిందలు వేసేందుకు ఇష్టపడమని.. ప్లేయర్లు కోలుకునే పురోగతిని ప్రతి దశలో పర్యవేక్షిస్తూ సెలెక్షన్ కమిటీకి నివేదిస్తామని వీవీఎస్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మొత్తానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో స్టార్ ప్లేయర్ల కఠోర శ్రమ చూస్తుంటే.. త్వరలోనే భారత వైట్-బాల్ జట్టు పూర్తి బలంతో మైదానంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది.

# టాప్ లేపిన మిచెల్ స్టార్క్, రిషభ్ పంత్!

- ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ దుమ్మురేపాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను వెనక్కినెట్టి మిచెల్ స్టార్క్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మిచెల్ స్టార్క్ 872 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. జస్‌ప్రీత్ బుమ్రా(862), మ్యాట్ హెన్రీ(861) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్(807) ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని నాలుగో స్థానంలో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగాడు. రెండో టెస్ట్‌లో 10 వికెట్లు పడగొట్టిన స్టార్క్.. రెండు స్థానాలు ఎగబాకి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మిచెల్ స్టార్క్ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఫస్ట్ బాల్‌కే మిచెల్ స్టార్క్ వికెట్ పడగొట్టాడు. బ్యాటింగ్ విభాగంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ తమ ర్యాంకులను మెరుగుపర్చుకున్నారు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ తృటిలో శతకాన్ని చేజార్చుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రదర్శనతో రిషభ్ పంత్(711) ఆరు స్థానాలు ఎగబాకి టాప్-10లోకి వచ్చి 8వ ర్యాంకు అందుకోగా.. కేఎల్ రాహుల్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకొని 30వ స్థానంలో నిలిచాడు. మరోవైపు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిన శుభ్‌మన్ గిల్(711)8వ స్థానానికి పడిపోయాడు. రెండు టెస్ట్‌ల్లో విఫలమైన యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్(874), జో రూట్(850), స్టీవ్ స్మిత్(840), ట్రావిస్ హెడ్(811), టెంబా బవుమా(775) టాప్-5 ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. బెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా(428)తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. శ్రీలంకతో తొలి టెస్ట్‌లో జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.





# గర్భంతోనూ జిమ్‌లో సమంత.

గర్భధారణ సమయంలో తన ఫిట్‌నెస్ రొటీన్ ఎలా మారిందో నటి సమంత వెల్లడించింది. జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇన్నాళ్లూ శరీరాన్ని మరింతగా శ్రమ పెట్టేలా శిక్షణ తీసుకున్నానని.. ఇప్పుడు శరీరం చెప్పేది వినడం నేర్చుకుంటున్నానని తెలిపింది.

సమంత ఎన్నో ఏళ్లుగా శక్తిని పెంచే వ్యాయామాలు చేస్తున్నట్లు చెప్పింది. గర్భధారణ సమయంలోనూ వ్యాయామం కొనసాగించేందుకు వైద్యుడి అనుమతి తీసుకున్నానని తెలిపింది. తన ట్రైనర్‌కు గర్భధారణ సమయంలో వ్యాయామాలపై ప్రత్యేక శిక్షణ ఉందని వెల్లడించింది. తన శరీరం, గత అనుభవం, గర్భధారణ పరిస్థితికి తగ్గట్టుగా వర్కౌట్స్‌లో మార్పులు చేసినట్లు వివరించింది.

ప్రతి ఒక్కరి గర్భధారణ ఒకేలా ఉండదని సమంత చెప్పింది. తన వర్కౌట్స్‌ను ఇతరులు అనుసరించొద్దని సూచించింది. వ్యాయామం చేసే ముందు వైద్యుడిని సంప్రదించాలని.. నిపుణులైన ట్రైనర్ సాయం తీసుకోవాలని కోరింది..తాను పంచుకున్న వీడియోలో ఛాతీకి సంబంధించిన వ్యాయామం చేసింది. అయితే గతంలోలా ఎక్కువ బరువు ఎత్తడంపై కాకుండా.. శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడంపైనే ఇప్పుడు దృష్టి పెట్టినట్లు చెప్పింది. కొన్ని రోజులు వ్యాయామాన్ని తగ్గిస్తున్నానని తెలిపింది.

కొన్ని రోజులైతే వర్కౌట్ మొత్తం నేలపై పడుకోవడంతోనే పూర్తవుతోందని సమంత సరదాగా వ్యాఖ్యానించింది. ఇన్నేళ్లుగా తన శరీరాన్ని మరింత పని చేయడానికి సిద్ధం చేశానని.. ఇప్పుడు తక్కువ పని చేయమని శరీరం అడిగినప్పుడు దాన్ని గౌరవించడం నేర్చుకుంటున్నానని పేర్కొంది.

చిన్న ప్రాణాన్ని మోస్తున్న సమయంలో లక్ష్యాలు కూడా మారిపోతాయని సమంత అభిప్రాయపడింది. తన శరీరం ఇప్పటివరకు చేసిన పనుల్లో ఇదే అత్యంత బలమైన పని కావచ్చుని పేర్కొంది. సమంత 2026 జూన్‌లో తన గర్భధారణ విషయాన్ని బహిరంగంగా వెల్లడించింది. భర్త రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించింది.

# 'టాక్సిక్' దూకుడు..

## మధ్యాహ్నానికే 'ధురంధర్'ను దాటేసిన యశ్ మూవీ

యశ్ నటించిన 'టాక్సిక్'కు ఆరంభంలో ఎదురైన విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ నేడు బాక్సాఫీసు ప్రభంజనానికి ఏమాత్రం అడ్డుకాలేదు. బుధవారం ఉదయం నుంచే సినిమా థియేటర్ల వద్ద సందడి కనిపించింది. మధ్యాహ్నానికి ముందే రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' తొలిరోజు భారత్‌లో నెట్ వసూళ్లను 'టాక్సిక్' దాటేసింది.

ఓనం సెలవును టార్గెట్ చేస్తూ 'టాక్సిక్' ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా హింస, రొమాంటిక్ సన్నివేశాలపై విడుదలకు ముందు చర్చ జరిగినా ప్రేక్షకుల స్పందన మాత్రం బలంగా కనిపించింది. ఉదయం షోలకే పలు ప్రాంతాల్లో థియేటర్లు కళకళలాడాయి.

'సాక్‌నిల్క్' లెక్కల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.40 గంటలకు 'టాక్సిక్' ఇండియా నెట్ వసూళ్లు రూ.31.76 కోట్లకు చేరాయి. 9,003 షోల ద్వారా ఈ మొత్తం వచ్చింది. ఇండియా గ్రాస్ రూ.37.48 కోట్లుగా నమోదైంది.




కన్నడ 2డీ వెర్షన్ 77.69 శాతం ఆక్యుపెన్సీతో ముందుంది. తెలుగు వెర్షన్ 57.08 శాతం, తమిళం 45.25 శాతం, మలయాళం 40.13 శాతం, హిందీ 37.85 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేశాయి.

రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' తొలిరోజు ఇండియాలో రూ.28.60 కోట్ల నెట్, రూ.33.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. 'టాక్సిక్' ఉదయం షోలతోనే ఆ మార్కును అధిగమించింది.

యశ్ 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.100–120 కోట్ల వసూళ్లు సాధించొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఆ స్థాయికి చేరితే అతిపెద్ద ఇండియన్ ఓపెనర్లలో ఒకటిగా నిలుస్తుంది. రూ.100 కోట్ల మార్కును దాటితే 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత ఆ ఘనత సాధించిన రెండో కన్నడ చిత్రంగా నిలుస్తుంది.

# యంగ్ హీరోల కొత్త ట్రెండ్‌లోకి కార్తికేయ!



టాలీవుడ్‌లో హీరోలు కేవలం యాక్టింగ్‌కే రిమితం కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంటి విభాగాల్లోనూ తమదైన ముద్ర వేయాలని చూస్తున్న ట్రెండ్ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు హీరోగా కెరీర్‌లో సెటిలైన తర్వాతే డైరెక్షన్ వైపు అడుగులు పడేవి. కానీ ఇప్పుడు యంగ్ హీరోలు తమకు నచ్చిన కథలను తామే చెప్పాలనే ఆలోచనతో కెమెరా వెనక్కి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మారుతున్న ట్రెండ్‌లో ఇప్పుడు కార్తికేయ కూడా చేరబోతున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కార్తికేయ, ఇకపై కేవలం హీరోగా మాత్రమే కాకుండా సినిమా మేకింగ్‌లోని ఇతర విభాగాలపైనా దృష్టి పెట్టబోతున్నారనే డిస్కషన్ మొదలైంది. ముఖ్యంగా కథను సెలెక్ట్ చేసుకోవడం నుంచి దాన్ని తెరపైకి తీసుకురావడం వరకు మొత్తం క్రియేటివ్ రెస్పాన్సిబులిటీ తీసుకోవాలనే ఆలోచన యంగ్ హీరోల్లో పెరుగుతున్న నేపథ్యంలో కార్తికేయ డెసిషన్ కూడా అదే దిశలో కనిపిస్తోంది. ఇప్పటికే టాలీవుడ్‌లో నటుల నుంచి డైరెక్టర్లుగా మారిన ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఎన్టీఆర్, కృష్ణ, విజయ నిర్మల వంటి దిగ్గజాల నుంచి అవసరాల శ్రీనివాస్, విశ్వక్‌సేన్ వంటి సమకాలీన నటుల వరకు పలువురు యాక్టింగ్‌తో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే ప్రస్తుత తరం హీరోలలో ఈ ఆలోచనకు మరో కొత్త కోణం కనిపిస్తోంది. తమ మార్కెట్‌కు తగ్గ కథ కోసం ఎదురు చూడటం కంటే, తమకు నమ్మకం ఉన్న కథను తామే డెవలప్ చేసి ఆడియన్స్ ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం పెరుగుతోంది. దీనికి మరిన్ని ఎగ్జాంపుల్స్ కూడా కనిపిస్తున్నాయి. ఆల్రెడీ కిరణ్ అబ్బవరం డైరెక్టర్ గా మారి సినిమా చేస్తుండగా, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కూడా ఇదే బాటలో వెళ్తూ, తన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల నటనా ప్రయాణం తర్వాత రామ్ డైరెక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. యాక్టర్ గా సంపాదించిన ఎక్స్‌పీరియెన్స్‌ను ఇప్పుడు డైరెక్టర్ గా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం ఈ మారుతున్న ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది.

# కృతి సనన్ డ్రెస్‌పై దుమారం..

## రాఖీ యాడ్ ను వెనక్కి తీసుకున్న జ్యువెల్లరీ బ్రాండ్



ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'జీవ' తన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనను అన్ని మీడియా వేదికల నుంచి ఉపసంహరించుకుంది. బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఈ యాడ్‌లో ఆమె ధరించిన దుస్తులు, ప్రచార కాన్సెప్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వివాదంపై 'జీవ' బుధవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని సంస్థ పేర్కొంది. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడంతో పాటు, పెంపుడు జంతువులతోనూ ఆ అనుబంధాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ప్రచారాన్ని రూపొందించినట్లు వివరించింది. అయితే, ఇది అనుకోకుండా కొందరి మనోభావాలను దెబ్బతీసిందని అంగీకరించింది. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.సుమారు 36 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో కృతి సనన్, బ్రాలెట్ తరహా బ్లౌజ్‌తో కూడిన ఇండో–వెస్ట్రన్ దుస్తుల్లో కనిపించారు. తన సోదరుడికి, ఒక పెంపుడు శునకానికి ఆమె రాఖీ కడుతున్నట్లు అందులో చూపించారు. ఆమె వస్త్రధారణతో పాటు, రక్షాబంధన్ సంప్రదాయంలో పెంపుడు జంతువును భాగం చేయడంపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.ఈ ప్రకటనపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. 'లోదుస్తులు ధరించి సోదరుడికి రాఖీ కడతారా?' అని ప్రశ్నిస్తూ, ఇది ఉద్దేశపూర్వకంగా అసభ్యంగా ఉందని వ్యాఖ్యానించారు. నెటిజన్ల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో, సదరు జ్యువెల్లరీ బ్రాండ్ ఈ ప్రకటనను వెనక్కి తీసుకుంది.

# నా అంత సాధించాక మాట్లాడండి..

## శత్రువులకు క్వీన్ మాస్ వార్నింగ్!



నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తనపై విమర్శలు గుప్పిస్తున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం స్టిల్ ఫోటోగ్రాఫర్లతో మాట్లాడిన కంగన .. కెరీర్‌లో ఎలాంటి విజయం సాధించని వారు తనకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తోటి నటీనటులు, ప్రముఖులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆశుతోష్ రాణా, సోనూ సూద్, రాఖీ సావంత్, తాప్సీ పన్నులను పేరుపేరునా ప్రస్తావిస్తూ కంగనా అసహనం వ్యక్తం చేశారు. నన్ను కుక్కలా మొరుగుతానని ఆశుతోష్ రాణా అంటారు. ఎలా నడుచుకోవాలో నేర్చుకోవాలని సోనూ సూద్ సలహాలు ఇస్తారు. రాఖీ సావంత్ నా వ్యక్తిత్వాన్ని ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తుంది. ఇక తాప్సీ పన్ను అయితే నా తల్లిదండ్రులు.. నా పెంపకం.. నా నేపథ్యాన్ని వరుసగా అవమానిస్తూనే ఉంది! అని కంగనా మండిపడ్డారు తమ కెరీర్‌లో తాను సాధించిన విజయంలో కనీసం 1 శాతం కూడా సాధించలేని వారి ఉచిత సలహాలు వినేందుకు తాను సిద్ధంగా లేనని కంగనా స్పష్టం చేశారు. నా లైఫ్‌లో నేను సాధించిన విజయంలో ఒక శాతం కూడా సాధించని వారి జ్ఞానాన్ని నేను వినను. పరిశ్రమలో విఫలమై.. ఆదరణ లేని కొందరు వ్యక్తులు ఎప్పుడూ నన్ను తిడుతూనే ఉంటారు. వారు మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఇదంతా చేస్తున్నారు. ముందు నా స్థాయికి ఎదగండి.. ఆ తర్వాత మాట్లాడండి. నాకంటే ఎక్కువ విజయం సాధించిన వారు చెబితేనే నేను వింటాను.. ఇక సహించేది లేదు! అని వ్యాఖ్యానించారు.జెన్ జెడ్ .జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనలపై కంగనా చేసిన కామెంట్లు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొంతమంది యువకులను, మహిళలను –జనరేషన్ గట్టర్– అని కంగనా సంబోధించడాన్ని సోనూ సూద్ తప్పుపట్టారు. అదేవిధంగా తాప్సీతోనూ కంగనకు పాత విభేదాలు మళ్లీ మొదలయ్యాయి. గతంలో 2014లోనే భారత్‌కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని కంగనా అన్న మాటలపై రాఖీ సావంత్ పంచ్ లు విసిరారు.

# గోల్డెన్ గ్లోబ్ అవార్డును పగలగొట్టి అబద్ధం చెప్పా: ఇయాన్ మెక్‌కెల్లెన్



దిగ్గజ నటుడు సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్ తన కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు సంబంధించి తాను చెప్పిన ఒక అబద్ధాన్ని తాజాగా వెల్లడించారు. ప్రమాదవశాత్తు ఆ పురస్కారం మెమొంటో విరిగిపోవడంతో, అది కనిపించడం లేదని నిర్వాహకులకు అబద్ధం చెప్పినట్లు ఆయన అంగీకరించారు. 1997లో "రస్పుటిన్: డార్క్ సర్వెంట్ ఆఫ్ డెస్టినీ" చిత్రంలో అద్భుత నటనకు గానూ మెక్‌కెల్లెన్ ఉత్తమ సహాయ నటుడిగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును దక్కించుకున్నారు. త్వరలో ప్రసారం కానున్న 'టీ విత్ జూడీ డెంజ్ ఫీచరింగ్ సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్' అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది."ఆ గోల్డెన్ గ్లోబ్ ప్రతిమను ఎలా తయారు చేశారో తెలుసుకోవాలనే కుతూహలంతో దాని కింద ఉన్న ఒక స్క్రూను విప్పాను. వెంటనే ఆ పురస్కారం ముక్కలైపోయింది. దాన్ని నేను తిరిగి అమర్చలేకపోయాను. అదే సమయంలో నా పేరును ఆ ప్రతిమపై చెక్కడం కోసం దానిని తిరిగి పంపాలని నిర్వాహకులు కోరారు. దాంతో అది కనిపించడం లేదని వారికి అబద్ధం చెప్పాల్సి వచ్చింది" అని మెక్‌కెల్లన్ వివరించారు.మెక్‌కెల్లెన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ పురస్కారం ఇదే కావడం విశేషం. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రముఖ నటి డేమ్ జూడీ డెంజ్ కూడా తన ఆస్కార్ అవార్డుకు సంబంధించిన ఒక పొరపాటును పంచుకున్నారు. స్కై ఆర్ట్స్ ఛానల్‌లో ఈ కార్యక్రమం త్వరలో ప్రసారం కానుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com